కురుక్షేత్ర సంగ్రామము.

త్రిపురనేని రామస్వామి.

శతావధాని,

అంగలూరు.

రెండవకూర్పు ౧,౦౦౦ ప్రతులు.

వెల ౧-౦-౦.

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల,

బెజవాడ.

ఉపోద్ఘాతము.

ఇది కురుక్షేత్ర సంగ్రామము. దీనిని నిజముగఁ బాండవ విజయమని పిలువవలసి యేయుండును. కాని పాండవులకు లభించిన విజయము ధర్మమార్గసంగతము కాదని కవి యభిప్రాయమగుటచే దీనికా పేరిడుటకు నసమ్మతింపఁడయ్యె. హస్తినాపురరాజ్య సింహాసనము చక్రవర్తులారోహించుటచే మొదటినుండియు గౌరవము నందియుండినది. దీని నధిరోహించిన పూరుభరతాదులగు శంతనువఱకుఁ గల రాజులందఱు జ్యేష్ఠానుక్రమముగ నే రాజ్యభారము వహించుచుండిరి. ప్రతీపునకు శంతనుఁడు బాహ్లికుఁడుననువారు పుత్రులు. అందగ్రజుఁడగు శంతనుఁడు రాజయ్యె. అవరజుఁడగు బాహ్లికుఁడు రాజభరణమును నందుచు రాజ్యహీనుఁడై యుండి భారతరణంబున మడిసె. శంతనునకు నగ్రసుతుఁడు భీష్ముండు. ఇతఁడు పితృర్థము సన్యస్తరాజ్యుఁడయ్యెను, సత్యవతీప్రథమపుత్రుఁడగు చిత్రాంగదుఁ డనపత్యుఁడై గతించుటచే విచిత్రవీర్యుఁడనువానియవరజుఁడు సింహాసనాసీనుఁడై యనపత్యుఁడై దివికరుగఁ దత్క్షేత్రమున వ్యాసునిచే దేవరన్యాయంబున ధృతరాష్ట్రపాండురాజులు గలిగింపఁబడిరి. ధృతరాష్ట్రుఁడు జాత్యంధుఁడు గావున రాజ్యార్హుఁడు కాఁడయ్యె. తదనుజుఁడగు పాండురాజును పాండురోగపీడితుఁ డగుటచే రాజ్యార్హుఁడు కాఁడంచురు. పాండురాజు నిజపరాక్రమముచే నెల్లదిక్కులు జయించి రాజ్యాసనంబున నంధుండగు తనయన్ననునిచి తానే రాజ్యముచేసెను. ఇందుధృతరాష్ట్రునకు దుర్యోధనాదులు సుతులు. పాండురాజు కొమరులు ధర్మరాజాదులు. ఈయిరు తెగలవారికి రాజ్యసింహాసన విషయమై పోరాటము సంభవించినది. పాండుపుత్రులకు ధృతరాష్ట్రుఁడు పితృభాగమని రాజ్యమున సగము పంచియిచ్చినట్లును దానిని దుర్యోధనుఁడు కపటద్యూతముచే హరించినట్లును, పాండవులు మరల నట్టి యర్ధరాజ్యము నేకోరి సుయోధన నిరాకృతులై యుద్ధము చేసిరనియు నాంధ్రభారతమునందలి కథలవలనఁ దెలియుచున్నది. రాజ్యానర్హత ధృతరాష్ట్రపాండురాజుల కిరువురకుఁ బ్రాప్తించియుండఁగా నెట్లైన ధృతరాష్ట్రుఁడు సింహాసనాసీనుఁడయ్యెఁగదా. అప్పుడు జ్యేష్ఠానుక్రమముగల రాజ్యపీఠమునకు సుయోధనుఁడే హక్కుదారుఁడైయుండును. పాండవాగ్రజుఁడట్టి

రాజ్యమునుగాని యని యవిభాజ్యమాటచే నందలి భాగమునుగాని కోరుట కర్హుండు కాఁడు. ఇది ధర్మశాస్త్రీయ సిద్ధాంత పద్ధతి.

ఆంధ్రభారతమునం దీసందియ మెచ్చటను బయల్పడుటలేదు. ఇది గాక ధృతరాష్ట్రపాండురాజు లిరువురు రాజ్యార్హులుగామిచే నరాజకమగు రాజ్యమును భీష్ముండు ధృతరాష్ట్రుని నామమాత్రరాజుంగా నిలిపి తానె రక్షించుచుండుటచే వారి సంతానమగు యుధిష్ఠిర దుర్యోధనులలో నెవ్వరు పెద్దవారో వారు రాజ్యసింహాసన మధిరోహించుట కర్హులగుదురు కేని సర్వజ్యేష్ఠుండగు ధర్మరాజే రాజ్యమునకు నుత్తరాధికారియగుఁగదా. అట్లగుటచేతనే ధృతరాష్ట్రుఁడు తనసుతుండగు దుర్యోధనుఁడుండఁగా ధర్మరాజునకే యువరాజ్యపట్టాభిషేకము జేసెను. యువరాజ్యపట్టాభిషిక్తుఁ డెవఁడో వాఁడే రాజ్యమునకు నుత్తరాధికారియనుట లోకప్రసిద్ధమగు నాచారమే కదా, ఇట్లుండఁగా ధృతరాష్ట్రుఁడు యువరాజ్య పట్టాభిషిక్తుఁడగు ధర్మరాజునకు నర్ధరాజ్యమిచ్చి యింద్రప్రస్థనగరమున నివసింపుమని [illegible] భీష్మాదుల [illegible] రాజ్య విభజన [illegible] ? ఇది శాస్త్రసమ్మతము కాదు ? మఱియుఁ బాండురాజు తన సామర్థ్యముచే [illegible] రాజ్యము [illegible] నాక్రమించి రాజ్యముతోఁ జేర్చెను గాని ?

ఆరాజ్యమునం దసని పుత్రుల కధికారంబుండునని [illegible] ప్రకటించి పాండురాజు రాజ్యంబు నాక్రమించలేదు. [illegible] మీఁదనే తాను యుద్ధము చేసినందునఁ దనచేతిక్కినది [illegible] కంపకారంబు లేదు. పోని పాండురాజు కష్టపడి రాజ్యాభివృద్ధి చేసినాఁడని ధృతరాష్ట్రునకు [illegible] విశ్వాసము [illegible] కొంత రాజ్యమిచ్చెదనన్నను ధృతరాష్ట్రుఁడు రాజ్యపరిపాలన కాలమున [illegible] లేదు.

గీ॥ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

అని చెప్పెను. [illegible]
[illegible]

రమే యుండవలయును. అట్లు సర్వరాజ్యాధికారమే కలదు. పెద్దతండ్రియం
దలి గౌరవముచే నతనికి సగము వదలెనందురా యవిభాజ్యరాజ్యమును విభజించు
టకు యోగ్యతలేదు. ఇద్దరికి రాజ్యమెన్నడు విభక్తము కాలేదు. పోనీ!
విభజించినను శంతను భ్రాతయగు బాహ్లికుండు సజీవుండై యుండంగా వానికి
భాగ మీయకుండుటకుం గారణములేదు. విచిత్రవీర్యు ననంతరము ధృతరాష్ట్ర
పాండురాజు లిరువురు సింహాసన మధిరోహించుట కనర్హులు కాంగా రాజ్య మరాజక
మగునేని శంతనుసోదరుండగు బాహ్లికునకు నా రాజ్యాధికారము సంక్రమించ వలసి
నదేకదా! అట్లు కాలేదు. ధృతరాష్ట్రపాండు నృపతులలో నెవరో యొకరు
రాజయి యుండవలెను, పాండురాజు సింహాసనాసీనుండు కాలేదు. ధృతరాష్ట్రుండే
రాజయినాండు,

"ఉ॥ ఆయను సర్వమున్విడిచి ♦ యన్యనృపు, ల్పరిసేయుచుండగాం.
గేయభుజాబలంబున ని ♦ కృత్త విరోధిసమాజుండై కుమా
రాయతశక్తిశాలి ధృత ♦ రాష్ట్రుడు రాజ్యము చేసె" ఆంధ్రభారతము.

అని కంఠోక్తి ధృతరాష్ట్రుండే రాజ్యముచేసినట్లు వ్రాయంబడి యున్నది. పాండు
రాజే రాజ్యాధికారి కానప్పుడు తత్పుత్రులు "తమ యయ్య సగం బిల పంచియిమ్ము"
అని యడుగుట కధికారములేదు. ఈకారణములవలనం బాండవులకు రాజ్యాధికా
రములేనట్లు స్పష్టమగుచున్నది. ఏదియెట్లున్నను నంధనృపతి తమ్ముని బిడ్డలయందలి
పక్షపాతము చేతం గొంతరాజ్య మిచ్చినందున దుర్యోధనుండా రాజ్య విభాగము
నంగీకరింపక తండ్రి కెదురాడలేని మోమోటముచే నప్పటికేమియు ననక పదంపడి
ద్యూతవ్యాపారముచే దానిని మరలం దీసికొనియె. అట్లు తీసికొనునప్పుడు పండ్రెం
డేండ్లు వనవాసము నొక్కయేడజ్ఞాత వాసమును బాండవులు చేయవలయునని నిబం
ధన యేర్పఱుపం బడెను. ఇట్లు సేయుటకుంగల సూక్ష్మాభిప్రాయము, సాధారణము
గాం బండ్రెండు సంవత్సరము లొకరియాస్తి వారి యనుభవములోనుండి తొలంగి
పరాధీనమై యుండినయెడల వారికి దానియందలి స్వత్వము నశించునను ధర్మశా
స్త్రాంశమే. ఇట్లు చూచినను బాండవులకుం బదుమూండేండులు తమ యనుభవములో
లేని రాజ్యమునందు హక్కు నశించెం గావున నద్దాని వారు మరలం గోరంగూడదు.
ఎన్ని విధముల నాలోచించినను బాండవులకు రాజ్యాధికారము లేదనియు, వారు
దానిం గోరి యుద్ధము సేయు టన్యాయ మనియుం గనుపించుటకు సందియము లేదు.

ఇందుచేతనే పాండవుల విజయము న్యాయ విరుద్ధమని గ్రంథకర్త పలికిన యభిప్రాయములోఁ బొరపాటేమియు లేదు. ఇఁక నీవిషయ మింతటితో విరమింతము.

పురాణకాలమునకుఁ దరువాత భోజమహారాజు కాలమున సంస్కృత భాషలో దృశ్యప్రబంధములగు నాటకములు బయలు వెడలినవి. అట్టి నాటక రచనలకు వలయు కట్టుఁబాటులు దశరూపకాది గ్రంథములలోఁ దెలుపఁబడినవి. అప్పుడా సంస్కృతములోఁ బెక్కునాటకము లుత్పన్నమైనవి.

రాజనరేంద్రుని కాలమునఁ బల్లవించ మొదలుపెట్టిన తెలుఁగుబాస యం దది మొదలుకొని కృష్ణరాయల కాలమువఱకు మధ్య సంస్కృతమునుండిన పురాణాదుల నాంధ్రీకరించు కావ్యములె నడచినవి. కృష్ణరాయలకాలమునందుఁ బురాణగాథల నాధారము చేసికొని స్వతంత్ర ప్రబంధముల రచించుట ప్రారంభమైనది. ఇప్పటి కించుమించుగా నిరువది సంవత్సరములకిందట ధార్వాడా నాటక కంపెనీ వారీ దేశమునకు వచ్చిపోయినది మొదలు తెలుఁగులోఁగూడ నాటకము లాడవలయు నను నభిలాషగలిగినది. అప్పుడీ గీర్వాణభాషయందలి నాటకముల నాంధ్రీకరించి ప్రదర్శించుటకుఁ దొడంగిరి. అట్లు కొంతకాల మరిగిన నింగ్లీషుభాషయందలి నాటకములఁ జదివి వానికి భాషాంతరీకరణము సేయుటకును నట్లనే నూతన పంథలో నాటకముల స్వతంత్రముగా నిర్మించుటకును దొరకొనిరి.

ఇప్పుడు బయలు వెడలు నాటకములన్నియు బహుళముగ నీనూతన పద్ధతి ననుసరించి స్వతంత్రముగ రచియింపఁబడెడు నవియే యయియుండెను. ఇట్లు తెలుఁగులో స్వతంత్ర నాటకరచన ప్రారంభమైన యీకాలమున నట్టి నాటకములకు లక్షణ నిబంధనము సేయుట యత్యావశ్యకమయి యున్నది. సంస్కృతములోనుండిన నాటకలక్షణము లిక్కాలమునకు సరిపడవు. ఇంగ్లీషునందలి లక్షణములు నట్లే తెలుఁగునకుఁ బూర్ణోపయోగమునకు రావు. అట్లుకావున నుభయ భాషలయందును సర్వతోముఖ పాండిత్యము కలవా రెవరైన నట్టి పంథాద్వయము ద్రొక్కిచూచి యందుఁ బరిస్థితోపయుక్తములగు విధుల గ్రహించి ప్రస్తుత నాటక నిబంధనంబుఁ జేయవలసి యున్నది. అంతవఱకు బయలువెడలు నాటకంబు లేకముఖంబున నుండఁజాలవు. కవి యభిప్రాయమునుబట్టి రంగనిర్మాణము వృత్తవిస్తరము నడచుచుండును. కొలఁది కాలములో నట్టిలక్షణనిబంధన గ్రంథ మొకటి వెలువడఁ జేయవలయునని యీకవిగారి

యభిప్రాయమై యుండినట్లు తెలియవచ్చెడిని. అట్టిమహాత్కార్యమునకే కవి తగిన వాఁడనియే నాయభిప్రాయము.

భారతకథ సుప్రసిద్ధమే. ఈకథ ననుసరించి వెడలిన కొన్ని నాటకములను దిలకించితిని. కాని కథాసందర్భము, కూర్పు నేర్పు, రంగనిర్మాణము మొదలైన వానియందుఁ జాలవఱకు నీగ్రంథమే మెఱుగుగ నుండునని చదువరులొప్పుకొనక తప్పదు. కథాసందర్భమును రమణీయముగ నలవఱచు నేర్పు కవికి మిక్కుటముగఁ గలదు. ఇందు మొదటియంకమున సంజయ, కృష్ణరాయభారములు యుక్తియుక్తముగ వర్ణింపఁబడినవి. రెండవ యంకమున భీష్మయుద్ధమును, మూడవయంకమున ద్రోణయుద్ధమును జమత్కారముగాఁ బ్రదర్శింపఁ బడినవి. ఇందుఁ దొలుత రాయభారములలోఁ బాండవులు రాజ్యభాగమును వేఁడుట తగవుకాదనియే సంజయవాక్యములయ్యును, కృష్ణరాయభారములోని కర్ణుని ప్రసంగమువలనను సయుక్తికముగ విశదపఱపఁగలదు. శైలిమృదుమధురము. లెక్కైన గుణాగుణవిమర్శనము చదువరులకే వదలివేయఁబడినది గాన నావిషయమై నేనిక్కడ నొక్కి వక్కాణింపఁ బనిలేదు.

ఇట్లు,

మత్స్యపురాణ విప్రనాటకీయ సావిత్రీ పంచాయ

ప్రముఖోత్కృష్టగ్రంథకర్త యగు.

అడివి సాంబశివ కవి.

ద్వితీయముద్రణము.



ఆంధ్రవిద్యార్థుల గాఢాభిమానంబుచే నచిరకాలంబులోనె మొదటిముద్రణము వేయి ప్రతులును వ్యయమయినవి కాని కారణాంతరముల వ్యగ్రమనస్కుండ నగుటచే దేశాంతరగామి నగుటచే నింతవఱకు ద్వితీయముద్రణము నాపియుంచవలసిన వాఁడ నైతి.

పాఠకులిప్పటికి గ్రంథమునందుఁ జూపుచున్న యాదరాతిశయమునే యికముందును జూపఁ బ్రార్థించుచుంటిని. సుయోధనుడు యువరాజే, రాజు కాకయున్నచో కుమారవిద్యాప్రదర్శనకాలమునందుఁ గర్ణునకు నంగరాజ్యమిచ్చుట యెట్లొప్పును? బాల్యచాపల్యముచే సుయోధనుండిచ్చియున్న భీష్మాదులేల మాటాడకుండిరి?

బెజవాడ
15—3—21

ఇట్లు,
గ్రంథకర్త.

విజ్ఞప్తి

ఉ॥ గాసటబీసటై తెలుఁగుఁ ♦ గబ్బపుఁగన్నె వరుండు లేమిచే
గాసిలి దేశదేశములు ♦ కష్టముతో నడయాడి యాడి వా
క్ఛాసను కేల్సలక్షణము ♦ గాగ్రహియించి వహించియున్ గణ
శ్రీసకలమ్మలంకృతుల ♦ చేఁగొని తాను విరామమందదే.

గీ॥ తల్లిపోలిక వచ్చెను ♦ దనయ, రైన
యాంధ్రనాటక కన్యకు ♦ నకట నేఁడు
విచ్చలవిడి దిరుగఁజొచ్చెఁ ♦ బ్రియుని కొఱకు
నర్హుఁడెట లేమిఁ దనతండ్రి ♦ యంతవాఁడు.

ఆంధ్రనాటకాభిమానులారా!

పూర్వకాలంబున దిగంత విశ్రాంత కీర్తిమంతులైన కవిబ్రహ్మ కవిసార్వభౌములుగూడఁ దెనుంగున నాటకంబులు వ్రాసి ప్రబంధాదుల యందువలెనే మనకు మార్గదర్శకులు కాకుండుట కడుంగడు శోచనీయము. కారణమేమయి యున్నదో యిదమిద్ధమని నిశ్చయింప శక్యముగాకున్నయది. కారణములేని కార్యములుండ వనుటంబట్టి హేతువెద్దియాయని యూహింపనూహింపఁ దుట్టతుదకీ క్రిందిదగునేమో యని శంకించుచున్నాఁడను. కవివతంసులైన నన్నయాదు లప్పుడప్పుడే మోసు లెత్తింపఁ దలయెత్తసాఁగిన కవితాకన్యను దగిన కట్టుదిట్టము లేర్పఱచి చిరంజీవినిం జేయ నమకట్టి తదనుకూలములైన గ్రంథములకు నిర్మాతలైరి. రూపకములు ప్రేక్ష కనానుకూల్యము లౌటచే, నట్టి ప్రదర్శన మాకాలములయందు రాజానుగ్రహముండినం గాని నెఱవేరమింజేసి రాజులలో నాటకంబులన్న నెఱుంగని వారగుటచే నాటక

ములు వ్రాయుటయం దభిమాన మాకాలము వారికేర్పడిని కానరాదయ్యె. ఇంకఁ దిక్కనాదుల మాటయన్నచోఁ జేతినిండఁ బనియుండుటచే నాటకముల పొంతఁబోవలేదు. పదంపడి కవిచంద్రులైన శ్రీనాథాదులు కేవలాంధ్ర పోషణాసక్తులై గీర్వాణ భాషాజ్ఞానము లేని రెడ్డిరాజులకుఁ గృతులొసంగ నుండినను వారు సంస్కృతంబున నాటకంబులుండుట యెఱుంగమి నాటకాంధ్రీకరణంబునకు నుత్సాహపడరైరి. అగౌదవలేని పోతనామాత్యులు భగవద్భక్త్యనుగుణంబులైన పురాణములను దెనుఁగుఁజేసిరి. సంస్కృతభాషా పరిచీణులై రాజానుగ్రహము గల్గుట సంకల్పసిద్ధులైన పెద్దనాదులీరూపకనిర్మాణంబునకుఁ దొడంగవలసినవారు. రాజు మిగుల విశాలబుద్ధి యగుటచే నాంధ్రీకరణంబున నుపక్రమింపక వైదగ్ధ్యకుసుమంబు వికసింపఁజేయు గ్రంథరచనకుఁ జేయూఁత యొసంగె. కాన నెన్నెన్నియో ప్రబంధములా కాలమునుండి యుత్పత్తిపడఁజొచ్చెను. ఇట్లు రానురాను నాటకనిర్మాణము మిగిలియుండెను. రాయని యనంతరమున సంస్కృతాంధ్ర భాషావిదులైన చక్రవర్తులాయే యీ త్రిలింగ దేశమును నలంకరించినచో నాప్రభుకాలంబున నాటకములు తలయెత్తెడివే. కాని యట్టి మహాదశ యీదేశంబునకు గలుగదయ్యె. ఎల్లవిధముల విద్యలు దైనందినాభివృద్ధినొందుచున్న యిక్కాలంబునందున్న కవిశిఖామణులకు రూపకనిర్మాణ కార్యభారము మిగిలెను.

వర్తమాన కవీశ్వరులు రెండు తెఱంగుల నాంధ్రభాషా యోషకు నలంకారములను సంగ్రహించిరి. అందు మొదటిది రూపకములు వ్రాయుట, రెండవది (Novel) నవలయను నాంగ్లేయభాషనుండి గ్రహింపఁబడిన కల్పిత గద్య ప్రబంధనిర్మాణము. ఇందు రెండవదిపూర్ణముఁగా తెలుగునకు క్రొత్త మార్గము కాకపోయినను గొంతవఱకైన నభ్యసింపవలసియున్నది. ఇఁక మొదటిదానికన్న నో మాతృభాషయే మాతృకగాఁ బరిగణింపఁబడవలసి యున్నది ఆధునిక కవులు మొదలాంధ్రీకరణంబునకుఁ దొడంగి క్రమక్రమముగా స్వతంత్రనాటకములు వ్రాయుటకుఁ గడంగిరి. ఇప్పుడు రూపక రూపవల్లి "మూఁడుపూవు లారు కాయల"న్నట్లు వృద్ధిగాంచుచున్నది. నాటకలక్షణములు దెల్పు లక్షణగ్రంథము మందునకైనఁ గానరామిఁజేసి నాటకనిర్మాతలలోఁ గొందఱు సంస్కృతనాటకంబుల నను

సరించియుఁ గొందఱు తమకుం దోఁచిన యట్టులు వ్రాయుట యెంతయుఁ జింతాకరము
ఎవరైన స్వాతంత్ర్యముతో నట్టి గ్రంథములున్న వందురేమో నే నాంధ్రనాటకంబులఁ గుఱించి
ముచ్చటించుచుంటిని గాని సంస్కృత నాటకంబులఁ గుఱించి కాదు. అట్లయినచో
సంస్కృత నాటకలక్షణంబులే వీనికిం గూడఁ బనికివచ్చునందురా? అట్లేల పనికివచ్చు?
ఒక కార్యమునకు నేర్పఱుపఁబడిన కొలముట్లు వేఱొక కార్యంబున కేల పనికివచ్చు? అట్ల
యిన ఛందోలక్షణముల నేటికి గ్రహించిరి? ఈవిధముగనే నాటకలక్షణములఁ గైకొనరా
దాయందురా? అట్లు గ్రహించుటకు సంసిద్ధులరై యుండవచ్చును గాని ఛందశ్శాస్త్రమువం
బో లేనియది యయ్యుఁ బ్రస్తుత కాలానుగుణంబులైన మార్పులం జెందవలసియున్నది.
తెనుఁగున నున్న యీయతిప్రాసప్రతిబంధములు గీర్వాణమునందున్నవా? ఇందుఁ జే
దెలుఁగు నాటకలక్షణములు గీర్వాణనాటక లక్షణములకన్నఁ గష్టతరముగ
నుండవలయునని నాయభిప్రాయము కాదు. అవసరములయిన నిబంధ
నలను పాటించి వృథాకష్టపడి రసభంగమాచరించుట వెఱ్ఱియని నమ్మి నీకాలము
నందుఁ బుట్టి యట్టితలంపులకు జోటిత్తుననుట విశ్వాసార్హమయినది కాదు. పూ
ర్వకాలపుం గైసరు లసమాన లసమాన పాండిత్యప్రభావముగల వారగుటచేఁ గష్టతరలక్ష
ణంబులకు నిష్టులగుచు నీయాంధ్రకవిత్వంబును బ్రపంచమునందున్న యన్ని భాషాకవిత్వం
బులకన్నఁ గష్టతమముం జేసిరి. అందుచేతనే హూణభాషాదులయందుఁ గల్గు రసవద్గ్రం
థములఁ బోలు గ్రంథములు మన యాంధ్రభాషయందుఁ గానరావు. కాన నిప్పుడెల్ల
వారు ననవసర నిబంధనల దలఁద్రొక్క నేతురు. పూర్వము నాటకంబులు రాజాస్థానము
నందాడెడు వారగుటచే సభ్యులెల్లరు పండితులుగనైన లేక సమయబద్ధ గుణాగుణంబులు
దెలిసికొనఁ జాలినయైన నుండెడివారు. కాన నాందియందెన్ని పదములున్నవో, ప్రస్తా
వన యేవిధముగ ముగిసెనో ఋతువర్ణన కథానుగుణ్యముగ నుండెనో లేదోయని విచా
రించెడువారు. ఇప్పుడట్టి కష్టములన్నియుఁ దప్పెను. అట్టిచో నాయనవసరనిబంధ
నల నేల పాటించవలయును. ప్రస్తావనాదులుండిన నేమి? ఉండకున్న నేమి? నాట
కరసభంగము కాదుగదా? భాషానంతరమే వ్యాకరణము జన్మించినట్టుల నాటకరచనానం
తరమే లక్షణగ్రంథములు బయలుదేరవలయును. వర్తమాన కవిశిఖామణులెల్ల [illegible]

యోద్ధునికి కేఫలము [illegible] శాస్త్రసంస్కృతనాటకములయందలి విరసముగానుండుసట్లు [illegible] నిబంధ
నల లక్షణగ్రంథము లెఱింగి ఘన్నెంబుగట్టి కొన్నబ్రాహ్మణులు. లేనిచో నాంధ్రనాటక
కన్యయామరణాంత బ్రహ్మచర్య వ్రతము సల్పవలసియేయున్నది. యిట్టియిబ్బందియుండ
కుండ గీర్వాణనాటక లక్షణములం జేకొనుట కేవలము వెఱ్ఱియని నాయభిప్రాయము. కా
రణమందురా ? గీర్వాణ నాటకములు ప్రదర్శనానుకూల్యములుగావు. తెలుగునాటకము
లో ప్రదర్శనానుకూల్యములు. కవిశిఖామణుల యభిప్రాయము దెలియఁగుతూహలపడు
చుంటి ; నాయభిప్రాయము లీనాటకముఖంబుననే తెలియఁగలవు. ఎల్లరియనుగ్రహముఁ
గోరుచుంటి. ఈనాటకమునందుఁగల గుణాగుణంబుల గ్రహించుభారము పాఠకులకే విడ
చినాఁడ.

ఇట్లు

విద్వద్విధేయుఁడు,

శ॥ త్రి॥ రామస్వామి.



కురుక్షేత్ర సంగ్రామము

ప్రథమాంకము.

రంగము:—ఉపప్లావ్యము; బహిఃప్రదేశము.

[సంజయుఁడు మార్గాయాసమునఁ బ్రవేశించును.]

సం—(స్వగతము.)

గీ॥ ఆముబెద్దులు రెండుపో ♦ రాడుచుండ
నడుమనున్న లేగల కాళ్లు ♦ నలగునట్లు
పుడమికై కురుపాండవుల్ ♦ పోరనున్న
నాయులు చచ్చెద రిటునటు ♦ తెరపిలేక. ౧

నవఖండ మండలాధీశ్వరుండును, రాజరాజు నగు సుయోధనచక్రవర్తి బహుమాన పురస్సరంబుగా నన్నుఁబిలిపించి రాజకార్యవైదగ్ధ్య మహిమంబు, మెఱయఁ గౌంతేయులకడకుం బోయి తన సందేశంబు వెలిపుచ్చి, వారేమి వాకొందురో, వారి సాధన సామగ్రి యెట్లున్నదో, యింగితజ్ఞుండవై తెలిసికొని రమ్మని శాసించియున్నాఁడు.

తే॥ గీ॥ అకట! కౌంతేయు లెట్టివా ♦ రైననేమి?
పాండవేయులే కదయంచుఁ ♦ బాలుపంచి
పెట్టఁగూడదే ధృతరాష్ట్రు ♦ పట్టికిప్పు?
డెవరికైనను నింతరా ♦ జ్యేచ్ఛతగదు. ౨

(కొంచెము విచారించి) ఇందు రాజనీతిజ్ఞులనుండి కేవలము భిన్నాభిప్రాయముఁ జెప్పెదను. ఎట్లన?

ఉ॥ శస్త్రాస్త్రములఁ బ్రభూరిబల ♦ శౌర్యమనార్యముగాఁగ నాజిలోఁ
శత్రులఁ జంపి రాజ్యము నె ♦ సంగొనుచుండుట పాడిగాని యీ
మాత్రమయేని తృప్తిఁ గొని ♦ మానుని చందము పొందరాదు సు
క్షత్రియజాతి కీయొకటి జన ♦ సత్తములాడుట రిత్తమాటనే? ౩

నానా...ములకు సంపదలయెడఁ బరితుష్టినొందుట ధర్మోపదేశంబు. అందు సామ్రాజ్యమునకు నదిపాత్రిగాఁ గిట్టదు. ఇదిగో! యిప్పుడే ఉపప్లావ్యమునకుఁ జనుదెంచితిని. సుయోధను నుడువులు నా లకించిన యుగ్రకోపియైన భీమసేనుఁడెంత కుపితుఁడగునో! ధర్మరాజుం జెప్పఁగదా? ధర్మజుఁడుమాత్ర మేమిచేయఁగలఁడు? భీమార్జునుల యనుమతముననే పోవుచుండును. పోనిమ్ము ఎట్లయినను రాజుగారి సందేశము చెప్పక తప్పదు. (ముందుకు నడచి) కౌంతేయాగ్రజుండైన ధర్మజు సందర్శించుటకు నిది యుక్తసమయమేనా? (చెవి యొగ్గి) తమ్ములతో నోలంబున నున్నవాఁడనియా చెప్పుచుంటివి? అట్లయిన నేనిదే చనుదెంచెద. (నిష్క్రమించును.)

రంగము:— ఉపప్లావ్యము.

పాండవసభ:— సంజయుఁడు ప్రవేశించును:—

ధర్మ— మహాత్మా! సంజయా!

ఉ॥ కొండిక నాఁడె మా దుజన ♦ కుండు సురాలయమేగ దిక్కులే
కుండిన మమ్ముఁ గాఁ డడవి ♦ నుండి వెసంగొని తెచ్చి విద్యలన్
శౌండులఁ జేసి యెవ్వరను ♦ శైశవమాదిగ సాఁకినట్టి భూ
మండలమండనుండయిన ♦ మా పెదతండ్రికి క్షేమమే కదా? ౪

మఱియు.

చం॥ ప్రియమునఁ దండ్రి లేనిపసి ♦ బిడ్డలమంచి కమాట యేని మా
పయిఁ బడకుండఁ గట్టకడ ♦ బన్నినపాచిక లాటదాఁక బ్రా

పయిమముసాఁకినట్టిసుగు ♦ ణాంబుధి, వేదవిదుండు, విష్టప
త్రయవినుతుండు, తాత, సుఖ ♦ దస్థితినుండెనె? హాస్తినాపురిన్.
(విచారముతో)

గీ॥ లక్కయిల్లాలినదిమొద ♦ లొక్కమొగిని
గంటసిరెప్పటుచుండుమా ♦ కన్నతల్లి
బ్రదికియేగతినుండెను ♦ విదురునింట?
నామెచెప్పినమాటలే ♦ వైనఁగలవె? ౬.

కం॥ విల్లుంబట్టఁగ నేర్చిన
బల్లిదులకునెల్లనొజ్జ ♦ పార్థధనుశ్శ్రీ
వాల్లభ్యవిజయకారణ
నల్లలితుండైనకుంభ ♦ జన్ముఁడుసుఖియే? ౭

మఱియు మాకుఁజన్నతనమున నాచార్యత్వంబు నెఱపిన కృపా
చార్యుండును, గురుపుత్రుండగు నశ్వత్థామయు, గురుగుణాస్పదుం
డగు విదురుండును, సుఖాస్పదులై యుండిరికదా?

గీ॥ దురభిమానంబునకునెల్లఁ ♦ దొంటియుక్క
చంద్రవంశంబులోనిగం ♦ జాయిమొక్క
యాసుయోధనుండవరజా ♦ త్రాస్త్రబంధు
యుతముగాఁగొలువునసుఖ ♦ మున్నవాఁడె? ౮.

సం—(తనలో) అవురా! యేమిధర్మరాజు? కుశలప్రశ్నముచేతనే
సుయోధన చక్రవర్తియెడఁ గల్గునెనరు వెలిపుచ్చుచున్నాఁడు.
(ప్రకాశముగా) ధర్మరాజా! మీచేనడుగంబడిన వారెల్లరు సుఖా
వహులై మెలంగుచుండిరి. మీ యయ్య మీసభోదంతంబులం
గూర్చి విన నిచ్చగించి నన్ను మీకడకుం బుత్తెంచె.

ధర్మ—భక్తిలతాబద్ధమృత్యుంజయా! సంజయా!

ఉ॥ మా పెదతండ్రికెంతయును ♦ మాయెడఁగల్గినకూర్మి చేతనే
యీపనిలోనపేక్షసము ♦ యొప్పునుబన్నియుఁ బంపెఁబల్కి మీ

మీరాపుత్రునుం జెంగిలితిమి ♦ యింతకువారికెట్లు [illegible] లేక ము
మాపయి లేనిచోఁ బిరసు ♦ మది చిరము దుసనిల్వ నేర్తుము ? ౯.

ఆపెనిలహ్యాయనయుండు మాయెడ నెట్టి సుప్రసన్నులై యుండెది మేమెఱిగిన విషయమే. దుర్వ్యాపార సాధన [illegible] [illegible] బుసఁ [illegible] సున్నకున్నచో మన్నిల మూరాన్యూ రాజ్యంబు మాకెంగెలంచు.

సం— ప్రసంగవశమున గవల్మితిగాన మీరాజ్యభాగమును గుఱించి మానవేంద్రచంద్రులైన సుయోధనుఁడాడుమన్న తీరుగా సావధానులరై వినుఁడు.

చం॥ పనివడిధర్మశాస్త్రములు ♦ [illegible] ముగాపిచి యు [illegible]
చినకొలందిం బ్రసంగములు ♦ చేయుటకా [illegible] గాన, [illegible] మా
లిసతమిమాని, [illegible] లుబ ♦ తేయనుసక్లుగధర్మసూక్ష్మముల్
మనమునబాలు [illegible] చిచెప్ప ♦ మానగపాటె [illegible] వచ్చునో."

ధృ— (కోపమున) సంజయా! యేమన్నాఁడు? నగిపాటగవచ్చునిదియా? నిజమే. అవును. మాకేటువచ్చును?

మ॥ ఏరొతల్లినగనుచు [illegible] బెంచా [illegible] ♦ [illegible]
వెరవారక రభసంబున్నైగుదియచే ♦ [illegible] వ్యాదితో
శిరమున్నేలకుఁ జేర్చియున్సురనుచుం ♦ [illegible] చునా నా [illegible] గా
క [illegible]! యఖిలంబా! యిప్పటి [illegible] ♦ [illegible] వచ్చునో [illegible]!

అర్జు— అన్నా! పవమాననందనా! మనపురోహితున మహారాజుగారు ధర్మశాస్త్ర ప్రశంసకుఁగూడఁ దిగిరి. [illegible] గారందుబలకు సత్త్వం బీయనైయున్నారు. మాటలతో మనమేల మేలమాడవలయు

సం— ఈవిషయంబున సుయోధనచక్రవర్తిగారి యభిప్రాయము వినుఁడు.

"మ॥ అలఁతింబోయెడు బెండువంటిగద చే ♦ నట్టాడుచున్నాఁడునీ
బలమున్నేలనుగల్ప నెంచియెగదా ♦ పాండిత్యవిస్తారుఁడౌ
బలరాముంబలరామునింగొలిచిసం ♦భావించితద్యుద్ధకౌ
శలముంబొందితిసాఁగిరాపిఁకనునీ ♦ జంఝాటముల్ సోదరా.

భీము—ఏమేమీ (యనుచుండె)

ధర్మ—నాయనా! భీమసేనా! యీయకాలకోపమేల? (సంజయునివైపు తిరిగి) ఆశకుని మేనల్లుఁడింకేమేమి వ్రేలెను?

స—వ్రేలుట కేమియున్నది? ధర్మశాస్త్రప్రశంస మీాసతలపెట్టరేనిఁ జానేధర్మములు చెలువుటకు నుద్యుక్తుఁడనై యున్నాఁడనియె.

సహ—(పరిహాసముగా) ఆధర్మంబులుకూడ నాయనవల్లనే వినెదము. సత్వరంబుగఁ జెల్పుము.

సం—అట్లైనచో సావధానుడవై వినుము. ధర్మజా! యీచెప్పఁ బోవువాక్యములు మారాజుగారివిగా భావింపఁ బ్రార్థించుచుంటి.

"ఉ॥ పూనసినాఁటనుండిమన ♦ పూర్వుల జ్యేష్ఠులె రాజ్యమేలఁగాఁ
గోరిరిగాని, మీాపలెనె, ♦ కొంకకపుట్టినయెల్లవారలీ
ధారుణిమీాకుమాకు సమ ♦ దాయమటంచునుబంచఁగోరరే?
పేరునధర్మరాజవు, త♦పంపకు, పెంపకురాజ్యకాంక్షలకా.

మఱియు

గీ॥ ఒక్కరాచకొలంబునం ♦ దుద్భవించి
నంతమాత్రనెయందఱీ ♦ యవనినేల
సంభవంబౌనె యెంతైన ♦ శమనపుత్రి?
జ్యేష్ఠపుత్రుండెరాజ్యంబుఁ ♦ జేయుఁగాని. ౧౪

తక్కఁగలవారెల్లరు తచ్ఛాసనంబులకులోఁబడి వర్తింపవలసియుండుదు. తాత్కాలీనంబు వలయుసంటిగేని, మసముష్ఠాశత్తేంపారా!

ఊరకె యన్యాయంబుగఁ బరులయిస్తువు నపహరింప నేలకంకణంబుగట్టి కొంటివి ?"

సహ.—ఇంతకు మొదటిసారాంశము తెలిసెది. సంజయా ! తానురాజ ననియుఁ దదనుచరులమై మేముండవలయుననియు వానియభిప్రాయము కాఁబోలు.

ధర్మ.—హా! వ్యాసపద్యప్రసంగసంతోషితైందవకులాలంకారా ! ధర్మసంచారా ! మీభూపుఁడానతిచ్చినటులె, జ్యేష్ఠపుత్రుండె పట్టభద్రుఁడు గావలసినచోఁ దనకురాజ్యం బెట్టుదక్కెను ?

సం.—కుంతీసుతాగ్రజా ! ధర్మజా !

ఉ॥ మీరువచించుమాటనిజ ♦ మేయగుఁబో ధృతరాష్ట్రపాండుపృ
థ్వీరమణేంద్రులం దెవరు ♦ పెద్దలొ వారలె భూమిభర్తల
వ్వారియనంతరమ్ము మఱి ♦ వారికుమారులె దానికర్తలే
దారినిబాఱఁజూచినను ♦ దక్కునె మీకుధరాధిపత్యము న్ ? ౧౫

సహ.—కౌరవమాతా ! సంజయా ! మామాటమిపుడు నుడువుచుంటిని గాననిదిగో ! ప్రత్యుత్తరము.

శా॥ పుట్టంబుండగువాఁడు రాజ్యపదవిం ♦ బొందంగఁ దాశక్తుఁడే?
బిట్టోడింపఁగఁ గల్గునేరుపులదో ♦ శ్శౌర్యమ్ము నార్యమ్ము గాఁ ?
బట్టల్లుం జెడకున్నె మా జనకుఁడే ♦ బద్ధాంగులంజెల్లి ...
బుట్టంబుందలపోసి గద్దెనిడినం ♦ బూజింపకున్నట్టిచో? ౧౬

భీమ.—సంకులసమరోద్ధగనావా ! సహదేవా ! యేమిని బలికెదవు ? కొంచెము దీర్ఘాలోచనఁ జేయుము. శక్తిమాటలనుటుంచుము.

గీ॥ పుట్టుచీకెందు రాజ్యంబుఁ ♦ బొందవచ్చుఁ
దగునె బాహుబలం బెంత ♦ యలరుచున్న?
శాస్త్రసమ్మతంబగునె? సం ♦ జయ వచింపు
మాదుతండ్రి దిగాసెనా ♦ మారిబ్బలక్ష్మి ? ౧౭

సం—పరేంగితజ్ఞానభాసమానభావా! సహదేవ! నిర్నిద్రరౌద్రరస
 తృణీకృతభీమా! భీమా!

గీ॥ పుట్టుగ్రుడ్డిసామ్రాజ్యంబుఁ ◆ బొందరామి
శాస్త్రసమ్మతమెసన్నె, యా ◆ జన్మపాండు
రోగికెట్లధికారంబు ◆ రూఢమగునొ!
మీరెయోజించిచెప్పుఁడీ ◆ ధీరులార! ౧౮

ధర్మ—సంజయా! గురువులవైన నిష్కారణంబుగా నపరాధుండవగు
 చున్నావు.

సం—పాండుప్రథమగేహినీప్రథమపుత్రా! ధర్మపుత్రా! మీత
 మ్ముఁడడిగినదానికిఁ బ్రత్యుత్తరముగా దీనిని నుడువవలసిన వాఁడ
 నైతినిగాని మీజనకునియందు సంపూర్ణపూజ్యభావంబె నాకుం
 గలదు.

నకు—గాంధారధారుణీంద్రప్రథమదౌహిత్రసంధికార్యభారవహా!
 సూతకులమహోమహా!

చ॥ పలువురుకూడిమంచియని ◆ పల్కుసదారినిబోవనొల్లఁడా
తులువసుయోధనుఁడునినుఁ ◆ ద్రోచెనెనోటికివచ్చినట్లుకా
ఱులువలుకంగ? నేజనులె ◆ అుఁగరుమాకలహాక్కు? ద్రోణభీ
ష్ములుదమవారె? వారెతన ◆ పోషకవర్గములోననుండినక్. ౧౯

సం—దోఃప్రతాపవిదళితారీణకులా! నకులా!

ఉ॥ కన్నులఁగట్టినట్టిపాడ ◆ కట్టుచునుండినదానినెవ్వరే
పన్నికవన్నియెట్లుచెరు ◆ పందమకించెద? దన్నహక్కుపో
మ్మన్ననుబోదులేనిదను ◆ వైననురమ్మనినంతరాదుమా
కున్నదియన్నమాత్రనెటు ◆ లొప్పెడుశాస్త్రములింతధర్మజా.

అర్జు—(కోపమున) ఓయిసంజయా!!

ఉ॥ శాస్త్రముశాస్త్రమంచురభ ♦ సంబునఁబల్కెదవేల? యింతకున్
శాస్త్రముతోఁబనేమిటికి? ♦ క్షత్రియపుత్రులకున్ సర్వకార్యముల్
శస్త్రముతోనె తీరుచును ♦ శస్త్రమె శాస్త్రముమాచనాటికిన్
నిస్త్రపులెవ్వరో వినఁగ ♦ నేర్తురు శాస్త్రముశస్త్రమన్న పోల్॥ ౨౧

ధర్మ—కాలకేయప్రముఖదోషాటసూాటుపీసగావా! సంగ్రామ కఠోరా!

ఉ॥ మోరకుఁడెవ్వఁడో సతిని ♦ మూఁపలవట్టియుదబ్బియీడ్చినాఁ
డూరక యున్న నీ వెయిపు ♦ డోపిక వెట్టక యుల్లనేటికిన్?
గారణజన్ముఁడైనతఁడు ♦ గన్నతుఁడై హరియేకలంకభూ
భారమడంచి సజ్జనుల ♦ బాధలుమాన్పుచునట్టిదీక్షలో? ౨౨

అర్జు—దేవా! శాంతింపమనుటకు శాంతమువీడిన దెప్పుడు?

ఉ॥ శాంతముఁబూనకున్న మన ♦ సర్వముజూదమునందుఁగొందురో!
శాంతముఁబూనకున్న మన ♦ సాధ్వినినంతలు సేయఁజూతురో!
శాంతముఁబూనకున్న నవి ♦ చాఁరతఁగానల కంప నొత్తురో
శాంతముఁబూనకున్న నిటు ♦ సంజయుఁబంపునో వాకొలందిగన్॥ ॥

ధర్మ—అర్జునా! వెనుకటిగాథలఁ ద్రవ్వనేల? సంజయా! మీమహారాజు పంపిన గీతావాక్యములకు విశ్రాంతిగల్గెనా?

సం—ఇంకఁగొన్ని సంగతులున్నవి. శ్రద్ధాళువులరై వినుండు.

గీ॥ మునువిచిత్రవీర్యు ♦ ముగుదలౌ యంబికాం
బాలికాఖ్యలందుఁ ♦ బట్టమహిషి
గర్భమందుముందు ♦ కల్గినకతమున
నాంబికేయుఁడవని ♦ కథిపుఁడయ్యె.

క॥ అమ్మహిపుద్వితీయకళ
త్రమ్మగు సంబాలికందు ♦ ధైర్యస్థైర్యా

లంబుండు పాండురాజు ద
యమ్మం దెనునందుచేన ♦ స్వస్థానమ్యోకా. ౧౫

కానఁ బట్టభద్రత్వంబు మీజనకుండైన పాండుమహీజానికే సంగ స్థంబగుటం జేసి తత్క్షేత్రజులగు మీకయ్యది ప్రాప్తమెట్లగు ?

అర్జు—సంజయా! మాతండ్రిగారికి హక్కు లేదని నిరూపించుచుండు నీమూఢదుర్యోధనుం డెవఁడు? నిరంకుశ ప్రతాపప్రతిభాపరిశేషం బున దిగ్విజయంబొనర్చి ప్రజాపాలనంబు సేసిన మాజనకునినంత రమున్ మేముకాక యొరులెట్లు రాజ్యాధికారంబుఁ బూనఁగలరు ?

సం—నిరంతరాభ్యాసవశీకృతపురంజయా! ధనంజయా!

“చ॥ ప్రతినిధియైమెధరావలయ ♦ భాగమునాదరిభూపసంపాలక
వితథము సేసికీర్తిగాని ♦ విశ్వమునన్నుతికెక్కెఁగాని భూ
పతియయి తాస్వతంత్రముగఁ ♦ బాండుమహేంద్రుఁడు రాజ్యమేలెనే?
ప్రతినిధియన్న మాత్రమునఁ ♦ బౌరులు మెత్తురె? సమ్మతింతురే? ౧౬
సార్వభౌముఁడే యనుకొందము దానఁగల్గులాభమేమి?

ఉ॥ కొండొకకారణంబునఁద ♦ గుల్వడియక్కటకుంతిమాద్రిలా
దండధరున్, సమీరుఁ, బవి ♦ ధారుని, నశ్వులనున్ వరించిప
ట్వొండిగ ద్రావిమిమ్ములనుఁ ♦ బుత్రులుగాఁగనినంతమాత్రనే
పాండునిపాలుగోరెదరె? ♦ పండితులీనుడివిన్ననైతురే? ౧౭.

పోనిండు క్షేత్రజులరఁ దమతండ్రి గడనయందు హక్కున్నదందు రేమో ?

శా॥ కానంగా మునికేళినున్న మృగమున్ ♦ ఖండించి శాపాగ్నిలో
నానాఁటన్ గనిసంస్మృతిన్ వదలుచున్ ♦ వ్యామోహమున్ వీడుచున్
వానప్రస్థముఁ బూనె మీజనకుఁడా ♦ వైమీరు జన్మించి పై
పైనా రాజ్యమటన్న నేవిధముగా ♦ వచ్చున్ గనంగొనినన్! ౧౮.

నకు—సంజయా !

కం॥ మాజన్మంబులచేతన్
రాజత్సామ్రాజ్యమొంద ♦ గాదంటివి నీ
వోజధృతరాష్ట్రిజన్మము
భాజనమయ్యెఁగుపరాజ్య ♦ భారమ్మునకున్ ? ౨౮.

సహ—

ఉ॥ ఏసడిలేకపెద్దవని ♦ యేవురమూరకయున్న కొద్దివ్యా
త్యాసపుఁబుట్టుపూర్వముల ♦ యూటుఁగదల్చి త్వత్ప్రణీకరింపుచున్
గాసునుగవ్వనున్ సమము ♦ గాఁదలఁపోయుచు నీసడించిమా
కీసునురోసమీవుఘటి ♦ యింపుచునుంటివిమాటిమాటికిన్ ౩౦.

అంతియెకాని "తీగెలాగినఁ బొదగదలు" నన్నసామెత యెఱుఁగవుగాఁబోలు.

గీ॥ అగ్రజుండౌటచేతనా ♦ యాంబికేయుఁ
డవనికధ్యక్షుఁడంటివి ♦ యతనిఁగన్న
పల్లెరాబిడ్డపట్టికి ♦ భరతరాజ్య
మందుహక్కెటుగల్గెనో ♦ యదినచింపు ? ౩౧.

కుం—గీ॥ మునిశిఖామణికుద్భవిం ♦ చినకతాన
నఖిలభారతసామ్రాజ్య ♦ మనుభవింపఁ
బాండురాజెంతొ ధృతరాష్ట్రి ♦ వలెయునంతె
కానిభేదంబులేశంబు ♦ గానరాదు. ౩౨.

ఇఁకఁ బౌరవరాజ్యలక్ష్మికి వ్యాసభట్టారకుఁడు వారసుఁడౌ నౌనా యనునది విచారించెదము.

ఉ॥ శంతనుపుత్రులిర్వురున్న ♦ సంతతిలేకయె మృతిఁబొందిరావలయున్
శాంతనవుండుతండ్రికయి ♦ సంసృతిబంధమురోసిపీడఁగా
నంతకుముందుసత్యవతి ♦ యందుసఁగల్గినవాఁడుగానన
ల్పాంతరమేమియున్నదొకొ ♦ వ్యాసుఁడువారసుఁడౌటకర్హతన్. 33.

చిత్రాంగదవిచిత్రవీర్యుల మరణానంతరము రాజ్యలక్ష్మి సాత్యవతేయునందు నెలకొననిచోఁ విచిత్రవీర్యుని పట్టమహిషియగు నంబికయందు రూఢమగు. ఇదియుంగాదంటిరేని శంతను నవరజుండగు బాహ్లీకునివశము తప్పక కావలయు. ఎన్నివిధములఁ బరిశీలించినను నీధాత్రీభాగమునందు నగభాగము మీకుఁ గల్గనేరదు.

ధర్మ—సంజయా! వారసత్వము నిరూపణము సేయు నవసరమేల?

ఉ॥ మున్నటిదాఁక రాజ్యభర ♦ మున్ వహియింపఁగలేదె మేము మా
కున్నదియూడలాగుకొన ♦ నోపుదురే యొరులెవ్వరేని యున్?
విన్నఁబకాలు నన్ నగవె ♦ విశ్వము? లీతెలివెందువోయె? మా
కెన్నఁగ నన్యురాజ్యమును ♦ నీయఁగ నేటికినూరకుండెనో. ౩౪.

అప్పుడే యుధిష్ఠిరచతుష్టయము శ్వశురుఁడైన మాతండ్రిగారిని నికృష్టగుణగర్భంబులగు పేశలసూక్తులచే సంతుష్టునిం జేసి మాకర్ధరాజ్యంబునీకుండఁ జేసిన నిగహనవాసప్రముఖకష్టంబులెల్ల రాకుండెడివికదా!

సం—ధర్మపుత్రా! దీనికిందగిన హేతువు లేకపోలేదు. కపటాత్మహృదయాంచితుఁడగు నాంబికేయుఁడు నిర్వ్యాజభక్తిలంపటుఁడగు తనతమ్మునియందుఁగల యనురాగమును లోకమునకు సూచించునిమిత్తమున నర్ధరాజ్య ప్రదానకాలమం దూరకుండిరి. ఇది సుయోధనాదుల కంతరంగముల నిష్టము లేకుండుట జగద్విదితంబె. లేకున్న ద్యూతం బేలపొసఁగును? త్రయోదశాబ్దములు రాజ్యపదభ్రష్టత్వం బేల కలుగును?

ధర్మ—సంజయా! ద్యూతముపొసంగుటకును, బదుమూఁడేఁడులురాజ్యనష్టంబునకు సంబంధమేమి!

సం—సంబంధమా! ఇదిగో వినుము.

మ॥ ఒమమూరాద్యూతకేళిఫలితక్లేశమ్ము నందరిం ♦ బొ లెట్లో యి సం...వో ?
యదిము న్నెంచియకా దజాదముననా ♦ రాజదండముం బెట్టినం
ఒదన ర్వంబునుగోల్పోగొట్టిరదమీ ♦ వాతెల్లరు ...క
తుదిరాజ్యమ్ము సగమ్ము నిట్లడుగగా ♦ దోలించునే ధర్మజా !

భీము—(కోపముతో) ఓహోహో కుటిలవ్యాపార సాధనులందరా !

శా॥ ఎట్లెట్లా ! మము మోసపుచ్చుటకునై ♦ యాపన్నికంబన్ని కే !
పుట్టించుంటను బున్ప్రాంగల ...నే ? ♦ బోగాలమూక నచ్చెనే ?
చుట్టాలెల్లరు సంతోబాదుకొనుచున్ ♦ శోకించుచుం జూడగా
మట్టాడించెద, గోటమీద, గురు ♦ త్వమ్మోపాలు నిండిమ్ముగన్.

(గదను ముద్దాడుచు)

చ॥ చిరకాలంబు వనవాసముల్ సలుపుచుం ♦ ...యున్నా...
కరముంబట్టినదాదిగా నీకనునీ ♦ కా! యట్టిపోరాములు...
మరలఁగ రావిదెనమ్ము మింతటకురు ♦ త్మ్మాపాలు...
గరరంగంబున నెవ్వరడ్డిననునీ ♦ ...కై యోగదాదంతమా ! ౩౮

చ॥ అదుర్పిదగసప్తసాగరస ♦ మంచితధారుణి కంకణ ప్రాయము...
వ్రిరుచుచు వైరిమస్తమున ♦ లీలగ ...పడన్ ...
చిప్రుపలుగా ... ♦ చేష్ట ...
దపుర్పిదను ...సనిము ♦ ... .

సహ—అన్నా ! పవమాననందనా ! మనకిప్పుడింకను ... కార
...ఉండుటను, మాయాద్యూతరహస్య ... ...
యుక్తించినగాని కార్యంబు చక్కబడదు.

భీము—తమ్ముడా ! ... చక్కబెంచినంతనే ...
కొంటివా ?

ఉ॥ శ్రీకరమైన ... ♦ (...)
కాకులసంకుల ... ♦ నాజిబలంబు ...

కాకలితంబులై, తెఱచు ♦ త్రైనతి వెచ్చసి నెత్తురుగులఁ
కుమ్మకునఁ బర్వఁ జూడకేను ♦ యోధనుఁ డూరక సంధి సేయునే? ౨౯

సం—భీమసేనా! పోటుమానిసులు మాటలచే నోటమిం బొందుదురు
మా! కౌరవబలంబు పరాక్రమశూన్యంబని తలంతువు కాఁబోలు.

మ॥ శరవిద్యాగురుభీష్మసూర్యజకృపా ♦ శ్వత్థామభూరిశ్రవః
కురురాడ్బాహ్లికసామదత్తదితిజ ♦ క్షోణీశసూనాత్మజో
త్కరభీమంబయి, భీమశౌర్యపటుయో ♦ ధవ్రాతసంకీర్ణమై
కురురాడ్వాహిని నీదు వారనిఖిల ♦ క్షోణీశచూడామణుల్. ౩౦

అర్జు—సంజయా! హనుమంతుని మందు కుప్పిగంతులా? గాండీవధను
స్సాహాయ్యనిర్మథితారుండనగు నాముంగటనా మీవాహినీప్రతా
పంబు?

సీ॥ ఒక్కండ నేకదా ♦ యుత్తరగోగ్రహ
ణమునాఁడు వీరిని ♦ ణంచినాఁడ
ఒక్కండ నేకదా ♦ యుగ్రాసురుల నివాత
కవచుల బాణాగ్నిఁ ♦ గాల్చినాఁడ
ఒక్కండ నేకదా ♦ హుతవహుచేతఖాం
డవము దహింపనో ♦ సర్చినాఁడ
ఒక్కండ నేకదా ♦ యుద్భటగంధర్వ
విసరంబుల నుగసి ♦ మసఁగినాఁడ
గీ॥ కౌరవుల శక్తి నే నెఱుం ♦ గనిదికాదు
బ్రతుకుపై నాశగలదేని ♦ రణము మాని
పాండవాగ్రజు పాదముల్ ♦ పట్టు మనుము
పట్టకున్న మిమ్ముల గోతఁ ♦ బెట్టు ననుము. ౩౧

సం—విక్రమోపార్జునా! యర్జునా! సుయోధనునితో నేకాంతంబు
ననుండిన రాధేయుని వాక్యము లాకర్ణింపుము.

“గీ॥ ద్రోణభీష్ములు నిఁక నేగతి ♦ ప్రాణములఁ జేయఁ
జాలియుండియుఁ బుత్రవా ♦ త్సల్యమూని
విరటుగోగ్రహణంబున ♦ విడచిరంతె
మోహనాస్త్రంబువారల ♦ ముందెంత? ౨౩

ఇంతమాత్రమునకే నీబీరంబునకు లోనైనారని గర్వోన్మత్తుండవు కాకుము.

మ॥ భుజయుద్ధంబున నాకులోఁ గిరిశుఁడా ♦ బుగ్నుండయ్యెంద చేఁ
ద్యజియింపంబడినట్టినిర్ణయమునం ♦ దాహోల్లంట కేనాకుల
జ్జజనించెంగద పిమ్మటాడతనముల్ ♦ సంప్రాప్తమయ్యెఁగా నరే
“నిజమాడంగను నిష్ఠురంబ”నుటసం ♦ దేహంబె యోవాసవీ! ౨౪
ఉత్తర గోగ్రహణంబునాఁడె పరలోక ప్రాప్తుని నేలచేయ లేదందువా?

ఉ॥ శ్రీహరిపుండటకారణము ♦ చేయుతలంపున బెడిసైనని
న్నాహవమందు సన్నిపచి ♦ యాంపితినంతియె యోధసంజయా!
మోహనబాణమెంత.మఱి ♦ ముక్కంటిపాశుపతాస్త్రమెంత,పా
ర్థాహుతిఁ జేతునిప్పుడపర ♦ గాస్త్రమహాగ్నికి నింధనంబుగాఁ. ౨౫
గీ॥ సర్వజగములఁ బొలియింప ♦ శక్తిగల్గు
శక్తిగలదింక నీవెట్లు ♦ చాకయుంటఁ
గాచుకొనెదవొ పార్థ! నా ♦ కాలపృష్ఠ
మొనలు శిందని మోయింప ♦ నెవ్వఁడోపు?” ౨౬

అర్జు—సంజయా! కర్ణుఁడెంతపౌరుష శాలియయ్యెను. కాలమాసన్నమయ్యెను. ఇదిగో! వినుము. గాండీవధనుర్జ్యావల్లీటంకారనిబిడనిర్ఘోషనీరంధ్రంబై రోదసీకుహరంబు బీటలువాఱఁ, గౌరవచమూపతి యుల్లంబు దల్లడిల్ల, సుయోధన సార్వభౌముఁడు గగ్గోలువడ, వృషసేనకుమారుఁడు బిట్టేడ్వ, సవ్యసాచినామంబు సార్థకముపడ, నల్లడలనుండి పుంఖానుపుంఖంబులై కంకపత్రంబులు వపువుండమాట్లునే

యుఁ, జేయనేరక కర్ణుండుడిల్లవడఁ, గౌరవవాహిని ఫుల్లవడఁ, బాండవసేనా పరితాపంబుచల్లవడ నొక్కనిశితాంబకంబునఁ గఱు క్కన నతనిశిరఃకర్తనం బాచరించి ద్రౌపదీధర్మజుల హృదయ తాపంబుఁదీర్చి సఫలీకృత ప్రతిజ్ఞుండనయ్యెద.

సం—ప్రతిజ్ఞల కేమి? యెన్నియైనఁ జేయవచ్చును. వానిని నెఱవే ర్చుట దుస్సాధముకదా.

అర్జు—అట్లయినచో నిట్టిదుష్టసందేశముఁ గొనివచ్చిననిన్ను ముందుశి క్షించి పదంపడి నాశపథము నెఱవేర్చుకొనియెద.

సహ—(ఎదనొచ్చి) అన్నయ్యా! శాంతింపుము. దూతుఁడవధ్యుఁడని మీ కెఱుంగనిదియా

నకు—సంజయుం! యీవ్యర్థపురాణముల కేమిగాని, తుదకుమీరాజు గారు మాభాగమునుగుఱించి యేమన్నారు?

సం—ఇట్లని నాతోఁజెప్పిరి.

"చం॥ ఒకనికి, దంష్ట్రిధర్మజుఁడు; ను ♦ ఱొక్కనికింబితగాలి వేల్పు; వే ఱొకనికినయ్యవజ్రధరుఁ ♦ డొండొకఁకొడుకబ్బలాసుర ప్రకరభిమక్కు; లంచెఱిగి ♦ పాలెటులిచ్చెదఁబట్టుమాచుఁబో రికినడుముల్ బిగించినన ♦ రే; చెయిచాపుచువేఁడినన్ సరే. ౪౭

గీ॥ నమ్మెమాగ్రాఁసియేచాలు ♦ మిమ్ముఁగూల్పఁ
గర్ణుఁడేచాలునర్జును ♦ గసిమసంగ
నేలభయమాదిభాగంబు ♦ నీయవలయు?
వాఁడిములు మోపినంతైన ♦ వసుధనీయ. ౪౮

ఇకమమ్ముఁ గొల్చియుందుమంటిరేని.

మ॥ భరణంబిచ్చెదఁగోరినంతకరుణా ♦ భావంబునన్ సప్తసా
గర కాంచీపరివేష్టితంబయినభూ ♦ ఖండంబు పాలించుభూ

వరమూర్ధన్యునిసన్నుఁగొల్చెడియుధి ♦ [illegible]
వారలంసూశిరసాంగణంబునఁబడుదో ♦ [illegible].
సత్క్షత్రియోచితం బొకటిసెప్పెదనాకర్ణింపుమనుము.

గీ॥ రాచబిడ్డఁడపరులఁజే ♦ సాచియడిగి
బ్రతుకఁదలపోయువాఁడొక్కొ ♦ వసుధమీఁగ
దొమ్మిసమరమ్మునల్పిరా ♦ జ్యమ్ముపొంటె
నుసురువిడనాడు క్షత్రి ♦ యోచితమ్ము". ౪౯

భీము—— (కోపమున)ఓరి కురుకులపాంసనా! సంప్రాప్త కౌరవసామ్రాజ్యా సాదితగర్వాంధా! పుట్టిననాఁటఁగోలె రాచబిడ్డ లాచరింపవలసిన కార్యములుచేయు మాకే నీతులుపదేశింప నెంచితివిగా. [illegible] ధర్మనందనా! యాలస్యమేల.

చం॥ సెలవిడిపంపుమీయెడను ♦ [illegible]
గలనికిగాలుద్రవ్వరిపుఁ ♦ గాంచిన సైచునె రాచబిడ్డఁడున్
విలయమహోగ్రకీలిసమ ♦ భీకరదుస్సహబాణపఙ్క్తిచేఁ
గలగుడుచేతుఁగౌరవులు ♦ గందరగోళముఁబొందినొందఁగన్. ౫౦

సంజయా! దీనినాకర్ణింపుము.

శా॥ మేమోవారలొయుంతెకాకయిఁకభూ ♦ మిన్ [illegible]
జామైనన్ నిలువంగఁబోవువిలస ♦ త్సంగ్రామరంగస్థలి
భీమామోఘశిలీముఖాళి రిపుదో ♦ ర్వీర్యంబు సైరించుచున్
మేమేచత్తుమొ చంపనేర్తుమొ తుదిన్ ♦ మేలౌనొకీడౌనొకో॥ ౫౧.

అర్జు——సంజయా! మాటిమాటికి మాకినుక నేలరెట్టించెదవు?

గీ॥ చెప్పినన్నాళ్ళు మేమింకఁ ♦ జెప్పఁబోము
సంధిమాటలుమీరాజ ♦ చంద్రుతోడ
నెవరుబలశాలులోవారె ♦ యవనినేల
హక్కుగలవారురాజుల ♦ యందువినుము. ౫౨

అదియునుంగాక గాండీవము ఱెక్కలువచ్చిన చందమునయున్నది. బాణంబులు తమంతతామే తూణీరంబులు వెల్వడి వచ్చుచున్నవి. రణము తప్పకసంభవించునని మీరాజుగారితోఁ బల్కుము. ఇరు వాఁగుల బలాబలంబుల సమరావనినే పరీక్షసేసికొందు మనుము.

సహ—సంజయా! రణము రణమని మమ్మేల యుసికొల్పెదవు? రణ మునకు జడియువారమా!

మ॥ పదుమూఁడేండ్లు ప్రతిజ్ఞచేతవిపినా ♦ వాసంబునజ్ఞాతముఁ
దుదముట్టించుటెకానిమాందయినను ♦ తుఁదవారికర్పింపగా
నదినాఁడానాగటోలఁగాంటయనినా ♦ నూ ? కానమాభాగముఁ
బదుమూఁడేసులనుంకిమిచ్చినయెడఁ ♦ రాజీయఁగఁ సంజయా.
ఇంతటను మీభూపుం డొకంబడఁడేని
గీ॥ భగ్నభగ్నసమూహము ♦ ర్వారమైన
ద్రుపదసూత్రిశోకానలం ♦ బునయింతు
మయ్యరిపున్నపాలసతిబా ♦ ష్పాంబునమిది
చేతఁబూతుమెవ్వారేమి ♦ చేయఁగలరో ! నిర,

ధర్మ—తమ్ములారా! దుర్యోధనుని దుర్భాషలకు మీరింత కటుకటం బడవలయునా? సంజయా? మేమెంతకాలంబు సంధికై ప్రియ త్నింతుమో యంతకాలంబు మీసుయోధనుఁడిట్టి ప్రల్లదంబులనే యాడుచుండును, గావున

చ॥ హరియుపదంబుఁదోలఁదల ♦ యానమను రేంద్రకరీటముప్పను
స్థిరముగగాంఢివమ్మెడమ ♦ చేతనుఁగ్రాలసమస్తశత్రుభీ
కరముగ దేవదత్తమొకఁ ♦ కంబుగనోర్తొమఁగ్రోసుచ్చువారా
కరువలిపట్టితోఁ సనుచుఁ ♦ గౌరవనాధుసభఁ వచింపుమా. నిని

నకు—సంజయా! మాతాతగారితో నామాటగా నిట్లనుము.
గీ॥ కినుకయనపెట్టిదో యెఱుం ♦ గనిమహాత్ముఁ
డైనయాధర్మసూనుకో ♦ పానలంబు

వృద్ధి సేయుటపాడియే ♦ యెట్టులైన
మాదుపాలిచ్చియుద్ధంబు ♦ మానుమనుము". ౫౬

సం—మహాత్మా పాండవాగ్రజా! యుధిష్ఠిరపుణ్యనామము వహించిన మీరే యోగులయెడ నిట్లుకుపితులగుట ధర్మమా! కాదు.

ఉ॥ కోపము మానుమయ్య, యికను ♦ కోర్కెలు సేయ దలంపకయ్య, ని
ష్పాపులు మీరలో, వారలో, బుధ ♦ వర్గమటుండగనను, సతుష్టికై
యీపని సేయకయ్య, తమ ♦ కేగతి రాజ్యము వీడినకాన తే
లోపము గల్గదయ్య పది ♦ లోంబడ నాకముగొనెదు ధర్మజా. ౫౭

ధర్మ—ఓయీ! యీవాచవికాని మాటల నేమి ప్రయోజనము. నీవిదె కరిపురంబునకు పొమ్ము.

సం—తుదకు నాకేమి సెలవిచ్చెదరు!

ధర్మ—మా మా నిశ్చితాభిప్రాయముల మాకేమాత్రము వాసుదేవుని మూలంబుగఁ దెలియఁజేసెదమనుము. మఱియు నశ్వత్థామ కడ నేక్రియనతిక్రమింపవలెనో యుష్మదాచరించి యెల్లర సకలేశునకును.

సం—చిత్తము. (నిష్క్రమించును.)



రంగము ; హస్తినాపురి.

శ్రీకృష్ణ రాయబారము

(కర్ణుడు ప్రవేశించును.)

కర్ణు—(స్వగతము) పాండవులకడనుండి రాయబారియై కృష్ణుండు కరినగరమునకు వచ్చెననియు, నిప్పుడే యొడ్డోలగంబు జరుగనైయున్నదనియు, నేనటనుండుట యవసరంబనియు, నున్నవాఁడ నున్నట్లు రావలసినదనియు సుయోధనచక్రవర్తి నాకుఁగబురు పుత్తెంచెను. ఏమి రారాజునకు నాయందుఁగల పుత్రప్రేమ. ఇటు రమ్మనుటకు ద్రోణభీష్ములు పాండవపక్షపాతులని తలంచెఁగాఁబోలు. ఇదియే యయి యుండనోపు.

గీ॥ శైశవమునుండి సమముగా ♦ సాఁకినాఁడు
కౌరవులఁ బాండవులనిందు ♦ కరుణతోడ
నందుఁ గౌరవుల్ రాజ్యంబు ♦ ననుభవింపఁ
బాండవుల లేమిఁ జూచియె ♦ ట్లుండఁగలఁడు? ౧౮

అదియునుంగాక.

గీ॥ తండ్రి లేనిబిడ్డలటంచుఁ ♦ దలఁచి పాండ
వులనొకింత యెక్కుడగున ♦ ప్రీతినిఁ జూచి
నట్టి పోఁగట్టుచున్నది ♦ యందుచేతఁ
దాత పాండవపక్షపా ♦ తమ్ము వాఁడు. ౧౯

ఇఁక, శరగురుఁడగు ద్రోణాచార్యు మాటయంటిమా!

గీ॥ రాజ్యమహిమాతిశయముచే ♦ రాజరాజు
శ్రద్ధమైగుపుత్రప్రేమ ♦ నల్పలేదు
గాంతికౌరవులుభక్తిచేఁ ♦ గొల్చుకతన
గురుఁడు పాండవులపక్షము ♦ తిరుగవచ్చె. ౨౦

ఎవరెట్లుండిననేమి ? అఖండకోదండ పాండిత్యలవితభార్గవరాముండును, నీశ్వరవర ప్రసాదజన్ముండును, పీనవక్షుండును, వృషస్కం

ధుండును, నభిమానధనియు, నాబాల్యప్రవర్ధమాన సుస్నేహపక్ష పాతియు, నర్జునద్వేషియు, శస్త్రధారియునగు, మా [illegible] గలండుగదా ? ఇతఁడు మాత్రమేల ? [illegible] సూర్యసుతుండు కోదండపాణియై, చక్రికి బాసటయై [illegible] నెవరు కోల్తలంజేయ సమకట్టుదురు ? నేనిదే పోయి కొలువున్నున్న రారాజునకు హితోపదేశము చేయవలయు (ముందుకు నడచి) మాయలమారి కృష్ణుఁడేమి యన్నాడో ? ఇతఁడు శైశవమునుండియు నింద్రజాలియే. అయినను నీయింద్రజాలంబులు నాయెడలఁ సాగిరావులే ? (నిష్క్రమించును.)

కృష్ణుఁడు:— కౌరవసభ.

కర్ణ—(లేచి) పృథాపుత్రసంధికార్య విధానసంధాయకా ! కృష్ణా ! దేవకీనందనా !

శా॥ సంధింపంజను దెంచినావటము రా ♦ [illegible]
సంధిప్రక్రమయోగమా విదురుఁడో ♦ నా ? [illegible] నా ? [illegible]
బంధుత్వంబున కోర్వధర్మ మిదినీ ♦ [illegible]
హాంధుండై నినుఁబిల్చుమా నృపతిమ్మ ♦ [illegible] ?
గీ॥ ఎవనితో సంధికార్యంబు ♦ [illegible]
భవ్యమా నివచ్చినా [illegible] ♦ [illegible]
గుడిచికూర్చుండి సంధిమా ♦ [illegible]
నంతియే కాని యీరీతి ♦ నాచరింతె ? ౬౨

ఉ॥ పొంతున చేయఁగాఁదలఁపు ♦ [illegible]
భ్యంతరమేమి సెప్పకయె ♦ వచ్చి [illegible]
శ్చింతమెయిన్ ప్రసంగములు ♦ చేయుట యొప్పునుగాని [illegible]
గ్రంతలవారి యిండ్లకడఁ ♦ [illegible] ! ౬౩

దీనిఁబట్టిచూడ నీవు సంధి చేయుతలంపున వచ్చితివో [illegible] చే వచ్చితివో జగద్విదితంబుకాకమానదు.

కృష్ణ—కర్ణా! సుయోధనకరుణాకటాక్ష ప్రసారవిసర ప్రదత్తాంగ రాజ్యసామ్రాజ్యధురంధర!

గీ॥ బంధువర్గంబుఁజూచుట ♦ సంధిసేత
రెండుకార్యముల్ నేఁబూన ♦ రిటువచ్చి
యందు మొదటికార్యముతీఱె ♦ నవలఁజేయఁ
గడఁగుచుంటిని రెండవ ♦ కార్యమిపుడు.　　౬౮

ఇదియునుంగాక.

గీ॥ ఎట్టివాఁడైనఁబగతుని ♦ యింటివిందు
నారగించుటమేలౌనె? ♦ యంగరాజ!
కానమిమ్ము మీనరపాలుఁ, ♦ గాదటంచు
విదురునన్నంబుఁగుడిచితి ♦ వింపునగుచు.　　౬౯

మీరు నాకుం బగతురగుట యెట్లందువేమొ. పంచపాండవులు నాకుఁ బంచప్రాణంబులు. మీరు రోయక సర్వవేళల వారికి నల్గుచుందురు.

ధృత—అల్లుఁడా! దేవకీనందనా! దీనికి నింత యుపోద్ఘాతమేల? పాండవసందేశము నీవల్ల వినంగ నామనంబు గుతూహలపడుచున్నది. కాన సంధివిషయప్రసంగమున కుపక్రమింపు.

కృష్ణ—మామా! గాంధారీమనోవల్లభా! తద్విషయమై మాటలాడుచుంటి సావధానుఁడవై వినుము.

మ॥ కులవృద్ధుల్, గురు, లాప్తబంధువులతోఁ ♦ గొల్వున్ననీముంగలన్
గలగాఁపున్ వెలిపుచ్చి మీర లెదిర్చా ♦ ద్యూతంబందు రోతద్వధున్
నెలగన్నైరుమటంచుఁ బాండవులున ♦ న్నిమ్మోద్దకంపింపఁగా
నిలువుం గైకొనివచ్చినాఁడ నిటకున్ ♦ శీతాంశువంశోద్భవా!

మఱియు.

గీ॥ వంశమా! నిష్కళంకసం ♦ భావ్యమైన
చంద్రవంశంబు ; జనకుఁడో! ♦ సార్వభౌముఁ

ఆ విచిత్రవీర్యుఁడు, కన్న ♦ యనుజుఁడా! విశ్వ
పాలసంపూజ్యుఁడైనట్టి ♦ పాండుసుతులు.

కం॥ తమ్ములబిడ్డలనొక్కఁడవి
ధమ్మునఁ బెనిబిడ్డలనొక ♦ దాఁచింపంగా
సమ్మతిఁ జెందునె లోక? మి
హమ్ముం బరముం గలుగునె? ♦ యశముం గలదే? ౬౮

ధృత——కృష్ణా! సద్గుణవరిష్ఠా!

ఉ॥ అంధుఁడ నౌటఁ జేతనస ♦ మర్థుఁడనైతిని, పాండుభూపతి
ద్వంధుఁడవీవు వచ్చి సుఖ ♦ దంబుగఁ జెప్పఁగ మూఁడు వారికిన్
సంధి యొనర్తునన్న వినఁ ♦ బాలితె యుండునె? నిశ్చయింపఁగా
బంధుఁడవైన యోధనుఁడు ♦ పట్టినపట్టు మానఁ డిఁకఁ బన్నుగ నో.

ఇవి యిటులుండ.

గీ॥ అంధుఁడను గూడ నన్ను సిం ♦ హాసనమున
గోరి కూర్చుండఁబెట్టినఁ ♦ గూరుచుంటి
గాని సామర్థ్యమిసుమంత ♦ గల్గఁగాదు
బుద్ధిమాటల నెవరుచేఁ ♦ గొందునయ్య?

అయినను.

ఉ॥ భీష్ములు, పాండవేయులు, గ ♦ భీరమనస్కులు, నాకునెన్నఁడే
యుద్ధములాడనట్టి సుగు ♦ ణోన్నతు లా సమయంబునందు నే
దోష్ఠను జేరి సౌఖ్యముగ ♦ నుండిరె మాప్పులతోడఁ? గృష్ణ! నా
బిడ్డలు పొందఁగాఁదగని ♦ పీడలనొందిరి నాకుఁ దోఁచెఁగా. ౭౦

కృష్ణు——మామా! విచారపడకుము. ఎట్టివారికైనఁ బ్రారబ్ధమను
భవింపక తీఱదు. దైవానుగ్రహముచే పాండవులు కష్టంబుల
నెల్లఁదాటి యుపప్లావ్యపురంబున నభిమన్యు వివాహంబుఁ గావించి
సుఖాంతంబున నున్నవారు.

ధృత—కృష్ణా! నా మనము తత్తరపడుచున్నది.

ఉ॥ పాండవులెల్లమావలన ♦ వర్తిలనుండిరో, యింతమీఁద నె
ట్లుండెదరో వారిబంధువుల ♦ యూహలు క్రోధముగల్గువాఁడు భీ
ముండు, సుయోధనాదులను ♦ మోరకులంచుఁదలంపకుండునే
మొండిసిగండి, తమ్ముఁడును ♦ బోరును బెంపఁదలంపకుందురే? ౨౨

చెల్లెలిబన్నమును నీగఁదలంచిన శిఖండి ధృష్టద్యుమ్నులు నేయి వోసి యగ్నిఁ బ్రజ్వరిల్లఁజేసినట్లు భీముకోపాగ్ని నిబ్బడి సేయకుందురె?

కృష్ణ—మామా! ధృతరాష్ట్ర సార్వభౌమా!

ఉ॥ తమ్ముఁడు పోయినంతటనె ♦ తమ్ముని బిడ్డలఁ జేరఁదీసి మో
దమ్మున నెల్లవిద్యలను ♦ దక్షులఁ జేసి కృపారసమ్ముఁ బైఁ
గ్రమ్ముచు నేఁటిదాఁక దరి ♦ జేర్పఁగ నెంచియు నింతలోఁ గరం
బిమ్మును ద్రోసిపుచ్చి కల ♦ కాలము వేదలఁ జేయ నెంచితే! ౨౩

ఇదిగో! నా చెప్పఁబోవు వాక్యములు ధర్మానువిధిగా భావింపుము.

"చం॥ కనుఁగొనుచున్న బిడ్డలను ♦ గామముఁ బెంచితి పెంతదాఁక నె
క్కుడుకరుణారసంబునను ♦ గోల్కొలిసంగిలి వయ్యుయిప్డు నీ
త్యాగలఁగఁ గొట్టమే మంటకు ♦ ఏక్కనువారము? నిష్ఠనైతలే
కడలుచు నుండఁబోదుమన ♦ నాయెనె! కుంతికుమారులందఱున్.

ఉ॥ అయ్యనఁ దమ్ముఁ గోరికలు ♦ రాజ్యమునందు వాసుదేవుఁ జేఁ
దియ్యనిమాటలన్ సుతుల ♦ తిక్కపడచ్చి మముందలందియా
కయ్యము మాన్పి మాకొసఁగఁ ♦ గాండివువానిని నెల్లనిచ్చియీ
నెయ్యముఁ బోద్యము బొందుమీ ♦ సిల్పుడునంబునను మేల్ భళీయనన్.

చం॥ ముదమున సర్వభూతులకు ♦ ముందు బవీకునమున్ ప్రోచి సం
పదలనుఁ గాంగనెన్నఁగల ♦ భాత్కులు, ప్రాభవధనాయకుల్
తుదికొకగిన్వగ్గలనుదల ♦ అంగనాసపోయిరే! కానిచో
ప్రదికనాల్గునాల్గనాడు ♦ భూమముగోరిగినిదిగానిపోన్నరో.

ఉం

ఉ॥ ఎంతలుపుట్టె; ద్రోవదిప ♦ యింబడికట్టినపుట్టమూడ్చియుం
తంతలుసేసినంగినుక ♦ నందకయుందనుకొన్నరీతిర
వ్వంతయుఁదప్పకుండసమ ♦ యాబ్దములన్నియుఁ దీర్చివచ్చిమా
వంతునుగోరనింతవల ♦ వంతనుబొందఁగనేలభూవరా? ౭౭

శాంతనవా! భారద్వాజా! గౌతమా! విదురా! మీరెల్లరు విన ధర్మజుఁడు చెప్పుమనిన వాక్యములు వినుఁడు.

ఉ॥ మీరునుమీరుగూడి యిది ♦ మేలగుకార్యముచేయుమన్నచో
మారుపచింపకుండఁగను ♦ మాశిరసావహింతుమయ్య వె
య్యారులుచెప్పనేమిటికి? ♦ నంతయుమీపయిఁబెట్టినాఁడ నీ
భారము నేను బున్నియము, ♦ పాపము, మీరలెయుండిరంతకుఁ"

ధృత—కృష్ణా సరే యిందు నీయభిప్రాయమేమి ?

కృష్ణ— మామా! నాయభిప్రాయమా ! చెప్పుచుంటిని. వినుము.

ఉ॥ మోరకులైననీసుతుల ♦ పోకలుపోవకనీవుకూడ, మీ
వారగుపాండవేయులకు ♦ భాగముపంచియొసంగిరాజవై
పేరుప్రతిష్ఠనిల్పుకొను ♦ పెద్దవుగావున, లేదయేని నీ
కౌరవవంశసంక్షయము ♦ గల్గును, గల్గుదుర్యశంబొగిన్. ౭౮

నీతమ్మునియందుఁగల ప్రేమచేనైనఁ దుటువలగు నీతనయులమాటల వినక తమ్మునిబిడ్డలకొక దారిం జూపుము.

కర్ణ—(దిగ్గునలేచి)

ఉ॥ అర్ధముచెప్పుచుంటివని ♦ యాగ్రహమూనకువాసుదేవ! పైఁ
బెట్టెదిసంధికార్యము, సిబాసనిపించుముసంధిచేసి, మా
అర్ధనమాచ్చరించుచును ♦ రూహలఁబెంచకు మెత్తమెత్తఁగా
బిడ్డలనష్టమేస్తుకొని ♦ నెళ్లువదాఁటుపుమాటలాడుచున్. ౭౯

ఉ॥ నాట్యముచేయుటో, పసుల ♦ సంగనిమేపుటొ, కాకవల్లవీ
కోట్యధరంబులానుటను ♦ గొంటివో, మాధవ! కాదు, కాదు. కా

సత్యములేనిమాటలను ♦ బల్కినిజంబుగసంధిచేయుటా
త్కృత్యముకానిసంధిచెడఁ ♦ గామము దూరుటరాచపాడియే ?

కృష్ణు—అతిరథకుమారా ! నిజమువల్కిన దూరుటయెట్లగు ? తమ తండ్రిభాగము కోర నీయననుట మోరకుఁదనముకాదా ?

కర్ణు—తండ్రిభాగమను మిషను నర్ధరాజ్యంబుఁ గోరిన నిచ్చువారె వరు ? అయినను క్షత్రియసూనులగువారు యాచ్ఞావృత్తికి నెట్టు లొడంబడిరి ? మఱచితి, మఱచితి.

గీ॥ పట్టెఁడన్నంబుకొఱకునై ♦ పరువువిడచి
బ్రతుకుచుండెను గొంతిమా ♦ పంచనుండి
యాంపుచేనిలో మేయుచు ♦ న్నంతదూడ
లెట్టుగట్టునమేయునో ? ♦ కృష్ణ ! చెప్పుము. ౧౨

భీష్మ—ఛీఛీ కర్ణా ! కులముకొలఁది బుద్ధియనుట నీయెడఫలితార్థమగు చున్నది. కుంతి మీపంచనుండి బ్రతుకుచుండెనా ? ఒడలెఱుం గక మిడిసిపడుచు వాసుదేవుఁడు సెప్పందలచినది ముగియకుండ గనే మధ్య నీయనవసరప్రసంగ మేలచేసెదవు ? నోటికివచ్చినట్లెల్ల ప్రేలెదవు ?

గాంధా—నాయనా ! యంగరాజా ! నీవుకొంచముసేపు శాంతించ వోయి. గోపాలదేవునియుపన్యాసము కొనముట్టినతరువాత చెప్ప వలసిన సంగతులుండినఁ జెప్పవచ్చునులె,

ధృత—కృష్ణా! కర్ణుని యాలాపంబులచేఁ గినియక పాండవులింకేమి చెప్పిరో సెలవిమ్ము.

కృష్ణు—"గీ॥ పైతృకంబైనపుడమిసాఁ ♦ బాలొసంగఁ
గొడుకులొడఁబడరేనిదా ♦ నుడుపఁడేని
బాలుఁగోరము మాగ్రామ ♦ వాసములకుఁ
జాలు నైదూళ్లనైననో ♦ సంగు" మనిరి. ౧౩

గాంధా—కుమారా! సుయోధనా! పాండవులయభిప్రాయంబు లెట్టుండెనోచూడుము. వారికైదూళ్ళిచ్చినఁ జాలునఁట. ఏల చెడె దవు? పద్మనాభుని యోజనవిని మీతండ్రిచెప్పినట్లు వారికోర్కెలనొసంగి సంధిసమకూర్చుట నీకును నీవారికిని బరమ లాభము.

కర్ణు—అమ్మా! సుబల భూపాలకతనయా!

శా॥ ఇల్లా? వాకిలియా? దరిద్రులకు నెం ♦ తేవచ్చినంజాలదే?
యూళ్ళైదింటినొసంగుఁడంచునొకమా ♦ యోపాయముంబన్ని పెం
పెల్లంబోవఁగ సంధియంచు మముఁదా ♦ మీరీతి యాచింతురే!
కల్లల్ గాక నిజమ్ముగాఁ దమకు భా ♦ గంబున్న నిట్లందురే?

భీష్మ—రాధేయా! నీకేమి వెఱ్ఱి? పోరులేనిచోటఁ బోరుఁదెచ్చి పెట్టుచుంటివే. మొదటనుండియు నీవిట్టియడ్డదిడ్డంబులే చెప్పుచుంటివి. ఇఁక నిట్టిమాటలువిన్న శమింపఁజాల.

కర్ణు—తాతా! శమింపక చేయునదేమొ చూచెదను. మాధవా యింకేమయినఁ జెప్పవలసినచోఁ గొనముట్టఁజెప్పుము.

కృష్ణు—కర్ణా! చెప్పవలసినదంతయు నిదివఱకే చెప్పితిని. సుయోధనా! రాజ్యమెల్ల నీయధీనమైయుండుటం జేసి నీతోఁగొన్ని సంగతులు చెప్పఁదలంచితిని.

ఉ॥ తాతకలండు, మీగురువు ♦ ధర్మవిధిజ్ఞుఁడు, ద్రోణుఁడుం, బి
ఖ్యాతచరిత్రుఁడౌ కృపుఁడు ♦ గల్గెనువీరిఁ దిరస్కరించి ప్ర
ఖ్యాతపథమ్మునన్నడవఁ ♦ గల్గుదువే? యడుగంటిపోవునీ
నీతియు నీదుపౌరుషము ♦ నెట్టననీచులనాశ్రయించినన్. ౮౫

సుయో—మహాత్మా! నీసదయహృదయమును మెచ్చికొంటిని గాని

గీ॥ నీచులో, కాకమఱియెట్టి ♦ నీతిపరులో
నాదుశ్రేయమ్ముగోరుచు ♦ న్నారుకాని

పాండవేయుల సేవలె ♦ కైసిమాలి
యున్నికూటములు గుడిపింప ♦ రయ్యనన్ను ౨౬.

కృష్ణ—ఓయీ ! వృథానల్పజల్ప కల్పితాటోప ! దుర్యోధనభూప

గీ॥ ధర్మసూనునాజ్ఞఁ ♦ దవిలిగట్టంబడి
యురిసిలోనఁగుందు ♦ చున్నయట్టి
భీమమత్తగజము ♦ విడివడ్డచో నెవ్వ
రడ్డుపడెడువార ♦ లవనిలోన ? ౨౭

కర్ణ—కృష్ణా ! యేమంటివి ? ఎవ్వరడ్డుపడెడువారా ?

శా॥ అస్మద్ఘోరచలచ్ఛరాసనవిము ♦ క్తామోఘశస్త్రాళిచేఁ
గస్మాలంబయియుద్ధరంగమునన ♦ కంపంబుగల్పింపఁగా
సస్మేరంబుగభీమముఖ్యులను దో ♦ శ్చాతుర్యముంజూపుచున్
భస్మీభూతులఁజేతునెల్లరునువి ♦ భ్రాంతాత్ములైమూర్ఛిలన్. ౨౮

కృష్ణ—ఓయి యతిరథకుమారా ! ఎవరిసంగతి నెవ్వరెఱుంగరు?

చ॥ శమనతనూజుదాంతియును ♦ శాంతియు నెవ్వరెఱుంగకుండిరో
క్రమమునుదప్పఁడెన్నఁడును ♦ గట్టిగఁగోపమురాదు వచ్చినన్
శమమునుబొందఁబోదురిపు ♦ జాలమురూపఱకుండనట్టియా
విమతకురంగసింహమును ♦ బిల్వఁగవచ్చునె? యుద్ధభూమికిన్. ౨౯

కర్ణ—శాంబరీప్రముఖ విద్యావిమోహితసమస్తరాజపరిశస్తా! గోపికా కుచాగ్ర నిరంతర విన్యస్తహస్తా? సంధింపవచ్చినవాఁడ వట్లేల వందిచందమున వారికథలనే కొండాడుదువు? మేమెఱుంగని పాండవులా? వారిపరాక్రమోపన్యాసములచే భయపడుదుమనుకొంటివా?

కృష్ణ—వారి నెఱుఁగ కేమి? వారినారసముల చుఱుకుందనముకూడ నెఱుఁగుదువు.

మ॥ జగదారాధ్యుఁడు, నందనందనుఁడు, తా ♦ సంధిన్ బొనర్పం దలం
చి గదా యీ యెడ కేగుదెంచె ! నదినీ ♦ చిత్తంబునం దెంచ కి
ట్టిగతిన్ నోటికివచ్చి నట్లఱచి క్రే ♦ డింపంగ యోజింతువే?
నగరే లోకులు? పొందుసేయకితనిన్ ♦ గాదంచుఁ బంపించినన్ ౯౦.

కర్ణు—గురుపుత్రా! వచ్చినకార్యమొకటి చేసెడుపని మఱియొకటి యగుటచే నీయనవసర ప్రసంగమేల యంటినిగాని వేఱుకాదు.

కృష్ణు—అచార్యనందనా! యేలమంచలించెదవు, తనకుంగల వాచాలత్వముం జూపనిమ్ము. రారాజునమ్మిన ప్రభువిశ్వాసముగల్గిన బంటు గదా.

కర్ణు—కృష్ణా! యధికప్రసంగముచేయక వచ్చినకార్యముంగూర్చి ముచ్చటించుము.

కృష్ణు—మామా! సోమవంశాబ్ధిసోమ.

సీ॥ గంగలోనిద్రింపఁ ♦ గట్టివైచుటొకండు
పెనుబాములఁగఱపిం ♦ చినది రెండు
విషకలితాన్నంబుఁ ♦ బెట్టించినది మూఁడు
మునువారణాశికం ♦ పినదినాల్గు
జతుగేహదహనదు ♦ ష్టస్వభావం బైదు
మాయాదురోదరో ♦ పాయమాఱు
కొలువులోనికిరజ ♦ స్వలను దెచ్చుట యేడు
చీరలనంతనూ ♦ డ్చినదెనిమిది
రాజ్యహరణమ్ము తొమ్మిద ♦ రణ్యవాస
ముఖనిఖిలకష్టములుపది ♦ భూవరేంద్ర!
యిన్నికష్టంబులనుసహిం ♦ యించిసంధిఁ
గోరుచున్నారు పాండవుల్ ♦ కొట్టకొనకు.

మఱియును.

చ॥ కొడుకులమీఁదిప్రేమమునఁ ♦ గూళయితండనిపించుకోకు నీ
యెడఁగడుభక్తితోఁడఁజరి ♦ యింతురుపాండవు లెప్పుడేరికే
చిడిముడిపాటుమూఁడునొకో ♦ చెప్పెడివారలఁజూడఁబోవమీ
చెడుగులమాటలస్వినక ♦ శీఘ్రమెవారలఁజేరదీయుమా. ౯౨
కర్ణ—గోవర్ధనగిరిధరా! రాజనీతిధురంధరా!

ఉ॥ వ్యాసునిధర్మసంశయముఁ ♦ బాపఁగఁజాలినకుంభజన్మగం
గాసుతముఖ్యులీసభను ♦ గల్గఁగవారలముందెయీాయుప
న్యాసములిచ్చినీతెలివి ♦నంతయుఁజూపితివింక మమ్మలా
గాసిలఁజేయనేమిటికిఁ ♦ గమ్మరవీథినిసూదులమ్ముచుకా. ౯౩

భీష్మ—రాధేయా! వాక్పారుష్యము సప్తవ్యసనములలో నొకటి
యని పెద్దలచే వినియుండలేదా? అస్మదాదులకెల్లఁ బూజనీయుం
డగు గోపాలదేవు నేలతిరస్కరించి మాటాడుదువు?

ద్రోణు—వైచిత్రవీర్య సార్వభౌమా!

గీ॥ పరులరాజ్యంబునకునాస ♦ పడుటమంచి
పనియె? యందుఁదమ్మునిబిడ్డ ♦ లనుచుఁదెలిసి
ద్రోహబుద్ధిని విడనాడి ♦ దొరలఁగూడి
పాండవేయులఁబిలిపించి ♦ పాలొసంగు. ౯౪

భీష్మ—కుమారా! ఆంబికేయా!

గీ॥ మనకువారలకును ♦ మధువైరి పూజ్యుఁడౌ
యతఁడుచెప్పినట్లు ♦ లాచరింపు
పోరులేనికూడు ♦ బొక్కఁడేచాలును
వారిసగముపాలు ♦ వారికిమ్ము. ౯౫

ధృత—(జనాంతికముగా) తంత్రీ! విద్వేషగర్వాంధ కారగ్రస్తాదిత్యా!

ఉ॥ అందఱునీవలెకా జనకు ♦ నాజ్ఞనుదాటరటంచునెంచితే
మందు సుయోధనుండొరుల ♦ యాజ్ఞనుగీఁటునఁబుచ్చకున్నె నీ

ముందటచెప్పిచూచెదను ♦ మూర్ఖుఁడతండువిసంగఁబోఁడునా
యందొకదోసమేనిఁగల ♦ దంచువచింతువె? నీవెఱుంగవే?

కర్ణ— (ముందుకువచ్చి) నరేంద్రచంద్రమా!

గీ॥ ఇతరులువచించుమాటల ♦ నెల్లనమ్మి
కొడుకుఁజీవాట్లుపెట్టఁగాఁ ♦ గడఁగితయ్య
కొండెములనెందునమ్ముట ♦ కూడదయ్య
ధర్మవిదుఁడవౌమీవంటి ♦ ధాత్రిపునకు. ౯౭

మఱియు నాబాల్య మహేంద్రజాలియైన కృష్ణుని యుపన్యాసంబులువిని సుయోధనచక్రవర్తిపై లోపముల నారోపింతురా? కృష్ణా! పాండవధార్తరాష్ట్ర భేదములకుఁ గారణములు సుయోధనుని చెయ్దములా? మదోన్మత్తుండయిన భీముని దుండగములు కావేమి.

చ॥ బలముగలాఁడనంచొరులఁ ♦ బైకొనిపోరికిఁగాలుద్రవ్వుచా
టలఁ జలపట్టితిట్టుచుఁద ♦ డంబడబాలురఱాలరువ్వుచుం
దెలియనిమోటమొద్దువలె ♦ దిట్టతనానఁజరింపుచుఁగ్రమముఁ
సిలుగులఁబెట్టినట్టిరణ ♦ శీలునిభీమునిఁబోవనిత్తుమే? ౯౮

కృపు—ఓయి రాధేయా! పోరగుల్కొల్పఁ జేయుచుంటివి.

ఉ॥ చిన్నతనాననెవ్వరేది ♦ సేయరు? చేసినయంతమాత్రనా
యన్నియకార్యముల్ మొరకు ♦ లైపొనరించిరటంచునెంతురే?
వన్నెయుసన్నగిల్లనిటు ♦ వంటికుయుక్తులఁబన్నిసంధికీ
కొన్నసురాజునీవు చెడఁ ♦ గొట్టఁదలంచుట మిత్రధర్మమే. ౯౯

సుయో—శైశవాచార్యా! శారద్వతా!

ఉ॥ ఈసభఁగల్గువార లొక ♦ డేగతి నాచెలికానిమీఁద నే
దోసడిమోప జూతురది ♦ దోసము పున్నెము నేనెఱుంగఁడా

నీసకలమ్ముత్రవ్వి తల ♦ కెత్తుకొనంగఁ దలంచనే ? వృథా
యాసముఁ దెచ్చిపెట్టుకొనె ♦ నందఱిలోఁగలరహాపుపుల్కుచున్.

కర్ణ—మిత్రమా! నీవూరకుండుము. ఆచార్యా యేమంటివి? తెలియక
చిన్నతనముచేఁ జేసియుండవచ్చుననియా !

ఉ॥ నిమ్మకు నీరమెత్తినటు ♦ నిన్వెనువెట్టులు ? కచ్చెవుట్టు పూ
ర్వమ్మఖిలమ్మెఱింగిపర ♦ పక్షముబూనఁగలేదె యన్నతోఁ
దమ్ములతోడఁగూడి పలు ♦ దారులనాడెడువేళ భీముఁ డు
గ్రమ్ముగ వీరిఁబట్టుకొని ♦ కష్టముపెట్టఁడె యొక్కపెట్టునన్. ౧౦౧
ఇదికేవలము నైసర్గిక బాల్యచాపల్యముచేత నైన ధర్మజాదులజోలి
కొకప్పుడైన నేలపోవఁడు ?

ద్రోణు—ఎందుకందువా ?

ఉ॥ సూతకులోద్భవుండయిన ♦ చోనిపుడీవు వచించినట్టుగా
నాతఁడు చేయకున్నె ? యిదియానిదిగాదని యెంచకుండఁగాఁ
బూతకులమ్మునందతఁడు ♦ పుట్టుటరట్టడిసేత కెట్లుగాఁ
జేతముసమ్మతించును వి ♦ శేషమనీషవిభాసియాటచే. ౧౦౨

కర్ణ—ఆచార్యా ! గుణంబులు కులానుసరణంబులా ? నిండు పేరోల
గంబున నోటికివచ్చినట్లేల ప్రేలెదవు ?

అశ్వ—ఓరీ రాధాగర్భ భారభూతా ! గురుశాపదగ్ధ కోదండపాండి
త్యా! తిరస్కృతాచార్యా! యేమని ప్రేలితివి? రారాజుంజూచి
యింతవఱకు సహించితి. ఇదిగో చచ్చితివి (అని ఖడ్గమును సా
రించి మీఁదికిదుముకును. కృపుఁడు పట్టుకొనును.)

సుయో—ద్రోణాయనీ ! నన్నుఁజూచి యింతవఱకు శాంతించితినం
టివి. ఇప్పుడుకూడ నన్నుఁజూచియే శాంతింపుము. మిత్రమా
యంగరాజా ! శాంతింపుము. మనలోమనమే యిట్లు కలహించు

చున్నఁ బాండవుల జయించు టెట్లు ? మనమందఱ మేకకార్యార్థులముకదా !

ధృత—ఏమి యీకలకలము, నాయనా! యశ్వత్థామ ! కర్ణుఁడెప్పుడు దురుసువాఁడేకదా ! యాతనిమాటలకుం గోపమునందక సంధివిషయమైవచ్చిన మాధవు నవలకంపు నుపాయమూలోచింపుము.

అశ్వ—నాచేతనేమగు ? అదుగో కర్ణుఁడు గలఁడు.

కర్ణ—అయిన నాచేతనే కావలయును. (కృష్ణునికై తిరిగి) కృష్ణా ! యేమంటివి. దోషములన్నియు మా సుయోధనసార్వభౌముని వనియేనా !

సీ॥ చల్లుపోరాటకై ♦ వెల్లువలోదింపి
పుక్కిలింతలనీట ♦ ముంచిరెవరు?
పండ్లకై చెట్లెక్కఁ ♦ బంచిరాబిడ్డల
తోఁదలక్రిందుగాఁ ♦ ద్రోసిరెవరు?
సయ్యాటలన్నియుఁ ♦ గయ్యాటములుచేసి
వీరి వెన్నెముకను ♦ విఱిచిరెవరు ?
నిద్రించుతఱి వీరి ♦ నెట్టన పొత్తముల్
గట్టినట్టుగఁద్రాటఁ ♦ గట్టిరెవరు ?
కౌరవుల పాండవుల ద్వేష ♦ కారణమ్ము
వాయుపుత్రుండుగాక యె ♦ వ్వాఁడొ సెపుమ
యష్టకష్టమ్ములనుబొంది ♦ నంతకాదె
యేము పార్థులతోఁగల ♦ హించుటెల్ల. ౧౮

విదు—నిరంతరదానధర్మసంపాదితయశఃపరిపూర్ణా ! కర్ణా ! వెనుకటిగాథలఁ ద్రవ్వనేల ? సంధివిషయమై కొంచెమాలోచింపుము.

గీ॥ తమకురాజ్యాధికారమెం ♦ తవఱకున్న
దో తెలియఁజేయుమంచుఁగుం ♦ తీతనూజుఁ

డాఁపెఁగా కబురదిని రూ ♦ పింపవలయు
నింపుకొల్వున మీరెల్ల ♦ రుండియిపుడు. ౧౦౪

కాన నామాటవిని ధర్మజాదులకు నర్ధరాజ్యంబు నిచ్చుటో యైదూళ్ళనిచ్చుటో, తుదకు భాగమే లేదనుటో యేదియో యొక సంగతి కృష్ణునకుఁ జెప్పియంపుఁడు.

కర్ణు—మిత్రమా! దుర్యోధన చక్రవర్తీ.

చ॥ హితమునుజెప్పువానివలె ♦ నిచ్చటనుండి రహస్యసంగతుల్
జతనముతోడఁ బాండవుల ♦ సఖ్యముసౌఖ్యముఁగోరి తెల్పుచున్
గితవమనస్కుఁడయ్యెనికఁ ♦ గీడుజనింపక యుండనేర్చునే?
మతికిరమైనయీవిదురు ♦ మాయ నెఱుంగ నశక్యమేరికిన్. ౧౦౫

విదు—కర్ణా! యగునగు. నీచెప్పినదంతయునిజమే (ఏకసక్కెముగా) మనయిద్దరకు భేదముమాత్రమేమున్నది. నీవనుకూలుండవై శత్రుత్వంబు నెఱపుచుంటివి. నేను శత్రురూపంబుననుండి యాను కూల్యము నెఱపుచుంటిని.

కర్ణు—నిజమే! నీవు రారాజునకుఁజేసిన మేళ్ళన్నియని చెప్పఁదరమా! నీవాక్సహాయమే లేనిచోఁ గౌరవులకీదశ వాటిల్లక యుండెడిదే?

ఉ॥ హత్తినబాళిఁజన్నతన ♦ మాదిగఁబెంచెను నాంబికేయుఁడీ
వెత్తునకెత్తువేయుచును ♦ నెప్పటికప్పుడె యింటిగుట్టు యా
పత్తును బాండవేయులకుఁ ♦ బంపుచునుంటివి నీ! కృతఘ్నులన్
గుత్తుకబిగ్గఁబట్టి తెగ ♦ గోసినఁబాపము గల్గఁబోవునే? ౧౦౬

విదు—కర్ణా! ఎందులకీయవ్యక్తప్రసంగము నేను కృతఘ్నుఁడనో కృతజ్ఞుండనో ద్రోణ భీష్ములెఱుంగుదురు. దుర్యోధనుని యభ్యుదయముగోరి సంధియుచితమని చెప్పుచుంటినిగాని నాశమ్ముకోరి కాదు. యుద్ధమందు జయముభయపక్షములకురాదుకదా! పోనీ!

చ॥ తెగియని సేయ గెల్వుమన ♦ దేయనుకొందము గెల్వ గల్గినన్
బగతురచేతఁ గొందఱయి ♦ సమానవారలు గూలకుందురే?
సుగమెటు సంభవించును వ ♦ సుంధరనాథుని కేమ్ర్వబొబ్బలి
మ్మనగఁ దనచుట్టుగల్లనది ♦ మూర్ఖవుఁ జెద్దియుముగా చెసూర్యజా

సుయో—(పరిహాసముగ) పినతండ్రిగారు

గీ॥ అయిదు వేదంబులందున ♦ నారితేరి
నట్టి ముల్లోక పూజితు ♦ లైనద్రోణ
భీష్మశారద్వతాదులు ♦ పెక్కురుండఁ
జటిలిపడి నీతివాక్యముల్ ♦ చెప్పనేల. ౧౦౮

విదు—కౌరవేంద్రా! యుక్తాయుక్తంబులు తెలియనివారిలో నీవగ్రగణ్యుఁడవు. నీయిష్టమువచ్చినట్టు సంచరింపుము, కార్యఖడ్గములకుఁ గర్ణుండునిల్వ నీకేమికొదవ?

కృష్ణ—మామా? యంబికాపుత్రా! పాండవేయుల కోర్కెలన్నెల్ల నొసఁగుటో మెసఁగుటో తెల్పి సెలవిచ్చినఁ బనివినియెద.

కర్ణ—కృష్ణా!

శా॥ మాభూమీశ్వసుంప లేఁడె యిపుడున్ ♦ మర్యాద దక్కించుకో
నాభాగంబటు పెట్టిమీరుమఱియున్ ♦ మాట్లాడఁ దన్నట్టిచో
నేభాతిన్ వచియించుధర్మసుతుఁ డిం ♦ తేకాదొకో యెంచ భా
త్రీభాగంబును బొందఁ బాండవులరీ ♦ తిన్ హక్కు లేకుండెనో?

సుయో—బావా! వసుదేవనందనా! తెల్పుటకేమున్నది.

మ॥ కురురాజ్యంబుసకుంబృథాసుతులకుం ♦ గొంపోఁ తిహక్కు లఁశినన్
సరిసీమాంబర యేమిచేసినను బా ♦ సకాసేతుశీతాచలాం
తరభూమీవలయమ్ము మామకభుజా ♦ దండైక నిర్వ్యాజ సు
స్థిరభావంబును బొందె నొక్కకొకకిం ♦ చిత్తేని బంచిత్తునే ౧౦౯

కర్ణ—సెబ్బరీ! నామెచ్చు వచ్చు తెఱంగున నుడివితివి.

చం॥ పొరిఁబొరినిన్నుఁ దాకఁగన్ ♦ మూర్తులువచ్చినవోర్తుఁబోరులన్
గణకులు నిండసత్రములు ♦ గాటముగా మొయి గాఢనేయఁగన్
వరకులఁబెట్టుదున్ దలలు ♦ ప్రాలఁగఁగొట్టుదు నెట్టుదున్ ధరా
వరకులనగ్ర పాండవుల ♦ వల్లభయంబును బొందనేటికిన్? ౧౧౦

భీష్మ—అగును. నీచేఁ గానికార్యమొక్కటైనఁ గలదా! పరాక్రమనిధివి కదా!

కర్ణ—ఎవరిపరాక్రమ మెన్న రెఱుంగరు?

భీష్మ— నాపరాక్రమము నీవెఱుఁగకపోదు నీగురుఁడైన జామదగ్ని కూడ నెఱుంగును.

కర్ణ—ఒక్క జామదగ్నియేనా? దిక్కుమాలిన యంబకూడ నెఱుంగును.

ద్రోణ—కర్ణా! పూజ్యుల నేలతిరస్కరించి మాటాడుదువు?

కర్ణ—ఉన్నమాటయన్నఁ దనకింతయుడుకేల?

ధృత—కుమారా! అంగరాజా?

సీ॥ పౌండ్రవైదేహాది ♦ వసుమతీశులఁ గెల్చి
యరిగాపులను జేసి ♦ తవనిపతికి
బాహుయుద్ధంబునఁ ♦ బ్రిబలుమాగధుఁ బట్టి
నెట్టితిచూపరుల్ ♦ నిన్నుఁ బొగడ
స్వారాట్టునకును గ ♦ వచకుండలములిచ్చి
యతనిచేఁ బొందితి ♦ వతులశక్తి
కవ్వడిపైఁ గల్గు కసి ♦ దీర్చుకొననున్న
ఫణికుమారుని జేరఁ ♦ బట్టితీవు
గీ॥ రాజరాజు బహిఃప్రాణ ♦ మైజగాన
నొప్పుచుండెడి నీవిప్డు ♦ పుల్లకుట్టు

పల్కులనుబల్కి చెడఁగొట్ట ♦ వలదుసంధి
యెట్టులైనను బొసగింప ♦ నెంచుమయ్య. ౧౧౧

సుయో—జనకా! నేనిష్టపడకున్న సంగరాజేమిచేయఁగలఁడు?

ఉ॥ చచ్చినఁ జచ్చియుద్ధమున ♦ స్వర్గమునందెదఁగాని ధారుణీ
భృచ్ఛ్రయమెల్లనవ్వఁజల ♦ మేదిసగమ్ము ధరాతలమ్మునే
నిచ్చెదనే? పృథాసుతుల ♦ కిమ్మని మీరలు సెప్పినంతనే
కచ్చియ మానుమంచు నిటఁ ♦ గంజదళాక్షుఁడు వచ్చినంతనే.

ధృత—నాయనా ! సుయోధనా !

ఉ॥ భారతఖండమందు సగ ♦ భాగముచాలక యున్నెనీకు నీ
వారికిఁ దక్కసా వొసఁగు ♦ పాండునిసంతతి కింతమాత్రినే
కౌరవరాజ్యలక్ష్మికి న♦ఖండయశంబుడుగంట దయ్యయో
వారునుమీరు తోడ్పడిన ♦ వారనుజత్తురు పోరుగల్గినన్. ౧౧౩

సుయో—తండ్రీ ! క్షత్రియజాతులముకామా ? చచ్చెదరన్న మాత్ర
మున నే భయపడి పంచియిత్తుననుకొంటివా ?

ధృత—తండ్రీ ! యట్లుకాదు.

గీ॥ అన్నదమ్ముల బిడ్డల ♦ న్యాయముగను
బంచికొనలేకచచ్చిరి ♦ పిత్రధనభూమి
నన్నసడికి నెవ్వారు పా ♦ లౌదురయ్య ?
యింటికిని బెద్దవాఁడనౌ ♦ యేనుగల్ల. ౧౧౪

కాన దుర్యశః పంకమున బ్రుంగుచువడకుండ నన్నుద్ధరింపు.

సుయో—తండ్రీ పలుమాటలేల ! త్రికరణశుద్ధిగాఁ జెప్పఁబోవుపల్కు
లాలింపుము.

మ॥ తరితీపొందక చెప్పుచుంటివినుఁడీ ♦ ధాత్రీశ్వరా మీరలున్
గరుణావేశముచేతఁ బాల్పొసఁగుము ♦ న్నన్ మాధవుండల్గినన్

వెలఁపుం జెందను బొండవేయులకు నీ ♦ పృథ్వీతలంబందు భూ
వర! నేనియను వాడిసూదిమొనమో ♦ పంగల్గునం తేనియున్.
సందియమేలా ! బ్రతికినంతవఱకు రారాజనిపించుకొనియే బ్రతికె
దను.

ధృత—కుమారా ! ఇదినీకు శ్రేయస్కరము కాదు. ఇంతఖండితో
త్తరము నొసంగకు.

గీ॥ భీముభుజబలమన్న చో ♦ భీతిపుట్టు
నరుని దివ్యాస్త్రమహిమన్న ♦ వెఱపుగల్గు
సాత్యకిఁ దలంచినంతనే ♦ జంకువొడము
మీరు వారును గలియుట ♦ మేలుతనయ. ౧౧౬

సుయో—జనకా ! యెల్లప్పుడు వారల వందించుటయు మమునిందిం
చుటయుఁ గాని మనయోధులమాట తలపెట్టవు. భీష్మగురుకృ
పాశ్వత్థామకర్ణాద్యతిరథులు లోకంబుల నొక్కపెట్ట నుక్కడగిం
పన చాలుదురు. మఱియు గదాయుద్ధంబున ముల్లోకములయం
దునాకుఁ బ్రతివీరుఁడు గానంబడఁడు. సర్వభూతముల స్తంభింపఁజేయు
నేర్పుగలదు. జలములస్తంభింపఁజేసి వానిపైసైన్యంబుల నడపిం
తు. సర్వదేవతలు మదీయమంత్రాధీనులై నాకు వశులయి మె
లంగుచుంద్రు. ఇందొక్కటియైనఁ గౌంతేయులకుంగల్గునే ? మీ
రింకఁబ్రసంగింపఁ దలంచినచో నిచటనుండ. నేనెల్లవిధములఁ
బగరఁబొడుతును, గెలుతును గాని పాలొసంగ. (అనిదిగ్గన
లేచి పోవును కర్ణుఁడునిష్క్రమించును)

ధృత—కృష్ణా ! ఆపద్బంధూ! నన్నేమిచేయుమందువు? చెప్పఁగల
దంతయుఁజెప్పితిని. ఆమూర్ఖుఁడు వినకపోయె.

(తెర లోఁ)

గీ॥ మొక్కలుండైన సుయోధన ♦ భూవరుండు
రవితనయ దుస్ససేన దు ♦ ర్మంత్రమునను

గృష్ణు సర్వలోకైక వ ♦ రిష్ణుజిష్ణు
బలిమిమ్రొబట్టి బంధింపఁ ♦ గలఁచుచుండె. ౧౧౭

ధృత—ఓరీ పాపీ! జగత్త్రయీనివేశుండగు హృషీకేశుని యెడల నెట్టియకృత్యము చేయనెంచితివి? నీకు వినాశకాలము సమీపించినది.

గాంధా—అయ్యో! అయ్యో! కుమారా నీకుఁగాలమాసన్నమయినది కాఁబోలు. ఇందెవ్వరి మాటవినక యింటికివచ్చిన చుట్టమును గట్టివేయ దలంచితివఁటరా?

కృష్ణు—రాజదంపతులారా! మీకొడుకుచేష్టలవల్ల నాకేమియుభయము లేదు. పాండవవాహినింగలుగు జోదులెల్లగు నాయందిమిడి యుండుటంజేసి వారినెల్లనోర్వఁగలవాఁడే నన్నుబంధింప శక్తుండు. కాని

గీ॥ సంధిసల్పంగఁ దనకు ని ♦ ష్టంబయున్న
సల్పవచ్చును లేనిచో ♦ సమరమునకు
నడవవచ్చునుగాని యీ ♦ నడుమనిట్టి
చేతలను జేయవచ్చునే ♦ సిగ్గుమాలి? ౧౧౮

పోయినది పోనిమ్ము. ఇకనైన నాహితోపదేశమును నాలించి మన భారతీయులెల్లరకు మహోపకారముఁ జేయుఁడు.

సీ॥ కొడుకు కొమ్మలతోడఁ ♦ గొమరారు రాచవా
రలయిండ్ల నేడ్పు బొ ♦ బ్బలు సెలంగ
ధనధాన్యములతోడ ♦ ననయంబు తులఁదూఁగు
ధారుణీచక్ర మె ♦ డారిగాఁగ
సకలసామ్రాజ్య ని ♦ స్తంద్రవక్షాహస్తినా
పట్టణ రాజంబు ♦ పాడువడఁగఁ
గమనీయతరమైన ♦ ఘనకురు క్షేత్రంబు
బూడిదరాసులతోన ♦ బ్రుంగుచుండ

గీ॥ నేల రణమును గొని తెచ్చి ♦ నేలపాడు
చేసి దుర్భర దుష్కీర్తి ♦ చెందెదయ్య?
కొడుకుగాఁడంచు వీనిని ♦ మడియఁజేసి
ప్రజలనందఱ బ్రోవుము ♦ పార్థివేంద్ర   ౧౧౯

ధృత—అల్లుఁడా వాసుదేవ! నీవుచెప్పినచొప్పున నడచుట కిష్టపడినను బుత్రమోహంబు నన్నంతపనికిఁ జొరనీకున్నది. కనుక యుద్ధము సంసిద్ధమైనట్టు తోఁచుచున్నది.

గీ॥ ఇరుదెగల వారలకుబంధు ♦ వీవగానఁ
బక్షపాతంబుఁ బూనక ♦ ప్రధనభూమి
యందునన్ మధ్య వర్తివై ♦ యన్నిపనులు
న్యాయమార్గంబు చెడకుండ ♦ నడపుమయ్య.   ౧౨౦

బలవంతులే విజయులగుదురు.

కృష్ణ—మామా! నీయిష్టానుసారంబుగనే సంచరించెదను. కాఁగల దేదియో కాకపోదుగద, సెలవిచ్చి పంపుము. ధర్మజాదులు నాకై యెదురు చూచుచుందురు. ఇచ్చట సర్వము వారలకు నివేదింప వలయు.

ధృత—న్యాయయుద్ధముమాత్రము జరిగించి యశస్వివికమ్ము.

కృష్ణ—సెలవుతీసికొని యుపప్లావ్యంబునకుఁ బనివినియెద.

భీష్మ—(జనాంతికముగా) ఆశ్రితపక్షపాత! యదునందనా! జనార్దనా!

ఉ॥ ఉత్తమభక్తిశైశవము ♦ నుండియు దిక్కనిరీవె రాజ్యసం
పత్తికి "సీటముంచినను ♦ బాలను ముంచిన నీదెభార" మా
పత్తులఁబాఱఁదోలి బుధ ♦ వర్గము సంతస మొందుచుండ మే
నత్తకుమారులన్ రణము ♦ నందెటుబ్రోచెదవో! జగద్గురూ.

మేనల్లుండుకలండు నాబిడ్డలకుం గొదవయేమి యని యెల్లవేళల మురియుచుండు కుంతీమహాదేవి కోర్కెలందీర్పుము.

కృష్ణు—(జనాంతికముగా) తాతా ! లసద్భక్తిసముపేతా ! ఎల్లరకు రణమందే యభిలాషయున్నట్టు కాన్పించుచున్నది. కుంతీమహాదేవియు నింక నొక గడియయైన జోలికూటి కాసింపవద్దని ధర్మజునితో ననుమనియె. కాన సమరము తప్పక సంభవించు.

సంభవించినఁ బాండవులకుఁ బరాజయంబు చేకూఁడుట కలలోని వార్త.

శా॥ కర్మారంభమునన్ ఫలాఫల విధిం ♦ గంబెట్టుప్రాప్తించినన్
దుర్మార్గాంచిత వక్రవర్తనులకెం ♦ దున్ గీడు చేకూడు ప్రా
న్నైర్మల్యంబు గలట్టివారికిఁ దుదిన్ ♦ వాటిల్లు సౌఖ్యోన్నతుల్
“ధర్మోవర్ధతి వర్ధతే” యనెడు స ♦ ద్వాక్యంబులాలింపమే? ౧౨

ఇఁక నేఁ బాండవుల కడకుంజనెద.

భీష్మ—చిత్తము.

(అందఱు నిష్క్రమింతురు.)



కురుక్షేత్రసంగ్రామము.



ద్వితీయాంకము.

రంగము.—యుద్ధభూమి.

[వృద్ధకంచుకి ప్రవేశము,]

వృ, కం—(స్వగతము; నిట్టూర్పు పుచ్చి)

గీ॥ అన్నదమ్ముల సౌహృద ♦ మంతరించె
సంధి చేయక ధృతరాష్ట్ర ♦ చక్రవర్తి
పోరుసల్పంగ నీకొనెఁ ♦ బుడమినీతఁ
డుట్టిగట్టుక యూరేఁగు ♦ చుండునేమొ! ౧.

రాజ్యలోభ మెంతెంత యకార్యములఁ జేయించుచుండును! పాండవులు పాపము పదుమూఁడేడు లడవుల నెడ తెగక యిడుమలఁ గుడిచి కుడిచి కట్టకడ కెట్టులోగట్టెక్కి తమతండ్రిభాగమైన నిండుగఁగోరక పొట్టకుఁ బట్టెఁడన్నంబుకొఱకునై నైదుగురికి నైదూళ్లనడిగిరఁట. రాజరాజెంతచెట్టయోకాని యవికూడనీయక పినతండ్రికి భాగమే లేదన్నాఁడఁట (విచారించి) సత్యవతీవ్యాసుల యుద్దేశము కూడ నిట్టులున్నట్టే పొడకట్టుచున్నది. ధృతరాష్ట్రపాండులు రాజ్యార్హులే యయినచో సత్యవతి మూఁడవసారిఁ దనకోడలిని వ్యాసునికడకు సత్పుత్రునిఁ గోరి యేటికంపును? భారత రాజ్య

మెల్ల నేవిధముగనైననేమి యిపుడు ధృతరాష్ట్ర చక్రవర్తికిం గైవ సమై యుండుటచేం బాండవులు తమ తండ్రి పాలియమని గోరం దగదు. ఇవియన్నియు నాకేల? ప్రస్తుత కార్య మాలోచించు కొన వలె.

గీ॥ పుడమి పతులకే కలవయ్యెం ♦ బొట్టకూడు
పాండురాజున్న సుతులకి ♦ ప్పాట్లు గలవె?
సగము భాగంబు రారాజు ♦ సంగ ననునె?
తండ్రిలేని బిడ్డలగతిం ♦ తటిదె కాదె?

ఎవరు రాజైననేమి? మాపాట్లుమాత్రము మాకుం దప్పవుగదా. నాకడసారికొడుకైన విరథునికి సుయోధన చక్రవర్తి చెప్పంగూడని పనులెల్లంజెప్పి నాకంటికగపడకుండం జేయుచున్నాండు. నాలుగు రోజులనాండెన్నండో వానినిం జూచితిని.

[విరథుని ప్రవేశము.]

అబ్బాయీ! విరథా! నీవంటోయి నాలుగురోజులనుండి బొత్తిగాం గంటి కగపడకుండం దిరుగుచుంటివి. ఎక్కడికేగితివి? ఏమి సమాచారము?

విర—నాయనా! మొన్న కృష్ణయ్యగారు సంధి కుదరదని పోయిన తరువాతం బాండవుల యుద్ధప్రయత్నము లెట్లుండెనో చూచి రమ్మని మనరాజుగారు నన్నంపియున్నారు.

వృ, కం—పాండవులకుం బిచ్చిపట్టినదా యేమి? మనరాజుగారితోనా యుద్ధముచేయుట? వారికి బలంగమెక్కడిది?

విర—సరి, సరి; వారికిమాత్రము చుట్టపక్కాలు లేరనుకొంటివా? బందుగులు లేరనుకొంటివా? వారికిప్పటి కేడక్షౌహిణులు కూడినవి.

వృ, కం—ఓహో! యేడక్షౌహిణుల బలమెక్కడిది?

విర—విరాట ద్రుపదులు, సాత్యకి చేకితానులు, సహదేవ ధృష్టకేతు లొక్కొక్క యక్షౌహిణితోఁ బాండవులంజేరి కలనికిఁ గాల్ద్రివ్వుచున్నారు.

వృ, కం—కావలసినవా రందఱొక్కచోటికే చేరినారు కాని, పాండవుల మేనమామయైన శల్యునిమాట చెప్పవైతివేమి ?

విర—ఆసంగతి మీకుఁ దెలియదా? శల్యుండు మనరారాజు పక్ష మవలంబించెను.

వృ, కం—అట్లయిన చో మనరాజుగారికి మంచియండగలిగినది. శల్యుఁడన్న సామాన్యుఁడా ? ఒకప్పుడు గాకపోయిన నొకప్పుడైన గదాయుద్ధంబున భీముని డీకొనఁ గల్గువాఁడితఁడొకఁడే ! మేనల్లుండ్రను విడచుటకుఁ గారణమేమో !

విర—పెక్కండ్రు పెక్కుకారణములఁ జెప్పుచున్నారు కాని నిజమైన కారణము మాత్రమొక్కటి గలదు.

వృ, కం—ఏమికారణము ?

విర—అశ్వహృదయజ్ఞానమున వాసుదేవుని గ్రోణిసేయుదు ననియు సుగుణముల ధర్మజుఁ బురుడింతుననియు నీసునంజేసి యల్లుండ్రఁ దొలంగి శత్రుకోటిలోఁ జేరెను.

వృ, కం— యుద్ధము సిద్ధమయ్యెనా ?

విర—ఇరువాఁగులవారు పుణ్యక్షేత్రంబగు కురుక్షేత్రంబున విడియుచున్నారు.

[విల్లంబులుదాల్చి యొకభటుఁడు ప్రవేశించును.]

భటు—(విరథునిఁజూచి) ఏమోయి ! యింక నీవిక్కడ నేయుంటివా ? యుద్ధము ప్రారంభమగుచున్నది. రావా యేమి ?

విర—యుద్ధభూమినుండియే వచ్చుచుంటివా ?

భటు—అగునగు,

విర—అందు విశేషములేమి ?

భటు—ఏమియున్నవి ? ధర్మరాజుగారి సద్గుణపుంజంబులను నుభయ పక్షములవారు పేర్కొనుచున్నారు.

విర—క్రొత్తగా నిపుడేమి జరిగినది?

భటు—ఉభయపక్షములవారు పోరికిఁ గాల్ద్రివ్వుచు రణక్షేత్రమునం దెదుర్కొనిన సమయంబున ధర్మజుఁడు తనమైమఱువుఁ దీసి ధనుర్బాణతూణీరములు రథంబునఁ బెట్టి కేలుమోడ్చి కురుసేన దరియం జొచ్చిపోవఁ దొడంగెను. తమ్ములును గృష్ణ సాత్యకులు ధృష్టద్యుమ్న ప్రముఖదండనాయకులు కొంతవఱకు వెంబడించియెందుచేతనోకాని మగిడి తమతమ రథంబులమీఁదికిఁ బోయిరి.

విర—భయంపడి కురురాజు శరణుచొచ్చెనా యేమి ?

భటు—మొదట నేనట్లనుకొంటిఁగాని, యందుకుమాత్రముకాదు.

వృ, కం—మఱియెందుకు ?

భటు—గురువుల తోడను, వృద్ధులతోడను యుద్ధముఁ జేయవలసి వచ్చినందులకుఁ జింతించి వారియాశీర్వాదముతోపాటు సెలవుపొందుటకు నేగినాఁడు.

వృ, కం—పెద్దలసేవ యూరకేపోదు. ఎవరెవరివద్ద సెలవుపొందినాఁడు.

భటు—భీష్మద్రోణకృపశల్య ప్రముఖులగు వృద్ధులయొద్ద.

విర— తెలిసినది. తెలిసినది. అక్కడాగుము, వృద్ధులవద్దనను, తన్నెవరు చావఁగొట్టఁగలరని తోఁచినదో వారియొద్ద ననుము,

ఇతరుల వలలో వేసికొనుటకు మాత్రము ధర్మజునివద్ద నద్భుత శక్తి యొండున్నది. ఉభయులచేఁ బేర్కొనంబడు ధర్మజుని సుగుణ పుంజము లివియేనా?

భటు— ఏమి యట్లనుచుంటివి?

విర— ఎవరనుట కేమున్నది? కురుసైన్యమున నింతకన్న వృద్ధుఁలు లేనేలేరా?

భటు— ఎవరున్నారు! జ్ఞాపకములేదే?

విర—కురు కులంబునకెల్ల వృద్ధుండయిన బాహ్లికుఁ డెందుపోయె? వృద్ధుఁడేకాదు తనకు ముత్తాతకూడ నగును. ఆయన కుమారుఁ డయిన సోమదత్తునిమాట యేమందువో? రణభూమిని లేరుకాఁ బోలు. వారును ద్రోణభీష్ములంత పరాక్రమవంతులైనచోఁ జచ్చినట్లు సెలవడుగునా? లేదా? ఇంతకు బలవంతులయెడ నడ కువతో వర్తించుట యెల్లరకు సహజమే.

భటు— (తలపంకించి) సత్యమే. మొత్తానకు ధర్మరాజు జను లను కొన్నంత నీతిపరుఁడు కాఁడుసుమా.

విర—మంచియన్నచో మంచి, చెడ్డయన్నచోఁ జెడ్డ యందురే కాని యందు సత్యా సత్యము లెవరు విచారించెదరు.

వృ, కం—ఇంతకుఁ జెప్పవైతివి. భీష్మాదుల కడకుంబోయి యుధిష్ఠి రుండేమి యడిగెను?

భటు— ఏమియడిగెనా? అతివినయముతోఁ జేతులు జోడించుకొని మీరెట్లు చచ్చెదరని యడిగెను.

వృ, కం—అవురా! ధర్మరాజెంత సాహసకార్యమున కొడిగట్టెను కురువృద్ధులనుజంపి రాజ్యముచేయ నెంచెనుగా? ధర్మరాజునిచిత్తము

నవనీత కోమలము. వారు తమతమ మరణోపాయముల నుపదే
శించిరా ?

భటు— ఆఁ ! యుపదేశించిరి.

విర—ఉపదేశింపక యేమిచేయుదురు ? మొదటనుండి వారు పాండవ
పక్షపాతులేకదా !

భటు—భీష్ముఁడిది తగిన సమయము కాదనియుఁ గొన్నిదినములాఁగి
రమ్మనియుఁ జెప్పెను. ద్రోణాచార్యులు తాను వినఁగూడని మాట
విన్నచో సన్యస్త శస్త్రుఁడనై చచ్చెద ననియెఁ గృపుఁడు చిరం
జీవిననె.

వృ, కం— శల్యునిమాట చెప్పవైతివేమి ?

భటు— ధర్మజుఁడు మామగారిని వధోపాయ మడుగలేదుగాని కర్ణ
సారథ్యంబున నతనిం దూలనాడి యుత్సాహభంగ మొనరింపు
మని కోరెను.

వృ, కం—ధర్మరాజునకు భవిష్యత్తెట్లు తెలిసెను.

భటు— అర్జునుని జయించుటకు మనము కర్ణునిఁ బ్రతివీరునిగా నిర్ణ
యించితిమికదా ! అర్జుననకుఁ గృష్ణసారథ్యము గల్గుననుట లోక
విదితమేకదా ! మనపక్షమందుఁ గృష్ణునితో రథము తోలఁగల్గు
వాఁడొక్క మద్రపతియాటచేఁ దప్పక కర్ణసారథ్యము గల్గునని
ధర్మజుఁడూహించెను.

వృ, కం—అటులయినచో ధర్మజునకు దూరదృష్టి మెండు.

విర—దూరదృష్టియే లేకపోయినచో భీష్మాదులకడ సెలవేలకై
కొనును ? నాయనా తెలిసినదా ధర్మజుని హృదయము. మా
మను సెట్టియుకృత్యమునకుఁ బురికొల్పెనో చూడు. ఇదియును
గాక గురువులం జంపదలచుకొన్నయట్లు మామను జంపఁదల

కొనుననుకొంటివా? ధర్మజుని కృత్యములన్నియు నిట్టి పరోపకారమునే సూచించు చుండును. కేవలము ధర్మావతారుఁడు.

వృ, కం—పోనీ వీని కేమిగాని, కౌరవ పాండవ సైన్యములకు దండ నాయకులుగా నెవ్వరు నియమింపఁబడిరో!

భటు—ఏకాదశాక్షౌహిణీ కౌరవచమూపతిత్వము త్రైలోక్య విక్ర మాతీతుఁడగు తాతగారుండ నితరుల కెట్లబ్బును?

వృ, కం—కర్ణాదు లీయకొనిరా?

భటు—కర్ణుఁడన్నచో జ్ఞాపకము వచ్చినది. తాతగారు కర్ణుని నర్థ రథునిఁజేసినందులకుఁ గినిసి తాతగారున్నంతవఱకు సమరభూమికి రానని శపథముఁ బట్టెను.

వృ, కం—కర్ణుని నర్థరథునిగా మాటాడుటకుఁ దగిన కారణములను జెప్పిరా?

భటు—గురుశాపమఁట, బ్రాహ్మణశాపమఁట యింకనేమోయఁట.

విర—చిట్టచివరకు భీష్మాదులచేతనే రారాజు కొంపగూలును.

వృ, కం—రారాజు శ్రేయస్సుఁగోరు కర్ణుఁడుమాత్రమింత తొందర పడి శపథంబు చేయఁగూడదు.

భటు—ఇంకొక్క సంగతి. ఎక్కడ పొక్క నీకుండ నుంచెదవా? చెప్పెదను.

వృ, కం— అయిదవ చెవింబడకుండఁ గాపాడెదను. చెప్పుము.

భటు—(రహస్యముగ) ఎవ్వరు లేరుగద. కర్ణుఁడు రాధేయుఁడుకాఁడఁట కౌంతేయుఁడఁట. కుంతి సూర్యునివల్లఁ గన్నెఱికంబునంగని గంగను బాఱవైచినఁ దత్ప్రవాహమునఁ గొట్టుకొని పోవుచు మన యతి రథునికిందొఱక నతండు పెంచెనఁట.

విర— అట్లయినఁ గుంతీమహాదేవి మొదటనుండియు బరమ ప్రతివ్రతా మణియే.

భటు— ఆసంగతులు మనకెందుకు? తదుపరి కృష్ణుఁడు కర్ణునింజేరి పుట్టుపూర్వంబులు తెలిపి పాండవులలోనికి రమ్మనియు వచ్చినచో రాజ్యశ్రీకిఁ బట్టంబుఁ గట్టింతుననియు ద్రోవదిని బెండ్లిచేయింతునని యుఁ జెప్పెనఁట.

విర—తనకు బహుభార్యలున్నట్టు తనచెల్లిలికి బహు భర్తలుండవలెనని కృష్ణుని కోరికగాఁబోలు.

వృ, కం—పోనిమ్మాసంగతి. ఇంతకుఁ గర్ణుఁడేమనియెను?

భటు— ఇంచుకేనియుఁ జలింపక యచలసమానధీరుఁడై యిట్లుపలికె.

వృ, కం—ఎట్లు?

భటు—

ఉ॥ పొచ్చెమొకింత లేక కురు ◆ భూపతి కోరిన కోర్కెలన్ని నా
కిచ్చితనూజరత్నముల ◆ కెక్కుడుగా ననుఁ బెంచినాఁడు నేఁ
జచ్చినఁజత్తుఁగాని చెయిఁ ◆ జాపుచుఁ బార్థులఁజేరలేను నా
నచ్చినవాని వీడుటకు ◆ నామనసొప్పదు దానవాంతకా!

మఱియు సుయోధనుపేరిటం గురురాజ్య మేనయేలితిఁ గాన భోగఁ బులయెడ నాశక్తి లేదు. పైఁగా నర్జునునకు నాకు బలవద్విరో ధముండుటచే నేఁబాండవులఁ జేరినచో నర్జునునకు నోడి యిట్లాచ రించితినని జనులనుకొందురు. మానికి నింతకన్న వేఱుచావు గావలయునా? యని బదులు చెప్పెను.

విర—ఎందఱెందఱు ముందైన సాఁగినవి కాని కృష్ణునిమాయలు మన కర్ణుని ముందు సాగినవికావు. ఇతఁడే ధర్మజుఁడైన యెడలఁ బర వెత్తికొని పోవకున్నె? ఎక్కడకర్ణుఁడు, ఎక్కడ ధగ రాజు హాక్తి

మశకాంతకరము కాని కర్ణుడు కొంచెము దుడుసు తనము గలవాడు. అదే వానికొంపదీయుచున్నది.

వృ, కం—తదనంతర మేమి జరిగినది?

భటు—కృష్ణుడు వెడలిన తరువాతc గుంతీ మహాదేవి కర్ణునిం జేరి యాస్మృత్తాంతమునే మరలc జెప్పి పాండవులc జేరుటకో లేదా యుద్ధమందు వారల రక్షించుటకో యభయదానం బిమ్మని ప్రార్థించెను.

వృ, కం—కర్ణుడేమనియెను?

భటు—ఇట్లనియెను.

ఉ॥ గోలతనాన సూర్యుగవ ♦ గూడిసుఖించి యనంతరమ్ము తో
ల్బాలునcబుట్టినట్టినను ♦ స్రుక్కక గంగను ద్రోచినట్టి గో
డ్రాలవు నిన్ను నేగతిని ♦ నంబవటంచుcదలంతు? నైనన
న్నాలములోపలంజెనక ♦ నందఱcగాచెదc గ్రీడిc ద్రుంచెదన్.

అని కుంతినిc బంపినాడు.

పర—సిగ్గుమాలి తనఱంకుపురాణము కొడుకు ముందటc గూడ విప్పి చెప్పెనా? అరితేరన యామెకు సిగ్గేల?

వృ, కం—భళీ! యంగరాజా! నీతిశాలివన్న నీవేకదా! భగవం తుండు నిన్ను సర్వదా రక్షించుగాతc.

భటు—ఇంతకుc బాండవవరూధినీనాథుడెవ్వడో తెలిసికొనవైతివి.

వృ, కం—అగునగు మఱచితి. తెలియc జెప్పుము.

భటు—ద్రోణవధకారణ జన్ముండును, నతిరథశ్రేష్ఠుండును, పాంచాల కులావతంసుడును నగు ధృష్టద్యుమ్నుడు.

వృ.కం——మేటి విలుకాండ్రకు మొనగాడయిన యర్జుననికన్న ధృష్ట
ద్యుమ్నుని యందుఁగల విశేషమేమి ?

విర——వీనికి మొగ్గరంబుల నొగ్గు నైపుణ్యం బగ్గలంబు.

(తెరలో)

నాసీరయుద్ధము ప్రారంభమగుచున్నది.

ఉ॥ ఆత్రముతోడ భూరిచతు ♦ రంగబలమ్ములఁగూర్చిపేర్చిలో
కత్రయభీతిహేతువుగ ♦ గర్జనరావము లొప్పఁగాఁగురు
క్షేత్రమునందు సంగరముఁ ♦ జేయఁగనిల్చిరి బల్విగడ్తకుం
బాత్రులుగాఁగవీరె కురు ♦ పాండవపక్షపుదండనాయకుల్ ౫.

ఓహో పాండవ చమూపతులారా !

శా॥ షడ్డత్నిపరిమాణచాపధర ధృ ♦ ష్టద్యుమ్నసింహం బిలా
రాడ్రాజత్కురువాహినీసుభటసా ♦ రంగౌఘకుంభస్థలీ
రుద్రాక్షస్మయగంధసిక్తధనని ♦ ర్యాత్వధాసృగాలాక్తక
త్విడ్రేఖాసఖరుక్షిలీముఖనఖో ♦ ద్రేకంబుఁ జూపింపదే. ౬.

అదిగో ధృష్టద్యుమ్నుని కంఠస్వరము వినవచ్చు చున్నది. ఇచ్చ
టనున్నచో మనపరువు దక్కదు పోదమురండు. (నిష్క్రమణము.)

(కృష్ణార్జునుల ప్రవేశము.)

అర్జు——కృష్ణా ! దేవకీనందనా !

మ॥ అరదంబల్లన పోవనిమ్ము సమర ♦ వ్యాపారకేళీగతిం
గురురాజాజ్ఞ సమయించ మంచమిగులం ♦ గ్రొవ్వెక్కి కైపెక్కి తా
మఱుమంజూచుచునున్న యీ నృపులఁగ ♦ న్నారంగవీక్షించెదఁ
దురముంజేయకమున్న యొక్కపరిసం ♦ తోషంబునన్మాధవా! ౭.

మ॥ ధనధాన్యంబుల భోగభాగ్యములఁగాం ♦ తాపుత్రులన్ మిత్రులన్
ఘనరాష్ట్రంబులనెల్ల బోవిడచిమా ♦ నప్రాణముల్ దమ్మునే

లినభూపాలుర చేతఁ బెట్టి రణకే ♦ ళిం దేలనున్నార లెం
తనుచుఁ వీరల రాజభక్తి తలపో♦ యంజాలుదుం గేశవా॥ ౮

బావా! యాలస్య మెందుకు? రథమ్మును ద్వరగా నుభయ సేనల మధ్యంబున నిమిష మాత్రము నిలువం బెట్టుము. నేనిం దెవ్వరితోఁ బోరాడ వలయునో చూచి సమర సన్నద్ధుండ నయ్యెద. కాలాతీత మగుచున్నది.

కృష్ణు—ఇదిగో తోలుచున్నాఁడ, నిమిషమాత్ర మాగుము (తోలుట నభినయించు)

అర్జు—(ఇటునటు పరికించి విషాదముతో) బావా! భక్తవత్సలా! యిందెవరితో యుద్ధముచేయు మందువు?

ఉ॥ పెంచిన వాఁడొకండు మముఁ ♦ బ్రేముడితోఁ మత ముద్దులాడియా
డించినవాఁడు వేఱొకరుఁ ♦ డిష్టము కష్టము కల్గినప్పుడుఁ
బంచుకొనన్ సమానులమె ♦ భాగ మొసంగుఁ డటంచుఁ గోర నీ
మంచు వచించిరంచు నెటు ♦ లందఱ దున్ముదునందనందనా? ౯

మరియు,

చం॥ గిరగిర కన్నులుందిరిగెఁ ♦ గీడ్వడెనంగకములు శరీరమున్
విరవిర వారె నేనిలువ ♦ నేరనునిచ్చటఁ దొంటికై వడిన్
గరమున సుస్థిరంబగుచు ♦ గాండివముండదు వాసుదేవ! యీ
యఱమఱ లేల? త్రిప్పిరథ ♦ మట్టెగుడారముఁ జేరఁదోలుమా ౧౦
(చదికిలం బడి) అక్కటా!

ఉ॥ పాడుసుయోధనుండుజన ♦ పాలుర నెల్లరఁ బ్రోవు చేసి పై
దోడుల మైన మాకుపయు ♦ తోసయిదూళ్లనుసీక దొమ్మికై
యీడిచి తెచ్చె రాజ్యమది ♦ యెల్లనుబోయినఁబోవుఁగాక చే
యూడదమ్మునాయెగూర్పమన ♦ సాడమ్ముపీర్లలఁజావమ్మాదఁశకన్. ౧౧
(నిట్టూర్పు పుచ్చును.)

కృష్ణ—అర్జునా! పైత్యోద్రేకంబున భ్రమఁబొందితివా లేక దుర్యోధనా దులు మీతోఁబుట్టువులని యిప్పుడు తెలిసికొంటివా ? చిత్తచాంచల్యమునందకు

చం॥ పలికినమాట తప్పకుము ♦ ఫల్గున ! సాగరసప్తమేఖలా
వలయిత ధారుణీస్థలిని ♦ వర్తిలుభూభుజులెత్తివచ్చినన్
గలఁగుము వెట్టికౌరవుని ♦ కాయములంబడఁగొట్టిధర్మజుం
జెలఁగుచుభూమికెల్లనధి ♦ పిత్తునిఁజేసెదనంచుఁ జెప్పవే? ౧౨

బావా! ధనంజయా! యింతటిలోనీకు నింతపిఱికి మందెవరు పోసిరి

చం॥ కురువిభుసేనలంగని ది ♦ గుల్పడి బెగ్గిలి భీతిఁజెంది యీ
సగణిని బల్కుచుంటివో యు ♦ సాధ్వఁకుకర్ణుఁకు వానిబీరము
దెరలుచుపెట్టులోయనెడి ♦ దిగ్భ్రమచేనిటు లైనవాఁడవో
నెటివచియింపు సూతజుఁడు ♦ నేఁడురణావనిఁగానరాఁడులే॥ ౧౩

అర్జు—బావా ! మురదైత్యమస్కర ! మేనమామలాదిని నిట్లను చితంపు మేలముల నేఁగాసిల్లఁ జేసెదవు ? మీరెన్ని పోటుమాట లాడినను నేను పోరితమున కాయితము కాఁజాలను.

కృష్ణ—ఓయి శ్వేతవాహనా! యింతభయస్థుఁడవగుటకుఁ గారణమేమి.

గీ॥ తెమ్ముగాండివమిమ్మాస్త్ర సైన్యము ♦ కొమ్ముపగఱ
కొమ్ముక్రాలంగ నమ్ములఁ ♦ గ్రుమ్మిదుమ్ము
దుల్పిరారాజురాజ్యమ్ము ♦ దోఁచుకొమ్ము
నెచ్చెలీ ! మంచిసమయమ్ము ♦ వచ్చెఁజుమ్ము॥ ౧౪

అర్జు—కృష్ణా ! యెవరిదుమ్ముదుల్పుదును ?

చం॥ పసితనమందెతండ్రియగు ♦ పాండుమహీంద్రుఁడు వీడిపోవఁగా
నిసువులమమ్ముఁదెచ్చితమి ♦ నీడదన బిడ్డలరీతి నెంచిమా

వాసఁగులడంచి తాత తన ♦ దోర్యుగమందిడిమోసె నందుకై
పసపసగొంతుఁగోసినను ♦ బ్రత్యుపకారముఁ జేయుమందువా?

ఉ॥ శ్రీవిభునంతవానిగను ♦ జేసెదరమ్మ సురేంద్రనందనా!
నీవిటులీప్రయోగముల ♦ నేరువుమాయని తెల్పి యస్త్రముల్
బ్రోవిడియిచ్చినట్టిగురు ♦ మూర్తికినీపగవారినెత్తురుం
ద్రావెడుకత్తిచేతగురు ♦ దక్షిణఁబెట్టఁగఁజాలఁగోరవా! ౧౯.

కృష్ణు—ఓయీ యర్జునా! యీవమాఢ్యప్రసంగ మేలచేసెదవు? క్షత్రియుఁడు క్షాత్రమును వదలినచో రౌరవాదినరకముల బ్రుంగుడు వడునని యెఱుఁగవా? అదియునుంగాక.

ఉ॥ ద్వారకనుండనీక కురు ♦ పాండవయుద్ధమువచ్చె రావె రా
వే రథచోదకత్వమున ♦ కీవనిక్రొని తెచ్చి యీక్రియం
గౌరవులెల్లఁగసిన ♦ గకరణభూమివినిట్టులాడఁగా
నోరెటువచ్చె? కత్తిమొన ♦ నూరక యూరక రాజ్యమబ్బునే?

చాలుఁజాలు నిఁక యుద్ధమునకు లెమ్ము. పరాక్రమముఁజూపి వైరివధం బాచరింపుము. అందఱు సంగరోన్ముఖులగుచున్నారు.

అర్జు—ఓ యదువీరా!

ఉ॥ చంపఁగలేనునేనుబరు ♦ షత్వమునన్ గురువృద్ధబంధులన్
నొంపఁగలేనుదగ్రుల ద ♦ నూజుల బావల మేనమామలన్
ద్రెంపఁగలేనుమోహలత ♦ దిట్టతనమ్మునరమ్మ నాకుచిం
గింపుము మంచిమార్గము సు♦ఖించెద మించెద సంతసించెదన్.

కృష్ణు—ఓయి వెఱ్ఱిధనంజయా! యీయధీరోక్తు లేల?

సీ॥ చండరోషంబున ♦ ఖాండవంబగ్నిహో
త్రునకిచ్చునాఁటిపా ♦ రుష్యమేను
కాలకేయనివాత ♦ కవచాదిదైత్యకో

టిం జంపు నాఁటికా ♦ తిన్యమూను
గాంధారిసుతుఁ బ్రోవ ♦ గంధర్వులను గూల్పఁ
గడఁగిన నాఁటికా ♦ కార్శ్యమూను
గోగ్రహణంబునఁ ♦ గురుభీష్ములను దూల్పఁ
జొచ్చిన నాఁటిని ♦ ష్టురతఁ బూను
ధర్మజుఁడు భారమంతనీ ♦ తలను బెట్టి
నింతలోనింత వేదాంత ♦ మెట్లు గల్గెఁ?
బగ్గములఁ బట్టినొగ లెక్క ♦ వాఁడ నేను
గాండీవము హస్తమునఁ బూని ♦ కడఁగు మనికి ౧౯

అర్జు—మీ రెన్ని యుపన్యాసము లిచ్చినను నా మనంబు తిరుగకున్న దుచున్నది. మీ యుపన్యాసము లన్నియు నూషర క్షేత్రంబున వెదఁ జల్లిన బీజంబులఁ బోలె నిరర్థకము లగుచున్నవి. ఒక గడియ యైనఁ గాలూని నిలువం జాల. అదియునుం గాక,

గీ॥ సంగడీండ్రవఁ జుట్టాలఁ ♦ జంపి రాజ్య
పదవి నేఁ బొందఁ జాలనే ♦ పంచ నేని
జోలి కూడైనఁ దినియుందు ♦ సుభగ చరిత
కయ్యపుఁ గైపు నెక్కింప ♦ కయ్య కృష్ణ! ౨౦

కృష్ణు—(తనలో) ఇతఁడు కేవలము కరుణావేశమునఁ గార్యభారముఁ దల పెట్టకున్నాఁడు. కానఁ దత్త్వోపదేశముఁ గావించి సన్నద్ధు నిం జేసెద. (ప్రకాశముగా) అర్జునా!

ఉ॥ చంపఁగ లేనటంచుఁ గురు ♦ సైన్యములం గని పల్కఁ బాడియే?
చంపినఁ జచ్చువారలును ♦ జంపమిఁ జావక యుండువారలా?
చంపుతలంపు గల్గినను ♦ జాపము చూతము నీదు శక్తినో
ప్పింపుము బాణజాలముల ♦ విద్యను వీరలమీఁద ఫల్గునా! ౨౧

అర్జు—మహాత్మా! యీ కార్యము చేసైన సుయోధనాదులను దున్మి

ధర్మజునకు మోద మాపాదించెద ననుకొంటివా? తామరాకందలి నీటిబొట్టువలె నాడెందము నిలుకడ గాంచకున్నది.

కృష్ణు—భీభత్సా! యట్లులైనచో నీసంగతి కొంచెము వినుము.

ఉ॥ ఎవ్వఁడవుపీవు? ధర్మసుతుఁ ♦ డెవ్వఁడు? నేనెవ్వఁడ? సుయోధనుం
డెవ్వఁడు? సౌబలాంగపతు ♦ లెవ్వరు? గాండివమున్న నేది? యీ
చివ్వకురానివారలు న ♦ శింపకయుందురె సర్వకాల? మీ
నెవ్వగ లెల్లమానుము వి ♦ నిర్మలవర్తన వైరికర్తనా! ౨౨

విచారించి చూచిన స్థిరంబగు పదార్థ మెయ్యదియు లేదు. నీవు సంపకున్నంత మాత్రముననె యీ కౌరవబలమ్ములు శాశ్వతములుగా నుండునా? ఈ ప్రోవైనప్రాణి కోటికి నాశన సమయ మరుదెంచినది.

ఉ॥ "వారిజనాభ! నేనిగమ ♦ పద్ధతులందు ప్రటియించినట్టి యీ
క్రూరుల మాయఁజాలనని ♦ గొల్లున భూపతియేడ్చుచున్న" ఁద
ద్భారమడంపఁగోరికురు ♦ పాండవయుద్ధముఁగల్ల జేసితిఁ
బేరును నిల్పుకోఁదగిన ♦ వేళరుదెంచెను లెమ్ము వాసవీ! ౨౩

ఉ॥ ఏవిధినైనఁ బ్రాణులకు ♦ నేఁడును కాలవశమ్ముచేత నే
చావులుపుట్టువుల్ గలుగు ♦ సందియమందక నిత్యతత్వ సం
భావనచేసిచూడుమిదె ♦ భారతయుద్ధ కథాంబురాశికిఁ
నీవునిమిత్తమాత్రుఁడవు ♦ నిక్కముగా రిపుతూలపావకా! ౨౪

ఉ॥ చూడుమునీదుముందటఁ ద్రి ♦ శూలధరుండొకరుండు, తాండవం
బాడుచుఁ బ్రాణికోట్ల నుసు ♦ మాడఁదలంపుచునుండె లెమ్ము తె
మ్మోడకు వారువీరనక ♦ యొక్క మొఁగిఁ వధియింపుమీవుఁ గ్రొ
వ్వాఁడిశరంబులఁ సుఖము ♦ బంధురకీర్తియు నీకెకల్గెడిఁ ౨౫

అర్జు—(చూచుట నభినయించి) కంసమర్దనా! యీత్రిశూలధరు సం

దర్శనముచే నాహృదయ వ్యాకులము కొంతవఱకుం దీరినది కాని ధైర్యమింకను గలుగదయ్యె.

కృష్ణు— ఇంద్రనందనా ! యేలసంశయించెదవు ?

ఉ॥ ఎందునుసర్వభూతముల ♦ కేనప్రభుండ, నియామకుండ, నా
యందెజగంబులెల్లనుద ♦ యంబునఁబుట్టుచుఁ గిట్టుచుండు మ
ధ్యందిన చండభానునివి ♦ ధంబున వెల్గుచు సర్వమందు నే
నుందును నన్నుఁబొందనిది ♦ యొక్కటియుం గనరాదు సృష్టిలో.

అర్జు— భక్తవత్సలా ! యట్లయినచోఁ గౌరవవాహినులం దునిమిన మిమ్ముం దునిమినయట్లగదా ? దానినాకుఁ బాతకముగల్గదా ?

కృష్ణు—ఓయి వెఱ్ఱివాఁడా ! యేమిప్రశ్నమిది ?

గీ॥ ఆదిమధ్యాంతరహితుఁడ ♦ నైననాకుఁ
జావుపుట్టుకలున్నవే ♦ సవ్యసాచి ?
యద్దమందునబింబితం ♦ బైనశశికి
నాశనంబున్నె యద్దంబు! ♦ నాశమైన ? ౨౭.

ఉ॥ ఎన్నఁటికైననీభువన ♦ మెల్లనశించు విచారమేల ? నీ
కన్నను నీతికోవిదుఁ ♦ యారె వెయారుల డించిపోవరే ?
మొన్నగదయ్య మీ పితయుఁ ♦ బోయిన దెవ్వరెఱుంగకుండిరో
యన్నవిమోహమందఁజన ♦ దంతకుఁజావుస్వభావసిద్ధమౌ ౨౮.

శా. ఆయాదిక్కులనుండిమూఁగివివిధం ♦ బౌపక్షిసంతానముల్
సాయంకాలమునందువచ్చియొకభూ ♦ జాతంబుపైఁగూర్కుచున్
రేయెల్లన్ సుఖియించిలేచిచనునెం ♦ తేనట్లుసంసారమన్
మాయాకూపమునందునంగలుగుసం ♦ బంధంబుకుంతీసుతా ?

మఱియు.

ఉ॥ ఒక్కప్రవాహమందుఁ జను ♦ చుండిన కట్టెల తెట్టె లొక్కచో
నొక్కటగూడుచున్ మఱియు ♦ నొక్కొకచోటనువిచ్చిపోవుచుం

యెక్కడెఱుంగులోగతిని ♦ వేర్మినివచ్చుచుఁ బోవుచుండ్రుగా
నెక్కడియన్నదమ్ములు? మ ♦ రెక్కడి మిత్రులు శత్రులర్జునా?

దైవవిధికన్యంబైన యహంకర్తృత్వంబు కార్యసాధనక్రియా పరిపాకంబు నొందింపఁజాలదు.

ఉ॥ ఒక్కఁడు చంపనెంచినటు ♦ లొక్కఁడు చచ్చుట కల్గనేని నీ
వొక్కఁడవే సుయోధనుని ♦ యుక్కడగింపఁగ రాదె రాజ్యముం
దక్కను బోరుదక్కఁ దలి ♦ దండ్రులకుం బ్రియపుత్రులెల్లరుం
దక్కుదు రింతమాత్రము ధ ♦ నంజయ! సాయముచేయుమన్నఁ గర్ణ.

అర్జు—బావా! యీ యెత్తిపొడుపుమాటల కేమిగాని హృదయకలంకము వాపుము.

కృష్ణు—సురరాజకుమారా! ఇంకను దెలియవైతివా? మదీయ విశ్వరూపమును జూడుము. దాన నీసంశయగ్రంధి పీడును. ఇదినిత్య సత్యతపస్సమాధియుక్తులకుంగూడ దుర్లభము. నీయందు వాత్సల్యముచేఁ జూపించుచుంటిని.

అర్జు—(తేరిపాఱఁజూచి భయవిహ్వలుఁడై) హా జగద్రక్షకా! జగద్రక్షకా! కరశీర్ష చరణ సహస్రంబులచేఁ గోట్యర్క ప్రభాభాసమానంబగు నీవిశ్వరూపంబునఁ జరాచరాత్మకంబైన సమస్త ప్రపంచంబులఁ గనుచుంటిని. యుద్ధార్థులైన కురుపాండవ వీరులందఱు నీయందె విహరింపుచుండిరి. ఇదియిటులుండ

కం॥ కన్నులుమిఱుమిట్లుంగొను
చున్నవి కంపంబుగలుగు ♦ చున్నది తండ్రీ!
మున్నుండిన సౌమ్యాకృతిఁ
బన్నుగ ధరియింపుమయ్య ♦ ప్రార్థింతు హరీ! ౩౨.

(కన్నులుమూసికొని) ఆర్తత్రాణ పరాయణా! నారాయణా!

కం॥ ఆకాశం బంటెను దల
లాకారము భూనభోంత ♦ రాళమునంటెన్
నాకంటెన్ భయమెంతో
నీకంటెన్ దిక్కుఁగాన ♦ నేరను గృష్ణా. 33.

కృష్ణ—ధనంజయా! భయపడకుము, కన్నులు విప్పిచూడుము.

అర్జు—(కన్నులువిప్పిచూచి) అబ్బా! యిప్పుడుకదా ప్రాణములుసేరినవి. మహాత్మా!

కం॥ ఎన్నండెఱుఁగని చిత్రము
లున్నవి నీయందుఁజాల ♦ నచితాదరణన్
మన్నింపుము మన్నింపుము
విన్నదనముఁ బాపినన్ను ♦ వేగమె కృష్ణా. 34.

కం॥ రారా పోరా యంచున్
గారాములు చేసినాఁడఁ ♦ గలుషాత్ముఁడనై
మోరకుఁడనైతిఁ జెడితిన్
గారుణ్యముతోడ నన్నుఁ ♦ గావుముకృష్ణా! 35

కృష్ణ—పార్థా! సంశయింపకు. నీయెడనాకుఁ బ్రసన్నభావమె కలదు. మఱియు.

కం॥ ఈసైన్యములకుఁ గాలం
బాసన్నం బయ్యెఁగాన ♦ నన్నిటి నిటకే
నీసరణిం దెచ్చితినో
వాసవ తనయుండ లెమ్ము ♦ వధ చేయంగన్. 36.

అర్జు—హృషీకేశా!

మ॥ కరుణావేశముచేత నింతవఱకో ♦ కంజాక్ష! చుట్టాలు సో
దరులున్ మిత్రులు పుత్రులుం గురుజనుల్ ♦ దమ్ముడుల్ గదా వీరి నే
సరణిందున్మదు నంచు నెంచితిని నీ ♦ సద్బోధనవ్యాఖ్యచే
నెరవున్నేర్చితి సర్వముం దెలిసితిన్ ♦ విభ్రాంతినిన్ బాసితిన్ 37

(తెరలో గలకలము.)

కృష్ణు—అదిగో! రణభేరి మ్రోఁగుచున్నది. లెమ్ము. సన్నద్ధుండవుగమ్ము.

అర్జు—నీబోధప్రబంధముచే సంపూర్ణవిజ్ఞానము గల్గినది. శత్రువధ కేనింక జంకువాఁడనుగాను.

సరసిజ వృత్తము.

గాండీవ జ్యాఘోషమునం ది ♦
క్కరుల శ్రవణములు ♦ గడు చెవుడుపడన్
చండ స్ఫారోద్దండ బలోద్య ♦
త్సమర విహరణము ♦ సలుపఁ గలుగుదున్
శుండాలంబుల్ గూలఁగ పిండై ♦
సుభటులు ధరఁబడ ♦ సుడిఁబడ రథముల్
మొండౌవాజుల్ నీలుఁగ దివ్యుల్ ♦
విలయ మనిమది ను ♦ లికి భయపడఁగాన్. 3౮

మఱియు.

కం॥ పిడుగులజడియో గిరులం
బడు పవిసంఘంబొ యంచు ♦ భావించి కడున్
దడఁబడి బడలువడంగన్
బెడిదపు టమ్ములను బగర ♦ పీఁచమడంతున్. 3౯

కృష్ణు—(అర్జునునిభుజముఁ దట్టుచు) ఇప్పుడుగదా పూర్వపు విజయుండవైతివి.

గీ॥ అరులతలలెల్ల రణరంగ ♦ మందునట్టి
ధార్తరాష్ట్ర శతంబుతో ♦ ధరనుగూల్చి
శాశ్వతానంద మూర్తివై ♦ జగమువొగడ
నఖిల సర్వంసహాచక్ర ♦ మనుభవింపు. ౪౦

అర్జు—బావా! జగన్నాథా! రథము కురుసైన్యముమీఁదికిం బరపుము. నేఁడు భీష్మాదులు నాబారింబడి యెట్లగుదురో చూచె

దవుగాక. నీమేనమఱంది గాండీవధరుండై నిజస్యందనంబునఁ బ్రత్యాలీఢపాదస్థుఁడై సమరమున కుత్సహింప నెవ్వరడ్డుపడం గడఁగుదురు? రథము నడపుము.

కృష్ణు—ఇదిగో! తోలుచున్నాఁడ. (ఇరువురు నిష్క్రమింతురు.)

(నారాయణశర్మ ప్రవేశము.)

నా—(దుఃఖముతో) అయ్యో! యీపాడు భారతయుద్ధము నాకొఱకే వచ్చినది కాఁబోలు.

ఉ॥ చేసితిజన్నముల్ జపముఁ ♦ జేసితి వైదికకర్మ కాండముల్
చేసితి నిష్ఠతోడ ఫల♦సిద్ధినిఁ బొందఁగఁగోరి యన్నముం
బాసి యనేకవర్షములు ♦ వాయువునే తినుచుం దపంబునేఁ
జేసితిఁగాని కాసయినఁ ♦ జేయకపోయెను నిష్ఫలయ్యయో. ౪౧.

నాకు రోజులలెక్క బొత్తిగాఁదెలియుటలేదు. స్వర్గలోకమందు నెంతకాలమున్న నొకదివసముగాఁ బరిగణింపఁబడదు. ఇక్కడ నిమిషనిమిషమునకు రోజని చెప్పుచుందురు. కలిగిన కష్టములను జెప్పుకొని యేడ్చునప్పుడు రోజులలెక్కకూడ నెందుకులే. ఒక నాఁటిరాత్రి పెందలకడనే చందన తాంబూలాదులు గ్రహించి రంభతో స్వర్గలోకపుముచ్చటలాడుచు నిష్టగోష్ఠినుండ నెవ్వరో హటాత్తుగావచ్చి పెద్దకేక వేసి తలుపుతట్టిరి. అంత రంభ యులికిపడి తలుపుఁదీయఁబోవగా నేనువలదని వారించితినిగాని నాయత్నంబు కొనసాఁగినదికాదు. తలుపు తెఱవఁబడెను. నాకుఁబ్రాణములు పైనే పోయెను. ఎందుకందురా?

గీ॥ ఒంటి కైవాఁడు కోయిల ♦ కంటివాఁడు
బోడితలవాఁడు ముదికోతి ♦ మొకమువాఁడు
కుంటివాఁడెగుడుదిగుడు ♦ పంటివాఁడు
ఇంతకనుచేసి నాకేసి ♦ యెగిరినాఁడు. ౪౨.

అంతవాఁడు నన్నుఁ జంపునని భయంబునొంది పెఱటిగుమ్మము దారిని దొడ్డిలోనికిఁ బోయితిని. అంతగొంచెము సేపటికి నా సాని నాకన్నులనీళ్లుఁ దుడుచుటకుఁగాఁబోలు నాకొఱకై వచ్చెను. అంత నేనాతండెవఁడని యడుగ భూలోకంబునఁ జంద్రవంశపు రాజులు పోరాడుచుండి రాయుద్ధమునఁ జచ్చిన యొక మ్లేచ్ఛుఁడని చెప్పెను. మ్లేచ్ఛుఁ డన్నంతనే యదరిపడి యిట్లేలరానిచ్చితివని యంటిని. స్వర్గలోకంబున గులభేదంబులు లేవనిచెప్పెను.

ఆహా! యేమికాల వైపరీత్యము.

గీ॥ స్వర్గలోకమునందన్ని ♦ జాతివార
లొక్క టేయఁట యేమందు ♦ నక్కటకట!
సంఘసంస్కారు లెప్పుడి ♦ చ్చటకువచ్చి
తమ మతము నాటిపోయిరో! ♦ తలఁచనయితి. ౮౩.

కొంచెమయిన సంఘసంస్కారులీ యెడకు వత్తురన్న జాడపొడకట్టి నచో వారలడీకొని శాస్త్రార్థము లుపన్యసించి నోరు మూయించి పంపించకుందునా? తరువాత మ్లేచ్ఛునంటిన రోపడంతిని ముట్ట గూడదను కొంటినిగాని,

కం॥ కొక్కొక్కొకముగుట్టెల్లను
నిక్కముగానేర్పుతోడ ♦ నేర్పెనునాకుక్
రొక్కంబేమియుఁ గోరక
యక్కట నేనెట్లుదాని ♦ నంటకయుందుక్ ? ౮౩.

పోనిమ్మొక్కఁడుకదాయని యారాత్రి గొంచెము తెలిపి దొరకక పోవునాయని కంటపత్తికుకొని కూర్చుంటినిగాని యుద్ధములోనందఱు చచ్చెద రనుకొంటినా? "ఊరకేవచ్చిన మావాఁడొక ఁడున్నాఁ డ" న్నట్లు నిమిషనిమిషమునకుఁ బదులు, వందలు, వేలు, లక్షలు గుంపులు గుంపులుగా రాఁదొడగిరి. రంభగృహము పెద్ద సంతబజారై పోయినది. ఎందఱు రాజు లెందఱు మంత్రు లెందఱుభటు లెంతగడుసు

వారో కాని మా బ్రాహ్మణులు మాత్రము రాలేదు. వచ్చిన వారిసాహాయ్యమున నంపఱ వెడలఁగొట్టవచ్చునను కొంటిని గాని నిర్భాగ్యునకుఁ గోరికలు కొనసాఁగుటెట్లు? ఇట్లుండ నెవ్వఁడో యొక దొంగ మొండకొడుకు మూలదాఁగి యున్న నన్నుఁజూచి వీఁడెవ్వఁడో యిచ్చట డాఁగినాఁడని కనులెఱ్ఱఁ జేయుచుఁ దలక్రిందుగా నను భూమి మీఁదికిఁ బడఁద్రోసెను. మొండిఘటము నగుటచే నంతదూరము నుండి పడియు బ్రతికి యుంటిని. భుజబలం బొక్క యీలోకముననె కాదు, స్వర్గలోకమున గూడ సాహాయ్యకారియే, అయ్యో! మఱచితి మఱచితి. నేనువచ్చునప్పు డొక రాచపిల్లవాఁడు కూడ స్వర్గలోకమునకు వచ్చెను. పేరిలావంతుఁడఁట తండ్రి యర్జునుఁడఁట. పాపము పసి పిల్లలుకూడ యుద్ధము చేయుదురుగాఁబోలు. ఇంతకు నాగతియేమి.

(తెరలో.)

మ॥ నిలుఁడీ పాండవ యోధులార! యనిలో ♦ నిర్భిద్రరౌద్రంబునన్
దలలం దాళ ఫలంబులంబలె మహా ♦ ద్యత్క్రీడమై డుల్చి యు
ష్మ్మలవెల్లిన్ మిముఁదేల్చి శీఘ్రముగనీ ♦ భూచక్రమర్పింతునే
నలదుర్యోధన చక్రవర్తికి సము ♦ ద్యద్వైరి సంవర్తికిన్ ౧౫.

నారా — అబ్బో! యెవరో కేకలు వేయుచున్నారు. నేనిక్కడ నిలువందగదు. తరువాత నాపని నెఱవేర్చి కొనియెద. (నిష్క్రమించును.)

[ధర్మజ భీమ నకుల సహదేవులు ప్రవేశింతురు.]

ధర్మ — తమ్ముఁడా! పవమాననందనా!

ఉ॥ సాత్యకి పార్షదుండు మన ♦ సంగరరంగమునందు నిల్చియా
ధ్ధత్యముఁ జూప శాత్రవులు ♦ దర్పముపీడి కృశింతురంచు నే
నిత్యము విఱ్ఱవీగుదును ♦ నేటికినయ్యది వమ్ముఁజేసెనా
చిత్యసముండు భీష్ముఁ డిఁక ♦ ధీరులులే రదలించి తాఁకఁగన్ ౧౬.

భీము— అన్నయ్యా! యదిగో! యటుచూడుము. భుజాసంరంభమున విజృంభించి మారిమసంగినట్లు మనసేనలం జాపకట్టువడం జేయుచున్న గాంగేయునురవడి మాయింప బాలుండయ్యు రౌద్రమూర్తియై మన సౌభద్రుండు ధనుష్టంకారంబుం గావింపుచు మత్తకరిఁ సింగపుం గొదమ తాంకునట్లు తాంకుచున్నాండు.

నకు— తాతపైకరుగు మనయభిమన్యు కుమారుని దుర్యోధనప్రేరితుండై యలంబసుండు గవియుచున్నాండు.

ధర్మ— మాయావియైన దనుజుండు మనయభిమన్యుని మాయా యుద్ధంబునం గలంచునేమో! భీమా! పోయి కుమారునికిం దోడ్పడుము.

సహ— అన్నగారూ! అభిమన్యుకుమారుం డీయలంబసు గిలంబసు లెక్కవెట్టువాండు కాండు. నిమిషమాత్ర మోపికపెట్టి చూడుండు.

భీము— అన్నా! ధర్మనందనా!

కం॥ మచ్చరమున నభిమన్యుండు
చిచ్చఱ పిడుగులనుబోలు ♦ శితబాణములన్
గ్రుచ్చి యలంబసు నరదము
విచ్చలవిడి తుమురుచేసె ♦ భీమబలుండై. ౭౭.

ధర్మ— విరథుండైన దైత్యుం డూరకుండునా? అదుగో! మాయా యుద్ధమునకు నున్ముఖుండగుచున్నాండు.

కం॥ చీకటులెల్లెడం గప్పెను
మూంకలు చేయునదిలేక ♦ మునుగుడు పడియెన్
బాకారి మనుమండయ్యయొ
చీకాకుం బొందునేమొ ♦ చెచ్చెరంబడుండీ. ౭౮.

నకు— మహాత్మా! భయపడవలసిన పనిలేదు. అదుగో పాండవ

వంశోద్ధారకుఁడు భాస్కరాంబకంబున వెలుంగు నాపాదించుచు న్నాఁడు.

సహ—అవురా ! తనమాయ వ్యర్థంబయినఁ జేయునదిలేక యలంబ సుఁడు పరువెత్తుచున్నాఁడు. మనదళంబులు శంఖంబులొత్తి సింహ నాదంబులుచేసి యభిమన్యు నభినందించుచున్నవి.

ధర్మ—అందుచేఁగుపితుండయి గురుపుత్త్రుఁడు మన నరుపుత్త్రుపయిఁ లంఘించుచున్నాఁడు.

భీము—ఇదె ! నేఁబోయి గురుపుత్త్రు మథంబణంచెద. (పోఁబోవును)

నకు—అన్నయ్యా ! అక్కఱలేదులే. మనశివివరుఁడు కన్నుంగవ కెంపార నిటలతటనటద్భ్రుకుటీ వికారుఁడగుచు గొనంబుసారించుచు గురుపుత్త్రుని నొక్కబాణంబునఁ గీటడంచువానివలెఁ దమకంబున నుఱుకుచున్నాఁడు. మనమభిమన్యునకు భయపడనక్కఱలేదు. మేనమామ మేనల్లుండ్రు రణకర్కశులు. అశ్వత్థామను గిశ్వ త్థామను లెక్కపెట్టరు.

ధర్మ—అవురా ! యాపద్బంధూ !

ఉ॥ అన్నయొనర్పు సాయమున ♦ కంతప్రమోదమునందలేక వేఁ
గన్నులవాఁడు తెచ్చవడఁ ♦ గంటికితెప్పవలెన్ మమున్ బ్రియా
పన్నతిఁ గాచుచుంటివి ర ♦ ణోర్విని సాత్యకి ! నీఋణంబు మే
మెన్నటికైనఁ దీర్పఁగల ♦ మే తలక్రిందు తపస్సుఁజేసినన్. ౪౯.

భీము—అన్నయ్యా ! యిటుచూడుము. వృష్ణివరు శరాసారంబునఁ గీడ్వడియున్న పుత్త్రు రక్షించు నుద్దేశంబున శరగురుండు గురు కోపంబునఁ జనుదెంచుచున్నాఁడు.

నకు—అన్నా ! యిటులఁ బెంధూళి యెగయుచున్నది. కారణము తెలియకున్నది.

సహ—తెలియకేమి ?

మ॥ ప్రియశిష్యున్ గురుఁడెంతయున్ సిలుగులం ♦ బెట్టంగనుద్యుక్తుఁడై
పయిపైవచ్చుటఁగాంచి క్రోధమున దీ ♦ వ్యద్బాణ సంఘంబులన్
రయమారన్ బఱగించుచున్ నరుఁడుభా ♦ రద్వాజుఁడాఁకంగఁడాఁ
బుయిలోటన్ విడనాడివచ్చెనిదె సం ♦ పూర్ణప్రతాపంబునన్ ౫౦.

నకు—మనయర్జునునకు శిష్యునియం దెంతవాత్సల్యమో చూడుఁడు.

ధర్మ—శిష్యుఁడనియేనా ? ఆత్మబంధుఁడుగాఁడా? మానప్రాణములు మనయధీనముచేసి రాజ్యము నిప్పింపఁబూనిన మహాత్ముఁడుకాఁడా ?

భీము—భీష్మాదులుకూడ నాదిక్కునకే పోవుచున్నారు. పోయి నా గదకుఁ బందువుఁజేసెద. తమ్ములారా ! రాజుగారికి రక్షకభటులరై నిలువుఁడు. అన్నయ్యా! పనివినియెద (నిష్క్రమించును)

నకు—అన్నన్నా ! పాపము ! పాపము ! భీష్ముఁడెంత మహానీయమగు శక్తి మనసైనేయుపైఁ బఱగించుచున్నాఁడో చూడుము.

సహ—అవురా ! సాత్యకి ! సత్యపరాక్రమవంతుఁడవన్న నీవేకదా !

గీ॥ భీష్ముఁడుద్దామశక్తి నీ ♦ పేరడంపఁ
గాఁ బ్రయోగించినట్టి యా ♦ ఘనతరంపు
శక్తినేమెయి వంచిచే ♦ సాచిపట్టి
కొని యతనిదానగట్టిగాఁ ♦ గొట్టినావె ? ౫౧.

ధర్మ—ఈ సముద్దామంబగు శక్తిని మనము క్రీడియందును గనలేము. ఈవిషయమున శిష్యుఁడు గురునతిక్రమించినాఁడు. మనపార్థుం డు ద్రోణాచార్యునిఁ గ్రీడించి పాండవవాహినిం బడలువడఁజేయు చున్న పితామహు నుద్రేకంబుమాన్ప నేగుచున్నాఁడు.

నకు—ఆకురువీరులపోరు చూడ్కికి మిక్కిలి వెక్కసమగుచున్నది. తాతనుజూడుము.

గీ॥ ముసలివాఁడయ్యు యౌవనుఁ ♦ బోలెఁ గ్రూరుఁ
డగుచు మండలీకృతచాపుఁ ♦ డగుచుఁ జిత్ర
గతులను, రథపరిచారంబు ♦ గ్రాలుచుండ
నంపజడి నొక్కమొగి గురి ♦ యింపుచుండె. ౫౨.

సహ—అన్నయ్యా యక్షయతూణీరములు వెలితివడునేమోయను భయముపుట్టునట్లు శరలాఘవముఁ జూపించుచున్నాఁడు.

ధర్మ—తమ్ముఁడలసినట్టున్నది. అదిగో! యెడమచేతితో నారిసారించి శరసంధానంబుఁ గావించుచున్నాఁడు. మీరు వేగమే వలయునన్ని సైన్యంబులంగొని క్రీడికి సహాయముపొండు. తమ్మునికిఁ గాలుసేతు లాడకుండునట్లు బాణంబులు తాఁకుచున్నవి. అక్కటా మేనమఱందిడయ్యుటచూచి సహింపజాలకలఘ్వాటోపమున

మ॥ కొరడాచేఁగొని యొల్లెయుఁ గొఱల దృ ♦ క్కోణంబులన్నిప్పుకల్
దొరలన్ శత్రుచమూపతుల్ దెరలనెం ♦ తో కోపియై భీష్మపై
కుఱికెన్ జక్రధరుండు చాలునిఁక నీ ♦ యుద్ధంబువ్యర్థంబగున్
మఱఁదిన్ బ్రోచుటకైన నింతటియధ ♦ ర్మంబొప్పునే తమ్ముఁడా? ౫౩

మఱియు.

గీ॥ భక్తకోటికి ముంగొంగు ♦ పసిఁడియైన
దానవాంతకుఁ డీక్రియఁ ♦ దగవుమాలి
పనిని జేయుచున్నాఁడు ♦ ప్రతినవీడి
యనుచరులఁ బ్రోవనెట్టి పా ♦ ట్లయినఁ బొందు. ౫౪.

(కొంచెము పరికించి) వత్సా! భీభత్సా! మంచిపని చేయుచుంటివి. ఆరీతినే చిక్కఁబట్టుము. చిక్కఁబట్టుము. తండ్రిపరువును గాపాడితివి. తమ్ముఁడా! యటుచూడుము.

గీ॥ తగవుగాదని మెఱిగించి ♦ తగనరుండు
దానవారిని సూతకృ♦త్యమునఁ జొన్పి

యిద్దరును గూడి భీష్ముపై ♦ కేగుచుండ్రి
పేర్చితమకున్న కసియెల్లఁ ♦ దీర్చికొనఁగ. ౫౫

(తెర లో .)

గీ॥ ఇనుఁడు పడమటికొండపై ♦ కేఁగినాఁడు
పెరిగి యిరులెల్ల కడలవ్యా ♦ పింపఁదొడఁగె
రణము చాలించి యిఁకగుడా ♦ రముల నిద్ర
నొందఁబోవుఁడీ పాండవ ♦ యోధులార! ౫౬

ధర్మ—సహదేవా! సేనాపతి తగిన యాజ్ఞనే యొసంగుచున్నాడు. ఈ నాఁటి భీష్ముని యుద్ధ మెల్లరకు భరముగనే యున్నది. చెల్లరే! భీష్ముని నమ్మి మోసపోయితిమికద. నకులసహదేవులారా!

గీ॥ బాళిగలవాఁడు మనమల ♦ పైనటంచు
గఱకుటమ్ముల మనపైనిఁ ♦ బరపఁడంచు
నెంచితిమి కాని యి ♦ ప్పాటనెఱుఁగమైతి
మింక నీతని డీకొన ♦ నెవరుగలరు? ౫౭

ఇదుగో! జోదులందఱు నిటులనే వచ్చుచున్నారు.

[అంత భీమార్జున కృష్ణులు ప్రవేశింతురు.]

ధర్మ—తమ్ములారా!

కం॥ ఇంగలపుఁగంట శంభుఁడ
నంగుని భస్మంబుఁ జేసి ♦ నట్టులు నేఁడా
గాంగేయుఁడు మనమొనలను
గంగారుగఁ జేసినాడు ♦ కదనార్భటుఁడై ౫౮.

(కృష్ణునింజూచి) అయ్యా! తాళధ్వజుని సామాన్యరథికునిగాఁ దలంచి మోసపోయి యీరణంబున కియ్యకొంటి.

ఉ॥ తమ్ములఁ గుఱ్ఱలన్ బితలఁ ♦ దమ్ముల కుఱ్ఱల నాప్తమిత్ర జా
తమ్ములఁ జూచి చూచి యెటు ♦ ధారుణికోసము భీష్మబాణ పా
తమ్ములపాలు సేసెద? సు ♦ తారముఁ దప్పెను, నేఁటితోడ నా
తమ్ముల నల్వురం గలసి ♦ తాపస వృత్తిని సంచరించెదన్ ౫౯.

గీ॥ నేఁడు గాంగేయుచేఁబడి ♦ నీల్గెనయ్యొ
కరులు హరులును రథములు ♦ కాలుబలము
రిపులొ చెక్కు చెమర్పక ♦ రేగుచుండ్రి
లేదు జయకాంక్ష యింక లవ ♦ లేశమైన ౬౦.

కావున

ఉ॥ ఉర్వర నర్ధభాగము సు ♦ యోధను పాలొనరించి జోగినై
పూర్వపు రీతినే విపిన ♦ భూముల కేగి ఫలాశనుండనై
సర్వ మునీశులం గొలిచి ♦ శాస్త్రములన్నియు నేర్చికొందు నీ
యుర్వికిఁ గాను బందుగుల ♦ నూరక చంపఁగఁజాల మాధవా! ౬౧

పదుమూఁడేఁడులు తిరుగరాని యడవులం దిరిగిననాకుఁ గొదవ కాలమట్లు తిరుగుట యొక దుర్లభ కార్యముకాదు. భీష్ము నోడిచి పుచ్చంగల వాడని మనము వివ్వచ్చుఁ బెద్దయు నమ్మితిమి. నేఁడా నమ్మికవమ్మయ్యె.

కృష్ణు—కౌంతేయాగ్రజా!

ఉ॥ పోరుల దయ్యకుండుదురె? ♦ పోటరులైన నొకొక్క వేళ, భూ
భారమడంచు యత్నమునఁ ♦ బద్మదళేక్షణుఁ డెన్నిసారులో
వైరుల వాగురంబడి ప్ర ♦ భావముగోల్పడి దుఃఖమందఁడే!
వారలఁ ద్రుంచి పిమ్మట న ♦ పారసుఖాబ్ధిని నోలలాడఁడే! ౬౨

అదియునుంగాక.

ఉ॥ తొమ్మిదినాళ్లనుండి రణ ♦ ధూర్వహులౌ యభిమన్యు సాత్యకుల్
దొమ్మినిఁ బార్షదుం గలసి ♦ ద్రోణకృపాదులు పిచ్చలింప నొ

క్కుమ్మడి శత్రువీరుల ర ♦ ణోర్వి విశంకటవృత్తిఁగూల్చుటల్
వమ్మయిపోయెనే తుదకు? ♦ వారొకరోజున డస్సినంతనే. ౬౩.

అజాతశత్రూ! యీతలపోఁతలేల? తమ్ములు శ్రమఁజెందుటకు నోర్వఁజాలవేని యుద్ధప్రారంభమున దేవవ్రతుండు మీకొసంగిన వరముమాటఁ దలంచి యీరేయి రహస్యముగ నతనికడకుంబోయి తద్వధోపాయముం దెలిసికొని, యెల్లి యెల్లవిధములఁ బరాక్రమించునది. నీవు నిక్కంబుగఁ గినిసినఁ గౌరవసైన్యంబు లెట్లగునో తలపోయుము.

ధర్మ—మహాత్మా! సాత్రాజితీమనోహరా!

ఆ॥ వె॥ రాచపాడికాన ♦ రణమొనర్పఁగవచ్చుఁ
బైకివచ్చువైరి ♦ వ్రచ్చవచ్చుఁ
గాని చావునడిగి ♦ కపటకృత్యంబున
జన్మశత్రునైనఁ ♦ జంపఁజనునె? ౬౪

అందుఁ బితామహుని యెడల నట్టికృత్యంబుఁ జేయఁజాల.

భీము—అగ్రజా!

కం॥ చుట్టాలెందఱో నీకై
కట్టలు కట్టుకొనివచ్చి ♦ కదనములోనన్
గుట్టలుగఁ గూలుచుండిరి
కట్టా! యిటుచేయఁ గపట ♦ కార్యంబగునే? ౬౫.

అర్జు—అన్నా! ధర్మనందనా!

కం॥ మననెచ్చెలి మనచుట్టము
మనదొర మనకేడుగడయు ♦ మనమంత్రియునౌ
వనజోదరు మాటను గీఁ
టునఁబుచ్చిన విజయమునకు ♦ టొంపు ఘటిల్లున్ ౬౬.

కాన గోపాలదేవుని యాజ్ఞ శిరసావహింపవలయు.

నకు—అన్నగారు! మీకుం దెలియఁ జెప్పనంతటివారము కాముగాని యెట్టివారైనఁ బగతురతోఁ గూడినప్పుడు పగతురుకాక మఱియెవ్వరగుదురు? ఈకురుపాండవ సైన్యంబులలోఁ జుట్టాలు గాని వారెవ్వరు? దుర్యోధనుఁడు మాత్రము మనతోఁబుట్టువు కాఁడా? బాంధవ్యముం దలపెట్టినచో నీయుద్ధమునకే యవసరములేదు.

సహ—పెద్దన్నగారు.

ఆ॥ వె॥ తాత తాతయనుచుఁ ♦ దలపోయుదురుగాని
తాతచేత మనము ♦ తవిలినపుడు
తాతగారు మనలఁ ♦ దలఁదుృంప కుందురో!
తాతతండ్రిలేల ♦ ధాత్రిపునకు? ౬౭.

ధర్మ—ఆశ్రితపక్షపాతా! వీరిమాటలచే నాకేమియుఁ దోఁచుటలేదు.

ఆ॥ వె॥ ఓలమూసఁగొనక ♦ యుద్ధంబునకునేఁగి
శత్రుహననకేళి ♦ సల్పుమనుదొ
రేయిఁ బోయి చావు ♦ రీతిఁ దాతనడిగి
వేగుఁబోక ననికి ♦ నేగుమనుదొ? ౬౮.

నీవు శాసించినట్లు చేయుటకు సిద్ధముగనుంటిని.

కృష్ణు— బావా! ధర్మజా! యమమానుషవిక్రముండైన గంగాపుత్రునిచేతం గైదువుగల్గినో యొరులెవ్వరు వానిందాఁకఁ జాలరు. తాఁకిరో చిచ్చునందు శలభంబులవలె మగ్గుదురు. కానఁ దాతకడకు రహస్యప్రకారంబునఁ బోవుటయే యుత్తమము.

ధర్మ—భవచ్ఛాసనం బనతిక్రమణీయంబు. (నిష్క్రమింతురు)

(శీఘ్రగామి ప్రవేశము)

శీ—(నిట్టూర్పుపుచ్చి దీనస్వరముతో)

గీ॥ అస్తమించె భీష్మాదిత్యుఁ ♦ డస్తమించె
నస్తమించెను నీతిశా ♦ ర్యప్రసక్తి

యస్తమించెను బ్రహ్మచ ♦ ర్యవ్రవృత్తి
యస్తమించెను జంద్రవం ♦ శాచ్ఛకీర్తి. ౬౯

[దీనపాలుఁడు ప్రవేశించును.]

దీన—ఓయిబావా ! యిట్లడలుచున్నావు, రారాజున కేమయినఁ గీడు వాటిల్లినదా?

శీ—(పూర్వోక్త పద్యము ఁజదువును.)

దీన—ఎంతయాపద తటస్థించెను ?

ఉ॥ కావరమూని యంబపని ♦ కై తనపైకరుదెంచినట్టి కో
పావిల మానసుండయిన ♦ యాభృగురాముని త్రిళ్లకింతలోఁ
బోవనడంచినట్టి యరి ♦ భూప కుభృత్పవి ధారియే చిరం
జీవియటంచు నెంచితిమి ♦ చీరికిఁ గోకయొకండు గూల్చెనే ? ౭౦

శీ—ఆయంబ మాటఁ దలపెట్టకు. దీనికంతకుం గారణ మాయంబయే.

దీన—ఈసంగతి నేనెప్పుడు వినలేదే. కొంచెము విప్పిచెప్పుము.

శీ—ఏమిచెప్పుదును? మొదట మన విచిత్రవీర్య మహారాజుగారికిఁ బెండ్లి చేయు తలంపుతోఁ గాశీరాజు కుమార్తలైన యంబ, అంబిక అంబాలికయను ముప్పురు కన్నియలను స్వయంవరమున నెల్లరాజులనుంగెలిచి భీష్ముఁడు హస్తినా పట్టణంబునకుం గొని వచ్చుచుండ దారిలో వారిలోఁ బెద్దదియైన యంబ నిట్టూర్పువుచ్చి భీష్మునింజూచి

"ఉ॥ మానవనాథ నామనసు ♦ మగ్నముఁ జేదెను సాళ్వునందున
న్నానరనాథు పాలికి ర ♦ యంబునఁబంపుఁడు మీరలుం బరా
ధీన మనస్క నన్నుఁ గొని ♦ తెచ్చుట ధర్మమె?" యన్నభీష్ముఁడ
మ్మానినిఁ బంప నచ్చటికి ♦ మార్మొగ మూనెను సాళ్వుఁడంతటన్.

దీన—తనంతఁ దావలచి వచ్చిన ముద్దులాఁడిని నాతఁడేల బరిగ్రహింపక పోయెను?

శీ—పరులచే బల్మిని గొనిపో బడినందులకు.

దీ—అవురా! రాచవారలెంత పౌరుష శాలులు. తరువాత నేమి జరిగినది?

శీ—అమె తిరిగి భీష్మునింజేరి తమ్మునికి వివాహము చేయుమని ప్రార్థించి యాయనచేఁ దిరస్కరింప బడెను.

దీన—తరువాత సంగతి నాకుం దెలియును. పరశురామునిఁ దీసికొని వచ్చుటేకదా?

సీ—పిమ్మట నేమిజరిగెనో యెఱుంగవా? తనకోర్కె విఫలంబయ్యెనను రోషమున భీష్ము నెట్టులైన సాధింతునని చెప్పి తపస్సుచేసి ద్రుపద మహారాజునకు మొదటి కొమార్తయైపుట్టి యొక యక్షునిదయను బడంపడి కొడుకయ్యెను.

దీన—ద్రుపదుని పుత్రికా పుత్రులందఱు కారణజన్ములే. వానిపేరేమి?

శీ—వాని పేరే యెఱుఁగవా శిఖండి.

దీన—అవురా! శిఖండి! యెంతవాఁడ వయితివిరా! అయ్యోదైవమా! నీకంటెకి మాకురురాజొక్కఁడే కన్పడినాఁడా? ఓయీ! బావా!

చం॥ సురపతి సూనుఁడాదిరణ ♦ శూరుల నెల్లఁ గలంచి ఘోరసం
గరములఁ బేరుగన్న మన ♦ గంగకుమారుఁ డెటుల్ శిఖండిచే
నరిది బలంబు గోలుపడి ♦ యైదెను గౌరవు లేడ్వ వేదనా
భరమున జన్యరంగమున ♦ వ్రాలుచు బాణపరీత దేహుఁడై?

మఱియు.

ఉ॥ ఎట్టుశిఖండి భీష్ముపయి ♦ నేడ్తెఱఁజూపెను? ద్రోణశల్యులా
తట్టునలేరె? ద్రౌణియెట ♦ దాఁగెఁ? గృపుం డెడసొచ్చి వైరులం
గొట్టఁగ లేదె? శాత్రవులఁ ♦ గూల్చెడి వీరుఁడు తా శిఖండినిన్
మట్టక తక్కియేక్రియ "న ♦ నూజ్జా" నరింపుచు నుండెభీష్ముఁడున్ ౭౮.

శీ—మనగాంగేయునకు నొక వెత్తివ్రతంబుకలదు. అంగనాపూర్వులతో యుద్ధంబుచేయఁడఁట. అందుచే శిఖండిని నెదుటఁబెట్టికొని యతని కార్ముకముమాటున గాండీవముంచి నిశితతీవ్రామోఘబాణపరంపరను బఱఁగించి యర్జునుఁడు భీష్మునింబడవేసెను.

దీన—ఎప్పుడును ధనంజయుని విక్రమంబు వ్యాజయుక్తమే. దేవవ్రతుని వ్రతంబుమాట పాండవులకెట్లు తెలిసినది?

శీ—నిన్నటిపోరున భీష్మ విజృంభణంబు సహింపలేక పాండవులెల్లరు పుల్లవడి లేఁతమొగంబులనుండఁ గృష్ణుఁడు శాంతనవుకడకుఁగొంపోవఁ గాళ్ళమీఁదఁబడి వధోపాయము నుపదేశింపుమని వేఁడికొనిరఁట. అంత నమ్మహనీయుఁ డీసంగతిఁదెల్పెను.

దీన—తాతగారెంత పక్షపాతి. స్వచ్ఛందమరణము గలవాఁడయ్యునిట్టియకార్యము చేసెను. వీని పక్షపాతయుద్ధమునకన్న గర్ణుని యుద్ధమువలన వేయిరెట్లు లాభము కల్గెడిదె.

ఉ॥ ముప్పులఁబెట్టిరాజుల ౹న ♦ మోనమ' యంచరి వెట్టఁజేసె నా
కిప్పుడితండుగల్గఁ గొాద ♦ వేమియటంచుఁ జమూపతిత్వముం
జప్పున నిచ్చినందులకుఁ ♦ జావెఱఁగించుచుఁ జచ్చెనక్కటా!
కప్పయెలుంగు పాముగుటఁ ♦ గౌరవభూపతి మోసపోయెఁగా. ౨౫

భీష్మ పతనానంతర మేమిజరిగినది?

శీ—అప్పుడిరువాఁగులవారు తత్సమయ శమ్మితక్రోధులై పితామహుపాలికిం జనుదెంచిరి. అంతతాత బాణవేదన సహింపలేక రూక్షభూభాగంబున శయింప లేనని చెప్ప రారాజు తాతయందు హత్తినబత్తిచే నత్తమిల్లుటకు సుతిమెత్తని శయ్యలు తల్గడలుగొని రానాజ్ఞనొసంగ నలంతినవ్వుతో మనమనితో నిట్లనియెను.

దీన—ఎట్లు?

శ్రీకృ—

ఉ॥ సంగరరంగమందు బహు ♦ శస్త్రపరీతుఁడనై శయించునా
యంగసుఖాను భూతులకు ♦ నక్కట! కౌరవరాజ! తూలికా
సంగములైన తల్గడలు ♦ శయ్యలు గూడవటంచుఁ గ్రీడిదిః
క్కుంగన నాతఁడుం దెలిసి ♦ కొంచరు దెంచెను జాపహస్తుఁడై. ౭౬

దీన—వచ్చి యర్జునుఁడు చేసిన కార్యమేది?

శ్రీ— కం॥ తలయెత్తిపట్టి తూఁపుల
నలుగడలను నాల్గునుంచి ♦ నైపుణ్యముతో
నలుఁగులఁగొన్నిటి నిటునటు
కలయఁబఱచి యంపసెజ్జ ♦ గానొనరించెన్. ౭౭.

దీన—ఇదియంతయు నర్జునునిమహత్వంబుఁ బ్రకటించి ధార్తరాష్ట్రులచే సగభాగ మిప్పించుటకుఁ జేయుయత్నము. తరువాత.

శ్రీ—తరువాత తాతయిట్టులనియె.

ఆ॥ వె॥ నీరువట్టుకతన ♦ నిలువంగఁ జాలను
మనమలార! సుగుణ ♦ మాన్యులార!
పావన తరమైన ♦ పాతాళగంగను
దెచ్చిదాహమిపుడె ♦ తీర్చరయ్య. ౭౮.

దీన—ఎవరు తెచ్చిపెట్టెదరు? తాతగారికోసము పాతాళగంగ భూలోకమునకు వచ్చునా?

శ్రీ—ఎవరున్నారు! విజయుఁడుతప్ప?

దీన—ఆఁ, ఆఁ, ఆఁ, ఎట్లు కొనివచ్చెను?

శ్రీ—పర్జన్యమంత్రి మభిమంత్రించి,

గీ॥ ఉడుముతోలు వ్రేళ్ళను నారి ♦ నొడిచిపట్టి
బాణపుంఖంబు చెవిఁదాఁకు ♦ వఱకులాగి

కాశ్యపీదిక్కు వీక్షించి ♦ గాడనేయు
ధారగావచ్చెఁబొంగిపా ♦ తాళగంగ. ౭౯.

దీన—పార్థునిదివ్యాస్త్రమహిమకు ద్రోణభీష్మాదులుకూడఁ జాలనట్లున్నారు. తరువాత, తరువాత.

శ్రీ—ఇంతలో సూర్యుఁడస్తనగంబుఁజేర నాఁటికి, గురుపాండవులు యుద్ధముఁజాలించి తమతమగుడారములకుంబోయిరి.

దీన—ఈ మహామహుని మరణముచే రణము చేయఁగలమను నాశకౌరవులకుండొఁగ బెండువడియుందురు. పాండవులు కౌరవులచే జయింపఁబడరుసుమీ.

శ్రీ—గెలిచినను గెలువకున్నను యుద్ధంబుచేయుట మానుదురా? భీష్ముఁడుపోయినాఁడను శోకంబు పొందకుండ రాధేయుఁడు మన యోధావళి యుల్లంబులుల్లసిల్లఁ బ్రధనభూమికిరాఁగలండు.

దీన—అట్లయినచో నీదినంబునుండి పోరు బెట్టిదమగును.

శ్రీ—ఏమి యట్లనుచుంటివి?

దీన—ఈపది దినంబులనుండి పాండవపక్షంబుననున్న పేరెక్కినబల్లిదుఁడొక్కఁడయిన మడిసెనా? అంతయుఁ బక్షపాతయుద్ధమే. ఇంతకు సేనానాయకత్వ మెవరికిచ్చెదరో!

శ్రీ—శరగురుఁడులేఁడా? భీష్మునితరువాత భీష్మునియంతవాఁడు.


(తెరలో)

శా॥ గాంగేయుండు శిఖండిబాణముల సం ♦ గ్రామంబునంగూల ను
త్తుంగా స్తోకసమస్తవాహినికిఁదో ♦ డ్తోద్రోణుఁబట్టాభిషి
క్తుంగావించె సుయోధనుండు రిపులన్ ♦ దూలింప నుద్రేకియై
భంగంబొందెదరింకఁ బాండవులు గా ♦ వన్ లేరు వేవెవ్వరున్. ౮౦

చం॥ ననుఁగని దుర్మదంబున ర ♦ ణస్థలిపీడకయుండెనేని, వై
రినివహ ఘస్మరుండయిన ♦ క్రీడియు దగ్గరనుండఁడేని, నం
జెనకినవారి నెల్లరను ♦ జీలిచిధర్మజు నేనొకండనే
కనికరమేది పట్టియొస ♦ గంగలవాఁడను నోసుయోధనా! ౮౧.

శి—అదిగో! ద్రోణాచార్య కంఠస్వరము వినవచ్చుచున్నది. చమూపతిత్వమిచ్చినందులకయి ప్రీతుండై ధర్మజుఁబట్టియిచ్చెదనని శపథంబు చేయుచున్నాఁడు. శంఖారావములు వీతెంచుచున్నవి. యుద్ధము ప్రారంభమగుచున్నది. మనముకూడఁ జేతనయినంత సహాయము చేసెదమురమ్ము.

ధీన—మంచిది. పద, పద (నిష్క్రమింతురు).



కురుక్షేత్ర సంగ్రామము.

తృతీయాంకము.

రంగము. యుద్ధభూమి.

[సుయోధనుఁడు ప్రతీహారితోఁ బ్రవేశించును]

(తరువాత నందకుని ప్రవేశము.)

నం—ఓయీ! ప్రతీహారీ! దేవరవారికి నారాకఁ దెల్పుము.

ప్ర—నందకా! రణరంగముననుండి వచ్చుచుంటివా యేమి?

నం—నీ కెందులకు? దేవరవారికి నారాకఁ దెల్పుము.

ప్ర—ఇంత తొందరగా వచ్చుచుంటి వేల?

నం—రాజుగారికి యుద్ధవార్తలు వినిపింపవలయును. త్వరగా నారాకఁ దెలియఁజేయుము.

ప్ర—అటులయినచోఁ దెలియఁజేసెద. (సు. చేరి) దేవా! వాకిట మన నందకుండు వేచియున్నాఁడు.

సుయో—త్వరగా లోనికిఁ గొనిరమ్ము.

ప్రతీ—చిత్తము. (నిష్క్రమించును.)

నంద—దేవా! వందనము.

సుయో—నందకా! యుద్ధవార్తలేమి?

నంద—మహాప్రభూ! అట్లుమీచే ననుజ్ఞాతుండనయిపోయి రణాంగణముఁ జేరుతరి మనవారు గరుడవ్యూహమును బాండవులు మండలార్ధవ్యూహమును బన్నికొని యొకరిపైకినొకరురవడించిరి. మనసైన్యంబున నభిమానశౌర్యధనులైన త్రిగర్తులు సవ్యసాచిం బిలిచికొని యొక్కటియుద్ధమునకుం బోయిరి. అంతఁ గుంభసంభవుండు సంరంభవిజృంభణారంభుఁడై తనప్రతిన నెఱప వివిధాస్త్రింబులు పరగించుచుఁ బాండవ వరూథినీముఖంబుల శిలీముఖంబులనోనేసి తాఁకునంతఁ దుండఁబులు ఖండింపఁబడిన కొండల పిండువలెఁబడు వేదండతండంబులును, శిరములు నఱకఁబడిన ధరనొఱగు హరినికరములును, రథాంగములు వికలాంగములైన నడంగు శతాంగములనై యొక్క నిమిషమాత్రంబున సమిత్తలమున, నెత్తురుతేరులు, ప్రేవులప్రోవులు, పొట్టలగుట్టలు, రెట్టల తిట్టలు, డొక్కలచెక్కలు, పిక్కలప్రక్కలు నెక్కడ చూచినఁ జూడ్కికి వెక్కసంబు గలిగించెను.

సుయో—నందకా! పాండవులలో నొక్కఁడైన నాచార్యుఁదల పడలేదా?

గీ॥ గురుఁడునిజముగా విల్వాని ♦ కుపితుఁడైనఁ
బాండవేయులుగారు ది ♦ క్పాలురైనఁ
జేతిలావును జూపుచుఁ ♦ జెనకఁగలరె?
ప్రాణమో! మానమో! యెడఁ ♦ బాయకుండ.

తరువాత, తరువాత.

నంద—దేవా! యవధారు. తరువాత కౌంతేయుఁకు మూలబలంబైన పాంచాలురలోనుండి సత్యజిత్తు తేఁచువిధంబునఁ జెలరేఁగి నెత్తుటందోఁగినకత్తిచే గురునికుత్తుక నుత్తరింపనెత్తిన కినుకఁ జను దేర నాకత్తిని ముత్తునియలుగావించి యొక్కవెడంద వాలి

యమ్ముగ భూమిపై వానినిసత్త్వమిల్లఁ జేసి ధర్మసుతుపై శరదముఁ దో లించెను. అతఁడు ద్రోణుని చూపుతో శరాసారంబు తన్నుఁదాఁకిన సమర పరాఙ్ముఖుఁడయ్యె.

సుయో—నందకా!

గీ॥ పుట్టినప్పటి నుండియు ♦ నిట్టివాఁడె
కయ్యమునకన్న నేదుకు ♦ కఱచినట్లు
పాఱిపోవుచు నుండును ♦ బైసిమాలి
ధైర్యశాలి యెవండన్న ♦ ధర్మరాజె. 2

తరువాత, తరువాత,

నంద—తరువాత నోదేవా!

గీ॥ జ్ఞాతి పడుటకు సైరింపఁ ♦ జాలకంత
నంతకుని చూపులను బోలు ♦ నట్టితూఁపు
గమిని ద్రోణుని నెమ్మేన ♦ గాడనేసె
సూర్యదత్తుఁ డవార్యసు ♦ స్థైర్యుఁడగుచు. 3

అంతనాచార్యుఁడు కసలు రెట్టింపఁ గనుబొమలు ముడివడుచుండ మండిపడి తనకుఁ జేఁజిక్కిన పెక్కు నారాచము లొక్కుమ్మడి ప్ర యోగించి వానిశిరము నేలకు డొల్లనేసి పాండవాగ్రజుని పిఱుం దన చనియె.

సుయో—తరువాత, తరువాత, యెవ్వరైన నడ్డుపడిరా ?

నంద—తరువాత నోదేవా! ధర్మజుఁడు పట్టుపడెఁ బట్టుపడెనను నార్పు టెలుంగులు నింగిముట్ట నెక్కడనుండియో సాత్యకి దుర్వారా టోపమునఁ బాండవయోధులం గూర్చుకొని యాచార్యుని దిక్కు మొగంబై, కుంభసంభవా! యంతటబోక నిలునిలుమని యదలించి తాఁకెను.

సుయో—అబ్బా!

కం॥ ఎక్కడ పాండవ సైన్యము
చిక్కువడునో యక్కడకును ♦ జేరి మనదడం
బుక్కుచెడి స్రుక్కఁగూల్చును
జక్కాడగ నొడ్డులేరు ♦ సాత్యకి ననిలో.

తరువాత, తరువాత.

నంద—సాత్యకియే లేనిచో ధర్మజుఁడుపట్టుపడెడివాఁడే. ఇట్లు తన పనికినడ్డమైనాఁడను క్రోధమున సింహనాదము చేసి యయ్యోథవరుని సింహకేతన మొక్కబాణ విపాతమున భూపతితంబుఁ జేయ నాతఁడదరిపడి నాల్గు విశిఖంబుల వాజుల యుబ్బడంచె

సుయో—అవురా! గురునితోడఁ గూడ సమసమర విహారము చేయు చున్నాఁడు.

నంద—తరువాత నోప్రభూ! ద్రోణాచార్యు లొక్కబాణంబుతో దత్త్వాతుని కంఠమును వింటినారింద్రెంచి నాల్గుబాణంబుల విరథునిం జేసియార్చె.

సుయో—నందకా! యాచార్యుని ధనుర్విద్యానైపుణి యిప్పుడుగదా విదితమగుచున్నది.

ఉ॥ పాండవులేము చిన్నపుడు ♦ పంతములాడుచు బంతులాడ నం
దొండొకనూతిలో బడిన ♦నూరక చూచుచు నున్ననీమహా
త్ముండట కేగుదెంచివడి ♦ తోనొక బాణము దానగ్రుచ్చి వే
ఱొండుతదీయ పుంఖమున ♦ నుంచుచు బంతిని దీసియీయఁడే. ॥

అప్పుడేకదా యీమహాత్ముండు మాకాచార్యుఁడయ్యె. తరువాత సంగతి విన్పింపుము.

నంద—తరువాతనోదేవా! శైనేయుండు విరథుండగుటకు సహింపజాలక ధర్మజ భీమ నకుల సహదేవ శిఖండి ధృష్టద్యుమ్న చిత్ర

సేన సేనాబిందు సురవర్మ పార్థక్షేమ చేకితాను లొక్కపెట్ట ద్రోణాచార్యుం బొదివిరి.

సుయో—(తొందరగా) గురునకుం దలకడచి పాండసేన నెవ్వరు తాఁకలేదా? కర్ణాదు లేమిచేయుచుండిరి?

నంద—దేవా! మీనమ్మిన బంటగు కర్ణుఁడొంటిగ నిజనామాంకిత బాణజాలంబులఁ బగతుఱఁ గాండిశీకులం జేయఁ దొడంగె.

సుయో—(ఆత్రముతో) యింతమంది యతిరథమహారథులతో నొక్కఁడేక్రియఁ బోరుచేయఁగల్గె.

నంద—మహారాజా! యాచార్యులవారు విజృంభించి యొకనిచాపంబుఁ దుంచుచు నొకని రథ్యంబుల నొంచుచు నొకనిరథంబును గూల్చుచు, నొకనిసారథిని జీల్చుచు, నొకని కేతువుఁ దుత్తుమురుం జేయుచు నందఱి కన్నిరూపులయి పోరునెడ మనసేన భగదత్త పురస్సరంబుగా గురునికి బాసటయై సూరెలనిల్చె.

సుయో—భగదత్తుఁడు విజృంభించెనా యేమి?

నంద—దేవా! మఱచితి, మఱచితి, నేఁడుభగదత్తుని శుండాలము బారింబడి బ్రతికినవాఁడొక్కఁడు లేఁడు

సుయో—ఓయి నందకా!

మ॥ జనకుంజంపిన కృష్ణునెట్టులయినన్ ♦ సాధింపఁగానెంచి పో
రొనరింపన్ మనపక్షమైన భగద ♦ త్తోద్యత్ప్రతాపంబుసై
పనుసీ పాండవ సైన్యమందు నొకఁడె ♦ వ్వాఁడైననున్నాఁడె?యా
తని శుండాలము భద్రజాతిదగుటం ♦ దాఁకోర్వరాదెవ్వరికిన్ ౬.

నంద—అట్టిప్రతాప శాలికూడఁ బాండవశౌర్యాగ్నికి శలభరూపుఁడై నాఁడు.

సుయో—అవురా! యెట్టి వెట్టిదము వింటిని.

గీ॥ వైష్ణవాస్త్రంబు భగదత్తు ♦ పాలఁగలదు
తత్ప్రయోగంబుచేత నే ♦ దారినేనిఁ
జాకతక్కెడువారలు ♦ జగతిలేరు
పాండవులు చావ కెట్టుల ♦ బ్రతికినారు ?

నంద—దేవా ! భగదత్తుఁడు కోల్తలచేసి తన సుప్రతీకనామకరటీంద్రము నరులపయిఁదోల దానిముందు భీమాదుల యాటోపము వితథంబుగాగ వితాకుంజెంది పాండవులు బెండువడియుండ సాత్యకి పటురయమున నెదిరించి నాల్గుబాణంబులను నాగజమున్బిట్టేసెను.

సుయో—అవురా ! సాత్యకీ! యెక్కడచూచినను నీవే, నందకా! తరువాత నేమిజరిగెను ?

నంద—అంతనో మహాప్రభూ ! యానాగజము బిట్టురయమ్మున

గీ॥ రథ్యములతోడనస్త్రశ ♦ స్త్రములతోడ
సాదితోడ నానాసాహస ♦ శాలితోడఁ
దేరుఁబైకెత్తి విసరుచుఁ ♦ బాఅవైవ
నతఁడులంఘించె భువికి న ♦ త్యద్భుతముగ ఆ.

సుయో—"పాపీచిరాయు" వన్నట్లు సాత్యకి మొండిబ్రతుకు బ్రదుకనైయున్నాఁడు. పదపడి యేమిజరిగెను?

నంద—

మ॥ అభిమన్యాదులుకూడ నాకిరటిశ ♦ క్త్యాటోపముల్ సైపలే
కభయోద్రేకముఁజెంద, సైన్యములుదుః ♦ ఖంబందగాండీవియు
గ్రభసోదంచిత లీలవచ్చిఘన దై ♦ ర్యస్థైర్యగాంభీర్యుఁడై
యుభయముందాఁకెనునాత్మవాహినిముదం ♦ బెంతేనినుప్పొంగఁగన్

సుయో—నందకా ! సంశప్తకులెట్లు రానిచ్చిరి ?

నంద— తన్నెదిరించిన సుశర్మాదులఁ దీవ్రమార్గణవిద్ధాంగులఁజేసి సోలించివచ్చెను.

సుయో—అనంతర వృత్తాంతమేమి ?

నంద—గీ॥ వచ్చివచ్చుటలోనె తీ ♦ వ్రమగు బాణ
మేన్గుమొకమును నుచ్చిపో ♦ నేసెఁబెలుచ

సుయో—దానిచే నాగంధసింధురమేమి చేయలేదా?

నంద—గీ॥ కన్నుమూసుకపైఁబడెఁ ♦ గరియునంత
కృష్ణులిద్దరు చచ్చిరఁ ♦ కేకపుట్టె. ౧౦.

కానికృష్ణుని సారథ్య నైపుణ్యంబున నాకరికరాఘాతంబు నిష్ఫలంబయ్యె. అంత భగదత్తుండు గుపితుండై నాల్గుతోమరముల నాకృష్ణులపైఁ బఱగించెను.

సుయో—పిమ్మట యేమియయ్యె?

నంద—పిమ్మటనో దేవా! భగదత్తప్రయుక్తమైన తోమరములఁ దుత్తమురుంజేసి యర్జునుఁడొక యమ్మునెమ్మున నాటించె. దానసతండు తనచేనున్న సృణియందు వైష్ణవాస్త్ర మహామంత్రంబు నారోపించి యిదిగో! చచ్చితివి చచ్చితివని క్రీడిపై విసరివ్రేసెను.

సుయో—(ఆత్రముతో)దానసర్జునుఁడు చచ్చెనా? లేదా?

నంద—ఇంతలోఁ గృష్ణుఁడు తనమేను విజయుమేనున కడ్డముఁజేయ నమ్మహాసాధనంబు నవాంబుజమాలికయై కృష్ణునురమున వ్రేలాడె

సుయో—(దుఃఖముతో) ఔరా! కృష్ణా ! యింతనీతిమాలిన జన్మమేమిరా ?

ఉ॥ పార్థుఁడు నేను నీకడకు ♦ వచ్చియు భారతయుద్ధమాసహా
యార్థమురమ్మనంగఁ గద ♦ నావనియూరక యుండుమంచు నీ
పార్థవబాణ ఘాతమునఁ ♦ బార్థుని ద్రుంగక యుండఁజేసితే?
వ్యర్థుఁడవీవు నీఁదలచి ♦ నంతనెవచ్చును బాతకమ్ములుఁ ౧౧

గీ॥ తల్లియాయశోదాదేవి ♦ కల్లతనము
వెన్నతోఁబెట్టి నినుఁబెంచి ♦ పెద్దచేసెఁ
బొట్టకూటికిఁ దలపోయు ♦ బుద్ధిగాని
నీకు ఋతమేల ? వ్రతమేల ? ♦ నింద్యచరిత ! ౧౨.

క్షత్రియోచితమైన న్యాయయుద్ధ మొనరించి చచ్చినను జచ్చెదను గాని నీవంటి భగ్నవ్రతుని నాశ్రయించుటకు ధర్మజుఁడనుగాను, తరువాత సంగతియేమి ?

నంద—తన యమోఘసాధనము విఫలంబగుట విషణ్ణుఁడైయుండ విష్వచ్చుఁడు పవిసమ శితాంబకంబున నయ్యేన్గు నేయఁగొమ్ములూడుకొనుచు నది నేలద్రెుగ్గతిల్లంబడుచుండ మఱియొక ప్రదరమున భగదత్తు శిరఃకర్తనం బాచరించె.

సుయో—అక్కటా మిత్రమా ! యసురరత్నమా !

గీ॥ తండ్రిపగఁదీర్పఁ జనుదెంచి తండ్రివోలెఁ
బగతుచేతిలోఁబడి మిత్తి ♦ పాలువడితె?
కాలగతి నిలఁ దప్పింపఁ ♦ గలరెయొరులు ?
మూలవిధి చెట్టలను మన ♦ పాలద్రోచె ౧౩.

నందకా ! గతించినవానింగూర్చి విచారించిన నేమిఫలము ? తదుపరి నేమిజరిగెనో చెప్పుము.

నంద—భగదత్తుఁడు కూలిన విరిగిపారు మనసైన్యంబులం బురికొల్పుచున్న ద్రోణుఁజూచి వచ్చితిని.

(తెరలో.)

కం॥ దడములురెండును నలసిన
వడువునఁగాన్పించెఁ గానఁ ♦ బవరము చాలిం
చుఁడునేఁటికి తేపకడనె
కడగుదమందరము ఘోర ♦ కదనముసేయన్ ౧౪.

సుయో—అదిగో! యాచార్యుని కంఠస్వరము. మనము కర్ణాదులం గలసికొందము. (నిష్క్రమింతురు)

రంగము:—స్కంధావారము.

[భానుమతి.]

భాను—(నిట్టూర్పువుచ్చి) అక్కటా! పదుమూఁడు దినంబులనుండి యెడతెగక కయ్యాటము సాఁగుచున్నది కాని యింకను జయాపజయముల నిర్ణయింప వలనుగాకున్నది. భరతవంశంబున నెట్టెట్టి వింతలు పుట్టుచున్నవి. ఈయన్నదమ్ముల పోట్లాటను నీప్రపంచమునందున్న రాజులందఱు చనుదెంచి ప్రాణంబులు కోలుపోవు టేలొకో! లేనిపోని సాక్కుఁగల్పించికొని పాండవులిట్లు పెనంగు టెందులకో! సిగ్గువదలి చెయిసాచి యాచించిరికదాయని యైదుగురికి నైదూళ్ళనిచ్చి చక్రవర్తిగారైన యుద్ధమును మాన్పించలేకపోయిరి. ఈయన్నదమ్ముల పోరాటమునందు దైవసమానుఁడైన తాతగారుకూడఁ బరమపదమునకు నేగిరఁట. అక్కటక్కటా! కలికాలమాసన్నమైనది. కలిచిహ్నము లప్పుడే కన్పించుచున్నవి. లేకున్న న్యాయపక్షమున యుద్ధము చేయుచున్న తాతగారికిట్టియవస్థ యేలకలుగును? (స్మృతి నభినయించి) కాదు. కాదు. పాండవులకు రాజ్యమిప్పించుటకై చావెఱిగించి యిట్లయ్యెనఁట. అయ్యో! కలికాల మాసన్నమగుటచే నెంతసుగుణవంతులుకూడ దుర్గుణవంతు లగుదురు కాఁబోలు. ఇట్టికార్యమును దాతగారు చేయవలసినదేనా? (కొంచెముపరికించి) అదిగో! ప్రాణనాథుఁడు వచ్చుచున్నాఁడు. ముఖము దీనభావమును సూచించుచున్నది. నేఁడేమికీడు విందునో! మనము చేయిపెట్టి కలఁచినట్లున్నది.

[సుయోధనుని ప్రవేశము.]

భాను—(లేచి యెదురేగి)ఆర్యా! మీ మొగము దీనభావమును జెప్పకయె చెప్పుచున్నది. ఈదీనురాలు విన నర్హమైనచోఁ దెలియఁజేయఁ బ్రార్థించుచుంటిని.

సుయో—(బిచ్చవడి మౌనమున నుండును.)

భాను—ఆర్యా! యేమిది? మాటాడరు. నాకుమఱింత దిగులె క్కువగుచున్నది.

సుయో—(తనలో) అక్కటా! యేమని చెప్పుదును. పుత్రమరణ మునుజెప్ప నుంకించుచున్న కఠినాత్ముఁడనైతి.

భాను—నాథా! నేవినఁగూడదా? యూరకుండిరి.

సుయో—ప్రేయసీ! యేమని (డగ్గుత్తికపడి యూరకుండును)

భాను—ఏలినవారు ధైర్యమవలంబించి సెలవిండు.

సుయో—ప్రేయసీ! యేమనిచెప్పుదును. నేఁటియుద్ధమున మన లక్ష్మణకుమారుఁడు.

భాను—(తనలో)అక్కటా! యెంతబెట్టిదము విననుంటిని.

సుయో—వీరస్వర్గముఁ జూఱఁ గొననేగెను.

భాను—కట్టా! యెట్టిదారుణవార్తను వింటిని, హాలక్ష్మణకుమారా! నవఖండంబులఁ బాలించు సార్వభౌమునికి గాదిలికొమరుండవై దిక్కుమాలి యుద్ధభూమిని నొంటరిగనుంటివే! హా! కన్నతండ్రీ! హంసతూలికా శయ్యలఁబరుండి నిదురపట్టలేదను నీవు కటికభూమిని నెట్లు దీర్ఘనిద్రపోవుచుంటివి? కుమారా! యీపాడుయుద్ధంబు నీకొఱకే వచ్చినదా?

సుయో—ప్రేయసీ! దుఃఖింపకు, దుఃఖింపకు.

భాను—నాథా! యెటుల దుఃఖింప కుందును? తలఁచికొన్నకొలఁది కన్నకడుపగుటచేఁ దఱుగుకొని పోవుచున్నది. అయ్యో! ప్రాణేశ్వరా! యెవరికొఱకు మీరింత శ్రమపడి రాజ్యంబు నార్జించుచుంటిరో యట్టిపుత్రరత్నము, పెన్నిధానము, కీర్తిశేషుడయ్యె. ఇఁకమీకు నీయుద్ధమేల, జయమేల, రాజ్యమేల?

సుయో—ఏమంటివి ? కుమారునింజంపిన పాండవసేనా సముద్రమ్ము నింకింపకుండఁగనే దుర్యోధన బడబాగ్ని శమించునా ? ఎవరినిగా నెంచితివి. గదావిక్షేపమాత్ర విత్రస్తీకృత త్రిభువనుండని యెఱుం గవా ?

భాను—ఎందుకువచ్చినయుద్ధము? పదుమూఁడు రోజులనుండి యెడ తెఱపిలేకుండ జరుగుచున్నది. దీనికిఁ దుద మొదలున్నట్టు కన్పిం చదు. వంశోద్ధారకుఁడైన ముద్దులకొడుకుగూడఁ బోయెను, మనరాజులెందఱో చనిపోవుచున్నారఁట. ఒకయైదూళ్ళనిచ్చిన మీకేమితక్కువగును ?

సుయో—ఒక యైదూళ్ళనీయలేకేమి ? భాగము లేదంటినిగాని భర ణములేదంటినా ? మనరాజులు చచ్చుచున్నారంటివి. ఇంతవ ఱకు మనపక్షమునకన్న వారిపక్షముననే నాశన మెక్కువగుచు న్నది. పాండవసైన్యంబులు పలచనై నామమాత్రంబుగా ను న్నవి. అదియునుంగాక నేఁడెట్టికార్య మాచరించితిమో యె ఱుఁగుదువా ?

భాను—ఆర్యా ! నేనెఱుంగను, సెలవిండు.

సుయో—సాధ్వీరత్నమా !

తే॥గీ॥ ఎవనిఁ బాండవ వంశమ్ము ♦ నెల్లనుద్ధ
రించునని కుంతిసుతులు ద ♦ లంచినారో ॥
యట్టియభిమన్యు, సర్వవీ ♦ రాగ్రగణ్యుఁ
జంపితిమి నేఁటిసమరమున ♦ శఫర నేత్రి! ౧౫.

భాను—మనోహరా ! యభిమన్యుకుమారునిం జంపిన మనలక్ష్మణ కుమారుఁడు బ్రదికివచ్చునా ! అయినను బిల్లవానినిం జంపినందు లకే యింతసంతసము నొందుటకుఁ గారణమేమి ?

సుయో—ఓసీ తెలిసిమాలినదానా ? పాండవులనుగూడ సమానదుఃఖభాజనులనుగాఁ జేయకూరకుందునా ? అయినను వాఁడుపిల్లవాఁడని తలపోయుచుంటివా ? ఆచార్యులవారిచే నిర్మింపఁబడి పరులకభేద్యమయిన

గీ॥ తమ్మిపూమొగ్గరము వితఀ ధంబుఁజేసి
ద్రోణహార్దిక్య గౌతమ ♦ ద్యుమణితనయ
కుద్రనాయకాశ్వత్థామ ♦ మహితరథుల
వచ్చినేలకు, గోలకుఁ ♦ దెచ్చినాఁడు. ౧౬.

భాను—ఇంతటి బలశాలులతోనే యుద్ధముఁ జేసినాఁడా? ఒక్కఁడైన నిటువంటివాఁడు చాలఁడా? (విచారముతో) హా ! లక్ష్మణకుమారా ! నాకడుపున నింతచిచ్చు పెట్టిపోయితివా ! ఈజన్మమున నవ్వులూరు నీమొగంబును గాంచలేనుగదా ? హాకుమారా!

సుయో—అర్ధాంగీ! వనటంబొందకుము. ఎంతయేడ్చినను లాభములేదు. తరువాతవృత్తాంత మాలింపుము. కర్ణుసాహాయ్యమే లేనిచో మేమందఱము వానిపాలు కావలసినవారమే. ఉదరిపాటునఁ గర్ణుఁడు విల్లునుము, నొకఁడు సూతుని, నొకఁడు గుఱ్ఱములను నొకఁడు రథమును జక్కాడియలయించి చంపితిమి. ఇఁకఁబాండవుల జయించుట యొకలెక్కలోనిదికాదు. ఇతఁడే పాండవసేనల కెల్లఁ దలకట్టు.

భాను—నామాట యెటులయినవిని సంధిచేసికొనుటయే యుచితము.

[ఆతురతతో సైంధవుఁడు ప్రవేశించును.]

సైంధ—(వనవుచు) బావా ! సుయోధనచక్రవర్తి !

కం॥ అక్కట ! నేఁజంపితినే
తెక్కలిదైవంబ యెంత ♦ తెచ్చెను కనుమా !
యెక్కడి యుద్ధమువచ్చెను ?
జిక్కితి నేనింకఁ బరుల ♦ చేతికి భూపా! ౧౭.

సుయో—బావా! యీయాక్రందనమేల? ఏమిజరిగినది?

భాను—అన్నయ్యా! యింతయధైర్య పడెద రేలా?

సైంధ—బావా! యభిమన్యునిఁ జంపినది నేనా?

సుయో—అదియెందులకు? జరిగినసంగతి యేదియోచెప్పుము.

భాను—అన్నగారు! నెమ్మదిగానంతయు మీమఱఁదిగారికిఁ జెప్పుఁడు. మీయిక్కట్లులన్నియుఁ బాపఁగలఁడు.

సైంధ—బావా! యభిమన్యునిఁ జంపినది నేనేనా?

సుయో—ఎందుకు?

సైంధ—ఎవరో నాకుఁజెప్పుము.

సుయో—నీవుకాదులే.

సైంధ—అదిగో! నీవుకాదులేయనెదవు.

గీ॥ మొగ్గరముఁ జొచ్చి తోడ్పడఁ ♦ బోవుచున్న
యనిలపుత్రాది యోధుల ♦ కడ్డుపడితి
నింతియే, యభిమన్యుఁగ ♦ న్నెత్తియైన
నొక్కమాఱైనఁ గంటినే? ♦ యుర్వరీశ! ౧౮.

సుయో—ఇప్పుడా గొడవలన్నియు నీకేల? నీకుఁగల్గిన దుఃఖకారణ మేదియో తెలియఁజేయుము.

సైంధ—గీ॥ ద్రోణు దుర్మంత్రమునను గ ♦ ర్ణుండువిల్లుఁ
దునుమ యోధులెల్లరు పాడి ♦ దొఱఁగిబాలుఁ
డైన యభిమన్యుఁ జక్కాడి ♦ రంతెకాని
చెపుమ యాజాడ నేను వ ♦ చ్చితినె భూప? ౧౯

భాను—(తనలో) ఈయన యేకారణము చేతనో భయభ్రాంతుఁడై నట్లు కన్పడుచున్నది. (ప్రకాశముగా) అన్నగారు! ఎవరుచంపిన

నేమి? పోయినకార్యము పోవనిండు. బావగారిపక్షమున యుద్ధముచేయుచుమీరు మాత్రమితరులను జంపక యూరకుందురా! అట్లయిన యుద్ధమున కేలపోదురు?

సైంధ—సోదరీ! పక్షపాతపుమాటలు మాటలాడకుము. నేనభిమన్యునిగంట నైనఁ జూడలేదు. నేను భీమాదులతోఁ బోరాడుచున్న నాతండె నాల్గుబాణములు నావీఁపునఁగుచ్చె. నెత్తురు కఱడుగట్టి యెటులున్నదో చూడుము.

భాను—అప్పుడైనఁ జూడలేదా?

సైంధ—చూడలేదు. భీమాదులే గ్రుచ్చిరనుకొని వారిమీఁది కురవడించితిని.

భాను—అన్నగారు? అభిమన్యుకుమారుఁడు గ్రుచ్చినట్టెట్లు తెలిసినది?

సైంధ—నాకేమి యబద్ధము చెప్పవలయునని కోరికా? కొంచెము సేపటికి ముందున్నవాఁడు వెనుకబాణములు గ్రుచ్చుట యసంభవమనితోఁచి యభిమన్యుఁడను కొంటిని. బావా! యింతకుఁ జెప్పవైతివి.

సుయో—అగును మేమే చంపితిమి.

సైంధ—అట్లయిన నాక్రీడి నామీఁకఁబడుటకుఁ గారణమేమి?

సుయో—అర్జునుఁడు నిన్నేమిచేసెను? మేముంటిమి. భయమేల చెప్పుము.

సైంధ—ధర్మజుఁడభిమన్యు మరణమునుగూర్చి చెప్పినతోడనే ధైర్యంబుతూలి సోలి యెట్టకేలకుఁ దెప్పిరిలి భుజంగముచందమునరోజుచు నేమేమియో చెప్పఁబోవ వేలదాటిన సముద్రంబువలె దుఃఖంబు పొంగిపొరల గ్రుక్కిళ్ళు మ్రింగుచు నఱచేతఁగంట నీరొత్తుకొని ధర్మజుఁజూచి యిట్లులనియె.

మ॥ తనుజాతుఁ బసిబిడ్డ, బాలు మదిలోఁ ♦ దర్కింపకాచార్యము
క్తనిశాతాంబకపంక్తికిం బెగడి ప ♦ ద్మవ్యూహనిర్భేదనం
బొనరింపంగలఁడంచుఁబంపితివె? యె ♦ య్యో! కట్టి సూత్రంబులిం
తనెనీకుంబరిపూర్తియయ్యెనె? వృథా ♦ తండ్రీ! యనింగూలితే? ౨౦

భాను—ముత్తెమువంటి కొడుకుపోయిన నర్జునుఁడు పనవుట సహజమే.

సైంధ—అంతలో నూరకున్న నేవడలవలసిన పనియేమున్నది?

సుయో—తరువాత నేమిజరిగెను?

సైంధ—అన్యాయయుద్ధమున మనజోదులు పెక్కురు తనకుమారు నొక్కనిఁ జంపిరని విస్పష్టంబుగా విన్నవాఁడై విస్ఫులింగముల గములు కన్గవనుండి చిటిలిపడుచుండ కనుబొమలు ముడివడుచుండ లేచి.

"చం॥ కొడుకునుమీరుప్రోచుకొలఁ ♦ కుఁ జనుచుండినఁ బొనకంబులోఁ
బుడకవలెఁ దగుల్కొనిమి ♦ ముంగడిపోవఁగ నాఁగుసైంధవుఁ
గెడపెద సూర్యుఁడస్తగిరి ♦ కింజనకుండఁగఁ జంపలేనిచోఁ
దొడిబడకుండగాండివము ♦ తోఁబడిచచ్చెద నగ్నిలోపలఁ" ౨౧.
అని యిట్లు ఘోరతర ప్రతిజ్ఞఁబట్టెను.

సుయో—(సవితర్కముగ) బావా! యూఅడుము, ఊఅడుము. ఇది మనకు సంతోషసమయముగాని దుఃఖసమయము గాదు.

సైంధ—అంతటితో విరమింపక మరల

"గీ॥ ప్రాణములమీఁదితీపిచేఁ ♦ బ్రధనభూమిఁ
దొలఁగిచనకుండెనేని మి ♦ మ్ములనుజేరి
శరణమనఁడేనిమచ్చర ♦ శక్తిచేత
నెల్లిసైంధవుతలభూమిఁ ♦ ద్రెళ్ళనేతు" ౨౨.

అని కంపితాధరముతోఁ పలికెను. (కన్నీరు విడుచుచు) బావా! హా స్త్రీపురీశా!

చం॥ దురమున ద్రోణకర్ణముఖ ♦ దుర్దమయోధులవిండ్లమాటునం
దిరవుగనున్నవానిని సు ♦ రేంద్రకుమారుఁడె కాదు లోకపా
లురు సయితమ్ము వెన్నదిసి ♦ లోలఘనాస్త్రము లేయలేరు మీ
కరుణకుఁ జేతులొగ్గఁగల ♦ కాలముపచ్చెను గౌరవేశ్వరా! ౨౩.

ఇదియంతయు నాకెందులకు?

గీ॥ విల్లునమ్ములు రణభూమిఁ ♦ బెట్టినేను
సింధుదేశంబువోయెదఁ ♦ జింతఁదక్కి
విజయుప్రతిననిందొరులుద ♦ ప్పింపగలరె?
క్షాత్రమని చెప్పియిచ్చట ♦ చావనేల? ౨౪.

కం॥ బావా! సెలవిప్పించిన
నేవగవిడిసింధుదేశ ♦ మేగెదనిపుడే
నావాక్యము లాలింపుము
కావలసిననుంచుకొనుము ♦ ఘనసైన్యములన్ ౨౫.

సుయో—బావా! మనము సంతోషించ వలసిన సమయమున దుఃఖించెద రేలా? ఎల్లియెల్లవిధముల నాచార్యముందిడుకొని యర్జునుని ప్రతిజ్ఞాభంగ మాచరింతుము. దాన నాతండు మడియును, దానిచేఁ బాండవులెల్లరు మ్రందఁగలరు. నామాటవిని ధైర్యంబుఁ జిక్కఁబట్టుము.

భాను—అన్నగారు! యుద్ధమున మరణములు సంభవింపకుండునా? ఎవరో చంపెదమన్న మాత్రముననే భయపడవలసినదేనా?

సైంధ—నన్నిచటనుండి వృథాచావుమనెదవా? ఎవరికి వచ్చినవారికిం దెలియఁగలదు.

భాను—మీ బావగారి ప్రాణమున్నంతవఱకు మీకట్టి విపత్తును రానిచ్చెదరా?

సుయో — బావా ! యీసంగతులన్నియు నీకేల ?

మ॥ గదచేతంగొనికాలుఁబోలెనముద ♦ గ్రస్ఫారశౌర్యంబుమైఁ
గదనక్షోణినినిల్వనన్నొకఁడుతా ♦ కంజాలునే? యర్జునుం
డెదిరించఁగలవాఁడె?నమ్ముము భయం ♦ బేలా ? కటా క్షాత్రముల్
మదినిట్లారడిపుత్తువే ? రిపులపై ♦ దోశ్శక్తిఁజూపింపవే ౨౬

ఉ॥ క్షత్రియజన్మమెత్తియును ♦ జావునకిట్లుభయంబుఁజెందినన్
శత్రులునవ్వకుండుదురె ? ♦చావనఁబెండ్లిసమానమంచుస
త్క్షత్రియులెల్లఁదొల్లిరణ ♦ కౌతుకమొప్పధరాతలంబునన్
శత్రులఁజంపితాముపడి ♦ చావరె ? వెన్కడుగేయకుండఁగన్. ౨౭

ఇంకనునీకు భయంబుతీరదేని నాచార్యునికడకుంబోయి యాయన యాజ్ఞానుసారంబుగ నడతము, పోదమురమ్ము. (భాను, చూచి) దేవి! యాచార్యుని కడకుఁబోయెద సెలవిమ్ము.

భాను — మరలనొకసారి కరుణింపవలయును. (నిష్క్రమింతురు.)

[ధర్మజ సాత్యకుల ప్రవేశము]

ధర్మ — వృష్ణికులావతంసమా!

ఉ॥ కట్టనికోట, త్రవ్వనియ ♦ గడ్తయు, సాత్యకి గల్గఁబార్థులన్
జుట్టని వేలనేనియును ♦ జూపఁగరాదని ధార్త రాష్ట్రులున్
జుట్టము లెంతయుందలచు ♦ చున్నదమకంటికిఁ గూర్కలేకయుం
డ్రట్టివిధంబు నీదివస ♦ మాహవభూమిని జూపఁగావలెన్ ౨౮.

అక్కటా ! నిన్న,

కం॥ బాలుండాలము చేయం
జాలండని యెంచకకట ! ♦ సౌభద్రురణ
వ్యాలోలుఁజేసి యొక్కట
కోలుపడమె ద్రోణుచేత ♦ గుణరత్ననిధీ ! ౨౯.

దానఁ గ్రీడి కుపితుండై ప్రతినఁబట్టుటయు, నేఁడు కౌరవసైన్యము దరియఁజొచ్చి పోవుటయు మీకే విదితంబు. (అని కన్నీరునించు.)

సాత్య—ధర్మపుత్త్రా! యింతమాత్రమునకే యింత భయపడవలసిన పనియేమున్నది?

ఉ॥ ఏటికిసంశయంబు? నళి ♦ నేక్షణుతోఁజని యున్నక్రీడికే
నాఁటికిలోటు లేదనుచు ♦ నమ్ముము మీదు విరోధుఁ గ్రూరా
ఘాటపరాక్రమస్ఫురణఁ ♦ గండలురాల్చి, ప్రతిజ్ఞదీర్చి స
య్యాటలతోడవచ్చి విన ♦ యంబుగమీకు నమస్కరించెడున్. ౩౦

ధర్మ—ఇదియంతయు నెఱుంగుదు, నైన.

మ॥ శకటవ్యూహము శత్రువీరులకు దు ♦ స్సాధంబుగాఁబన్నిచా
పకరుండై మొగఁ గాచియున్నగురురూ ♦ పంబుం గనుంగొన్ననే
రికిఁగంపంబుజనింపకుండు? నటులో ♦ ర్మింజూడు మామూర్తిచూ
డ్కికివ్రేగై కనుపట్టె నింకమనకే ♦ కీడ్పాటు వాటిల్లునో! ౩౧.

అదియునుంగాక కురుసైన్య సాగర మగాధంబు. అందుఁగలజోదులు నేఁడుప్రతిజ్ఞాభంగ మాచరింప మచ్చరంబునఁ బెచ్చు పెఱిఁగి వివ్వచ్చుతో విచ్చలవిడి యుద్ధమాచరింతురు.

కం॥ నీనెచ్చెలి నీగురుఁడొగిఁ
దానొకఁడే మొగ్గరంబు ♦ దరియంజొచ్చెన్
బోనిమ్ము దేవదత్త
ధ్వానమువినఁ బడదేమొ ♦ వైరిధ్వంసీ! ౩౨.

కాననేమైన నెడరు పుట్టెనేమోయని కొందల పడుచుంటి.

సాత్య—గురువరా! ఊరా యనుచితంపుఁ జింత లేల?

చం॥ రథియఁట కాలకేయముఖ ♦ రాక్షసఘస్మర బాహుశాలి, సా
రథియఁట సర్వలోకపరి ♦ రక్షణశీలుఁడు కృష్ణమూర్తి, త

ప్రథమఁట పితృహాత్రుని కృ ♦ తజ్ఞతఁ దెల్పుఫలంబు, మీదనో
రథమఁట దీర్పకున్నె ? కురు ♦ రాజసమూహము లెన్నివచ్చినన్.

గీ॥ కృష్ణసారథ్యమే లేక ♦ క్రీడిమున్న
విమతసంఘంబు లనుగూల్చి ♦ విజయుఁ డయ్యెఁ
గృష్ణ సారథ్యమే కల్గి ♦ క్రీడియున్న
భండనంబన లెక్కయే ? ♦ పార్థివేంద్ర ! ౩౮.

కావున వగఁదక్కియుండుము.

(తెర లోఁ గలకలము.)

ధర్మ—వృష్ణికుమారా! యదిగో పాంచజన్యధ్వని.

ఆ॥ వె॥ ముద్దుమఱఁది డస్సి ♦ పోవుట న్సైఁపక
యనియొనర్పఁబోలు ♦ దనుజ వైరి
యదియుఁ గాక యున్న ♦ నరుదెంచునే యిట్లు?
పాంచజన్య రవము ♦ పార్థశిష్య ! ౩౯

సాత్య—మహాత్మా ! పాండవ జ్యేష్ఠా !

చం॥ ఇలఁగల యోధులందు నొకఁ ♦ డేని ధనంజయుఁ డేయు బాణపం
క్తులు తెరలించి వాని మెయి ♦ దూసిచనంగను ప్రేయశక్తుఁడే
వలవదు లేనిపోనివల ♦ వంత మురాంతకుఁ డుండె నైనమీ
తలఁపునొనర్చువాఁడ భుజ ♦ దర్పము పెంపున మీదుపంపునన్. ౩౬

ధర్మ—మాధవానుజా! నీవుచేయవలసిన సహాయమేమున్నది ?

ఆ॥ వె॥ బండిమొగ్గరమ్ము ♦ బడలు వడఁగ జేసి
తమ్ముకుఱ్ఱఁ గదిసి ♦ తత్క్షణమ్ము
సర్వమీవుచూచి ♦ సంకువొత్తుమునాకు
డెందమందు కుందు ♦ డిందువడఁగ ౩౭

సాత్య—మీయాజ్ఞచేయుటకన్న నాకవిలంఘనీయమగు కార్యమొం

డేదిగలదు? అయిన నేఁటియుదయమున ధనంజయుఁడు నన్ను మీరక్షణమునకు నియోగించినాఁడు దానంజేసి మిమ్ముఁవిడచిపోవుటకు వెనకాడుచుంటిని.

ధర్మ—నారక్షణమునకు నీవెంతమాత్రము శంకించవలసిన యవసరములేదు.

మ॥ మనసేనాపతి యజ్ఞవేదిగురుఁజం ♦ పంబుట్టఁగాలేదె? యూ
తనియాటోపముసైఁపవచ్చునె? మహో ♦ త్సాహ! భీముబాహాబలం
బునుహైడింబుని విక్రమంబలఁతులే? ♦ పొమ్మీ నృపం ద్రోణుఁడి
ట్టనఁగాలేఁడు స్వసైన్యమధ్యమమునం ♦ దశ్రాంతమే నుండెదన్ ౩౮

గీ॥ గురునియెడలఁగల్గు ♦ కూర్మినివెలిఁబుచ్చఁ
దగినవేళవచ్చె ♦ ధార్తరాష్ట్రి
విపులరాజ్య మదము ♦ వేగంబ హరియింపు
సంగరాంగణమున ♦ శాసితారి ౩౯

సాత్య—దేవా! యజాతశత్రూ! మీపనుపుఁజేయుటకు భృత్యునకు నింతతటిమి, తటిమిచెప్పవలయునా? ఏనాఁడు మీపక్షమున యుద్ధముచేయ నియ్యకొంటిమొ యానాఁడే మామానప్రాణంబులు మీయధీనము చేసితిమి.

ఉ॥ పాఁడవవాహినిం గలరు ♦ ఫల్గునులిర్వు రటంచుఁదోఁపనే
భండనమాచరింతు జన ♦ పాలురనెల్లరఁ జక్కడంతు, నా
ఖండలసూతి దీవనలఁ ♦ గైకొనఁగల్గుదు, సంగరావనిన్
దాండవకేళి సల్పుదును ♦ ధైర్యవిలాస మహత్వసంపదన్ ౪౦.

మ॥ పటురోషంబునఁ గార్ముకంబుఁగొనిదోః ♦ పాండిత్య వైశద్య వి
స్ఫుటసింహాస్వన పూరితాఖిలనభో ♦ భూమీకటా హుండనై
చటులామోఘ నిశాతమార్గణగణ ♦ స్ఫారోగ్రహస్తుండనై
త్రుటిలోఁగర్ణసుయోధనాదులనుమ ♦ ర్దింతున్ మహోగ్రంబుగాన్

దేవా ! యుధిష్ఠిరప్రభూ !

శా॥ బాణంబొక్కటసూతునొంచి తురగ ♦ వ్రాతంబునుంద్రుంచి యు
క్షీణప్రౌఢిమతోడ వేల్పులదరన్ ♦ జెండాపడంగొట్టి యా
ద్రోణుంగీఁనిద్రోసిపుచ్చిపిదపన్ ♦ దుర్యోధనక్రూరని
ర్యాణంబుఁగలిగించి నేఁడె కదనం ♦ బంతంబుకావించెదన్ ౭౨.

ఇదిగో ! ప్రయాణ మగుచుంటిని, రథ్యంబుల నీరికిందిగిచి సాదికి నలసటఁదీర్ప నియోగింపుఁడు మీరు మాత్రము ద్రోణునితో నెక్కటికయ్యంబునకుఁ జోరవలదు.

ధర్మ—ఓరీ ! యెవఁడురా యక్కడ. ఈగుఱ్ఱంబులకు నీర్వెట్టి ప్రయాణోచితములుగఁ జేయుఁడు. (నిష్క్రమింతురు).

[కృష్ణార్జునుల ప్రవేశము.]

అర్జు—కృష్ణా ! నిన్న నేమియో చెప్పితివి. సైంధవజిఘాంసడోలాయితస్వాంతుఁడనైన నాచెవుల నొకమాటయేనియుఁ జొరినది కాదు.

కృష్ణ—నీ వెట్టు తద్వధ నాచరింపఁ గల్గుదువోయను చింతచే నస్వస్థుఁడనై నేఁబలికిన పలుకులిప్పుడు జ్ఞాపకమునకు రాకున్నవి.

అర్జు—బావా ! కృష్ణా !

గీ॥ విజయుఁడను పేరనుతికెక్కి ♦ విజయ మెల్ల
వ్యాజమునఁగైకొనెఁగిరీటి ♦ యన్ననోర్వఁ
గలనె ? నిన్న సూర్యునకుఁజ ♦ క్రంబునట్టె
యడ్డమిడినాకుఁదెచ్చితి ♦ వపయశస్సు. ౭౩.

కృష్ణ—చింతింపకుము. దుర్మార్గుల శిక్షించునప్పుడు కొంచెము చక్కటికాని మార్గమును దొక్కినను దోషము కానేరదు.

అర్జు—ఈనీతి సుక్షత్రియులమగు మాబోంట్లకుఁగాదు. పోనిమ్ము. నిన్న సైంధవునితల నంతసేపు వ్యోమమార్గమునఁ గ్రిందఁ బడకుండ

నడపించి తుదకు శమంతకపంచకమున నున్న వృద్ధక్షత్త్రియు దోసిటం బడ వేయించుటకుఁ గారణము సవిస్తరముగఁ జెప్పెదనంటివి.

కృష్ణ—శైశవంబున నొక్కనాఁడు సైంధవుఁడు బాలక్రీడలందనియుచుండ నశరీరవాణి యితండు యుద్ధంబున నేమఱియుండ శత్రునిహతుండగునని పల్క వృద్ధక్షత్త్రియుఁడువిని సరోషంబున నెవ్వఁడీ తనితల భూమింబడవైచునో యాతండు తత్క్షణంబ యీల్గునని శపించె.

అర్జు—అట్టులయినచో వృద్ధక్షత్త్రియుండు మడిసెనా ?

కృష్ణ—అగును. అందులకే నీచేనట్టు చేయించితిని.

అర్జు—అది యటుంచి నాసందియ మొక్కటి తీర్పుము. ధర్మజునిచే శాసింపఁబడి సైంధవవధోత్కంఠనున్ననాకు సహాయ మొసఁగఁ జనుదెంచుచు,

ఉ॥ కర్ణుఁడుద్రోణుఁడాదిగల ♦ కౌరవయోధులమారుతంబొగిన్
బర్ణసమూహముంబలెను ♦ బాఱఁగఁద్రోలి రణంబునందుసం
పూర్ణజయంబు నెల్లెడలఁ ♦ బొందినసాత్యకి సోమదత్తిచే
జీర్ణబలుండునై తుదకుఁ ♦ జేష్పడుటెల్లను నెందుచేతనో ౮౮.

కృష్ణ—సోమదత్తుండు యదుకుల భూషణుఁడయిన శినిచే నొకకాంతామణి స్వయంవరంబునఁ బరిభవింపఁబడి తపంబుచేసి శిని కాలధర్మమునందఁ దత్పౌత్రుఁడైన సాత్యకిందుదముట్టింపఁగల కొడుకును వరంబునఁబడసెను. అందుచేతనే భూరిశ్రవుండు సాత్యకిని జయింపగలిగెను.

(తెరలోఁ గలకలము)

అర్జు—

ఉ॥ మాధవ, మాధవా ! నిమిష ♦ మాత్రముచూడుము సేనవంక ను
న్మాథముతో నిషాదుఁగని ♦ మ్రాలుమృగంబులరీతి మచ్చమూ

నాథులుపారిపోయెదరు ♦ నాకునుభీతిజనించుచుండె నీ
యోధులెయిట్టిదుర్దశను ♦ నొందఁగఁగారణమేమియానొకో. ౭౫

కౌరవసేనామధ్యంబున సింహనాదతూర్యఘోషములు మొర యుచున్నవి. అదిగో! వేదికాపతాక యభ్రపథంబునఁ గ్రాలుచున్నది.

కృష్ణు—బావా! పాండవమధ్యమా!

ఉ॥ కృత్రిమవృత్తిసైంధవునిఁ ♦ గెడ్పఁగనిన్నను నేఁడుచూడుమా!
చిత్రపథంబుచేసెడిని ♦ జేతులతీటలుపోవద్రోణుఁడా
చిత్రరథప్రచార సుపి ♦ శేషముఁజూడుము నేఁటితోఁడని
ళ్యాత్రవకంబుఁజేయునని ♦ శంకజనించెడువైరిపుస్మరా! ౭౬.

నిన్న బావ నీచేతఁ గూలుటకు దుఃఖించి సుయోధనుండు ద్రోణుఁ జేరి ఘోటుమాటలచేఁ గుపితునింజేసియుండనోటు. అందుచేతనే నేఁడు దుర్నిరీక్ష్యమూర్తియై మన భూపాలుర ననేకుల నక్కల పాలు చేయుచున్నాఁడు. పోవుదీపము పెద్దదగునట్లు లీతనికిం గాలపరిపక్వమైనది. ఇమ్మహానీయుఁడి తరులచే నవధ్యుఁడు కాని మనము ధర్మజునిచే నొక్కయబద్ధమాడించితిమా కడతేర్పనగు.

అర్జు— ఏమని?

కృష్ణు—అశ్వత్థామ చచ్చెనని ధర్మజుండు పల్కిన నితండు సన్యస్త శస్త్రుండై మడియు.

అర్జు—బావా! మొదటినుండియు మనము నీతిమాలినయుద్ధము సేయుచున్నట్లు నామనంబు మిగులఁ బీడించుచున్నది. అయిననేమి చేయనున్నది? జోటికోఁ దలఁదూర్చి రోఁకటిపోటునకు వెఱవ నగునా?

కృష్ణు—భీమాదులతోఁగూడి ధర్మజుఁడిటుల నే వచ్చుచున్నాఁడు.

[ధర్మజ, భీమ, నకుల, సహదేవుల ప్రవేశము]

ధర్మజా ! చింతాక్రాంతుడవైనట్లు కన్పించుచుంటివి. కారణ మేమి ?

ధర్మ—కారణమా ? యెఱింగియునన్నడుగనేల ? నావల్లనేవినుటకు వేచియుంటివేనిఁ జెప్పెద నాలింపుము. ఎట్టెటో భీష్మాగ్నిఁ జల్లా ర్చితిమిగాని నేఁడునిప్పులుగ్రక్కుచు మనపైకురుకుచున్న ద్రోణు నింజూచిన నడలుపొడముచున్నది. ఈముదుసలిబాపనింగూల్చి సైన్యములం గాచుటెట్టులోయను భయంబు పీడించుచున్నది.

కృష్ణు—ఈయలంతి కార్యమునకే భయపడుచుంటిరా ? మీరుదలం చికొన్నచో ద్రోణాదులేమగుదురో చూడుఁడు.

ధర్మ—ఇప్పుడు నన్నేమి చేయుమందువు ?

కృష్ణు—కొంచెము వాక్సహాయము మాత్రమే చేయవలయును.

ధర్మ—ఏమని ?

కృష్ణు—

మ॥ సమసెఁ బాహుబలుండునీతనయుఁడ ♦ శ్వత్థామయంచున్ వచిం
పుముద్రోణుంగనిలేదయేనిననిలో ♦ భూపాలసైన్యాబ్ధి ని
క్కమయింకింపఁగఁగల్గునొక్కత్రుటిలోఁ ♦ గ్రౌర్యాగ్నిదీపింప నా
మము లేకుండఁగఁ జేసికొందువెనిన్ ? ♦ క్ష్మాపాలచూడామణీ ! ౪౭

ధర్మ—కృష్ణా ! దీనంగల్గు లాభమేమి ?

కృష్ణు—నమ్మందగినవాఁడు వినఁగూడని మాట చెప్పినప్పుడుకదా చ త్తునని నాఁడు ద్రోణుండు నీతోఁ జెప్పినది.

ధర్మ—రుక్మిణీమనోవల్లభా !

మ॥ కులవృద్ధున్ సరిదాత్మజున్ గెడపి సం ♦ కోచింపకున్నారు, పీ
ర్లటంచున్ మము గేలిచేయుటకునా ♦ రంభించితేమాధవా ?

ఖలులైనంగురుఁబొంకులాడిచదువం ♦ గానోర్తురే? యిట్టిమా
టలనేమాత్రమయేనినేవిననుకం ♦ ఠంబిప్డు ఖండించినన్ ౪౦

(తెరలోఁ గలకలము)

కృష్ణు—పాండవాగ్రజా ! మేఘగంభీరక్వణనంబు ననుకరించు ద్రోణు
గుణారావంబు కర్ణకఠోరమై, గర్భనిర్భేదమై, వినవచ్చుచున్నది.
అదిగో ! మరలవినుము.

ఉ॥ శంఖమునొత్తి ద్రోణుఁడు వి ♦ శాంపతిభీకరసైన్యముల్ మహా
శంఖముగావిదల్చెడి స్వ ♦ సైన్యము బోవగదే "శరీరమా
ద్యంఖలుధర్మసాధన" మఁ ♦ టన్న నెఱుంగవె ధర్మపుత్ర? నిల్
శృంఖలబద్ధుఁజేయుగురుఁ ♦ డీయనృతంబు వచింపకుండినన్ ౪౧

ధర్మ—శకటాసురభంజనా ! అనృతముపల్క నోరాడకున్నది. అం
దు గురు వ్యాజయుద్ధమునఁ జంపుట మహాపాతకంబుగాదా ?

అర్జు—అన్నా ! ధర్మనందనా !

మ॥ గురునింజంపుట పాతకంబనియెఱుం ♦ గుల్ వాసుదేవుండు, ప
ల్వురునీచుట్టలు నీయనుంగుభ టులీ ♦ పోరంబడన్ సైఁపకే
సరణిందా నుపదేశమిచ్చెనుభవ ♦ త్సామ్రాజ్యముంగోరి, భూ
వరనామాటల నాలకించియు రణ ♦ వ్యాపారముల్ నడ్పుమీ ౪౦.

ధర్మ—తమ్ముఁడా ! సురరాజకుమారా!

చం॥ ఎదుటిశిఖండి చేతఁగుల ♦ వృద్ధునిభీష్మునిఁబోరి లోపలన్
జదిపిరబద్ధమాడి గురుఁ ♦ జంపిరిపాండవులన్నదుర్యశం
బుదలధరింపలేను వన ♦ భూములలోమునివృత్తి గాలముం
బవిలముగాగఁబుత్తువిఁకు ♦ వందలపోసితి రాజ్యభోగముల్ ౪౧.

సహ—అన్నయ్యా !

చం॥ అసమునరాజులిందఱిని ♦ నాహవభూమికిఁదోడితెచ్చి, ఘో
రసమరమింతగానలిపి ♦ బ్రహ్మవిదుండు, మహాత్ముఁడైన తా

తననుయఁజూచి తుట్టతుద ♦ దర్పముడించుటపాడియే? "వ్రత
బుసెడినదక్కువద్దెషల ♦ ముగా" మనకిప్పుడు రామచంద్రమా! ౫౨

కృష్ణు—అజాతశత్రూ! సకలము పోవుపట్ల నొక యబద్ధమాడిన నీ
కేమి కొదవ ?

ధర్మ—దనుజఘస్మరా ! నానోరాడకున్నది. నన్నేమి చేయుమందువు

కృష్ణు—పోనీ, దీనినయినఁ జేయఁగలవా ?

గీ॥ ఇపుడుకనన భీముచేఁజచ్చె ♦ నిందువర్మ
భీమకరటియశ్వత్థామ ♦ పేరుగలది
దాని మిషఁజేసికొని ద్రోణు ♦ దరికిఁజేరఁ
జని వచింపుమశ్వత్థామ ♦ చచ్చెననుచు ౫౩.

ధర్మ—కృష్ణా! యేమంటివి ? నెపమునఁ జెప్పుమంటివా ? కార్యసా
ఫల్యము కొఱకేకదా యిట్టులాడుమనుట? నా నోరాడకున్నది.
నన్ను బలవంతపెట్టకు.

భీము—మాధవా ! యేల యీ మహాత్ముని బ్రతిమాలుటలు.

గీ॥ చేతిలావునుజూపి చ ♦ చ్చెదమురండు
యుద్ధమన్నఁ జచ్చుటగాక ♦ యొండుగలదె ?
అందఱము చావఁదనకను ♦ వైనయట్టి
దానిఁ జేయగలండులే ♦ ధర్మరాజు ౫౪.

ధర్మ—వాసుదేవా ! మాలోమాకీ కొఱకొఱలేల. నన్నడవికన్పి
భీమునిఁ బట్టాభిషిక్తునిం జేసియేలింపుము.

భీము—

మ॥ కలయోధావళి ద్రోణుబాణములద్రు ♦ గ్గంజూచి రక్షింపఁగ
ల్లలుపల్కవలెనంచుఁ దానడవులె ♦ ల్లందిర్గనుండెంగదా !
"కలియో గంజియో ద్రాగువార"మచటన్ ♦ గంజాక్షు వేర్వేఱను
మ్ముల నెచ్చోటననుంపకుండవనభూ ♦ ముల్ చేరఁగాఁబంపవే ! ౫౫

తనకున్న యడవులు మాకు లేవా! నిజముగా వీరికి గురువధయే యిష్టము లేకున్న నాఁడు ద్రోణవధప్రికార మేల యడుగవలయును? నేని దెపోరికిఁ బోవుచుంటిని. (నిష్క్రమించును).

(తెర లో)

ఉ॥ కట్టలుకట్టలై పడెడుఁ ♦ గౌరవసైన్యము దైత్యబాణసం
ఘట్టన నింక నొక్కక్షణ ♦ కాలములో మఁగియుఁ గరణంబు, హా!
యట్టిఘటోత్కచుండు కద ♦ నావనిఁ జచ్చెను గర్ణశక్తిచే
నిట్టటుతూలిపోవఁగను ♦ నిప్పుడె ధర్మజురాజ్యకాంక్షలున్ ౫౬.

ధర్మ—(విని) హా ఘటోత్కచ కుమారా!

చం॥ మునుపభిమన్యుఁడుం దివికి ♦ బోయినయంత నె. నిన్ను నమ్మి భం
డనమొనరించుచుంటిమిక ♦ టా! శతవర్షములింతలోనె నిం
డెనె తనయుండ నీకుఁ? గడు ♦ డెప్పరమైన యరణ్యవాసముం
బొనరుచుకు వేళ మా వన ♦ భూములఁ జేసిన సాయమల్పమే? ౫౭.

హా! పితృభక్తితత్పరా! పరభటభయంకరా?

చం॥ స్వజనముతోడ ఘోరపరి ♦ సర్యలలోఁదిరుగంగలేక యు
న్న జళుకుఁ దీర్చి యమ్ములజ ♦ నంబులు మెచ్చ వనంబులందు నీ
బుజములు కాయగాయునటు ♦ మోసితివయ్య కుమారరత్నమా!
నిజముగ నిన్ను నేమఁటతు ♦ నే? శతవర్షములెన్ని యేగినన్ ౫౮.

ఔరా! కర్ణా! కర్ణా! యెంత చేసితివి? వంశోద్ధారకులైన పుత్రు లనిర్వురన్ నీపొట్టను బెట్టుకొంటివే! మాధవా! యిఁక నాలస్య మెందులకు?

గీ॥ నేటిఁతోడఁ గర్ణు ♦ నేను చంపుటో కాక
కర్ణుచేత నేను ♦ కలనఁ దెగుటో
సంభవించు నిజము ♦ చాపంబు నిటు దెమ్మి
చాపమేల? వాలు ♦ చాలునాకు. ౫౯.

కృష్ణ—ధర్మజా! ముందు ద్రోణాగ్నిఁ జల్లార్చినఁగర్ణు భస్మీభూతునిఁ జేయుటకు మనయర్జునుఁడున్నాఁడు.

ధర్మ—అందుకునన్నేమిచేయుమనెదవు ?

కృష్ణ—ఇదివరకుఁ జెప్పినకార్యమే.

ధర్మ— అదిమాత్రము నేఁజేయఁజాలను.

(మరల తెరలో)

ఉ॥ అల్లుగ కోసమై ద్రుపద ♦ యక్కట! కూలితె? మచ్ఛరాహతిన్
ద్రెళ్లితివే విరాట? యిఁక ♦ దెబ్బనల్లునిఁజూడఁబొమ్ము నా
వల్లనడంగనేల? యుప ♦ పాండవులార! తొలంగిపొండు; నా
భల్లమొకండునేర్చునన ♦ పాండవముఁబొనరింపనిద్ధరన్ ౬౦

కృష్ణ—వింటివా? ధర్మజా! యాముదుసలిజన్నిగట్టు ప్రేలుటలు. పూజ్యులైన విరాటద్రుపదులు నీకై వచ్చి మడసిరికదా! ఇఁక నైన మిగిలినవారింగాపాడుము.

ధర్మ—(తనలో) నావల్లనేకదా వీరు పదమూఁడేండ్లడవుల బడరానికష్టముల నెల్లఁబడిరి. అబద్ధమాడియైన వీరికి సుఖము గలిగించుటయె యుత్తమము.

(తెరలో)

ఓరినాచాట, జాల్మఁడా, మారుతపుత్రా! నీచే మాయశ్వత్థామ చచ్చునా? అయిన సత్యవాదివైన నీయన్ననడిగెద. ఓయి ధర్మజా! మీభీమునిచే మాయశ్వత్థామ గూలెనా?

కృష్ణ—ధర్మనందనా! యిదియే మంచిసమయము. మమ్మందఱఁ గాపాడుము.

ధర్మ—చిత్తము, (బిగ్గరగా)

గీ॥ విపులదోర్గర్వలసితుఁడౌ ♦ భీముచేతఁ
జచ్చెనయ్యయశ్వత్థామ ♦ (డగ్గుత్తికతో) స ఁమజంబు
(తెరలో)
అకట! యయ్యో! కుమార! నీ ♦ వరిగినావె?
దివిజనగరికినన్నిట ♦ దించిపెట్టి ౬౧.

కృష్ణు—ధర్మజా! ఇఁకమనము కృతకృత్యుల మయ్యెదము. పోదము రండు. (నిష్క్రమింతురు.)

(అశ్వత్థామ ప్రవేశము.)

అశ్వ—

శా॥ ఓకర్ణా! యిటులేలపోయెదవు? నీ ♦ యుత్సాహమేమయ్యె? శ
ల్యా! కాల్కొద్దిపలాయనంబుతగునే? ♦ హార్దిక్యయిట్లైతివే?
వీఁకంజూపుముమామ, మామ, యిటునీ ♦ వేపాఱిపోనుంటివే?
నీకర్మంబిదిమేమిరోశకుని? ఔ ♦ నీ నిల్వుకర్ణాత్మజా ౬౨.

ఛీ! ఛీ! యిందొక్కఁడుగూడ మాటాడ యత్నించుటలేదే? అయ్యో! అయ్యో! రారాజుకూడఁ బరువెత్తుచున్నాఁడే, యువరాజా! దుశ్శాసనా! నీవైన యన్నకు ధైర్యము చెప్పరాదా?

మ॥ తగునేయిట్లుసుయోధనా! పరువిడకఁ ♦ ధైర్యంబు నూల్కొల్పుమీ
వ గతంబేమియొచెప్పుమిట్లగుటక ♦ శ్వత్థామ యున్నాఁడులే
పగవారిఁ సమయించియీపుడమి ♦ కింబట్టంబునీఁగట్ట నేఁ
దెగటార్తుఁబగదీర్తు వేమరలుమా ♦ దీనత్వమింకేటికిఁ ౬౩.

అయ్యయ్యో! యెంతవెట్టినైతి. త్రైలోక్యాతీత బాహు విక్రమ కళాపారంగతుఁడును, నిఖిలాస్త్రశస్త్రమంత్రతంత్రరహస్యవిధిజ్ఞుఁడును, గౌరవచమూపతిత్వపట్టాభిషిక్తుండును, గురురాణ్ణవరత్నఖచితదేదీప్య మానమకుటఘటితచరణ కమలుండును, నైన

ద్రోణాచార్య భుజబలావష్టంభ పరిరక్షితంబైన యీ సైనిక
వారితంబునకు నేనేల ధైర్యము చెప్పవలసివచ్చెను?

(అశ్వసేనుని ప్రవేశము.)

అ. సే.—హా ద్రోణాయనీ! ద్రోణాయనీ! రక్షింపుము, రక్షింపుము
(అని కాళ్ళపైఁ బడును).

అశ్వ—నాయనగారి సారథియైన యశ్వసేనుఁడా?

శా॥ ముల్లోకంబులు పోరివఁజాలిన మహా ♦ త్ముండైన మాతండ్రియే
కల్లోలంబులు చెందకుండదొరలం ♦ గాపాసుచుండంగనా
కాళ్లంగూలఁగనేల? యీకరణి శో ♦ కంబందఁగా నేటికిం?
బెల్లల్లాడెడి నుల్లమెల్లఁగతమే ♦ మీ చెప్పవే మా సారథీ? ౬౪।

అ. సే.—ఇంకను మీతండ్రిగారెక్కడ?

అశ్వ—ఛీ యమంగళవాక్యములు చెప్పకుము.

చ॥ భుజబలసారసంపదను ♦ బోటరియైన కుమారు బాసటన్
ద్రిజగము లెక్కఁబెట్ట నరు ♦ డెంచిపయింబడి మూఁగినన్ సరే
గజిబిజిఁ బొందకుండబల ♦ గమ్ములనమ్ములఁ గూలఁజిమ్ముచున్
విజయము చేకొనంగలుగు ♦ వీరుఁడు ధీరుఁడు నాగురుండిలన్. ౬౫

అ. సే.—కుమారా,

శా॥ అన్యాయంబుగఁ బాండవేయులదె మీ ♦ యాచార్యు మీతండ్రినిన్
సన్యస్తాస్త్రునిఁ గూల్పఁజేసిరలఘృ ♦ ష్టద్యుమ్ను చేసక్కటా!
దైన్యారంభము గల్గెనేఁటికిమహా ♦ త్మా యేమియో కాని యా
సైన్యాధ్యక్షుని నారణంబున నద ♦ ల్పంజాలరై రెవ్వరున్ ౬౬.

అశ్వ—(దుఃఖమున) సన్యస్తాస్త్రుఁడగుటకుఁ గారణమేమి?

అ. సే.—మీనాయనగారి విజృంభణంబునకుఁ దాళఁజాలక కృష్ణ
నిర్దేశంబున భీముచేఁజచ్చిన యశ్వత్థామనామగజమింమమున నీ

కొమరుండైన యశ్వత్థామ సచ్చెనని పెద్దయెలుంగున నేనని డగ్గుత్తికతో ధర్మజుఁడుచెప్ప నమ్మినన్య స్తశస్త్రుండై బ్రహ్మయోగముం జెందెను.

అశ్వ—హాపుత్రవత్సలా!

ఉ॥ ఈల్గెను నీతనూజుఁడని ♦ యెవ్వఁడొ చెప్పిన నమ్మివెంటనే
నీల్గితిపుత్రమోహమున ♦ నేవిని యీబెడిదంపువార్తనే
నీల్గకయుంటి నాహృదయ ♦ మిన్మనఁజేసిన యట్టులుండె హా
కల్గునెనిన్నుఁ బోలెడియ ♦ కల్మషుఁడో జనకుండుధాత్రిలో ౬౭.

(ధైర్యమూని) ఈవీర పురుషానుచితమైన దుఃఖమును బూననేల? (క్రోధమున) హా! పాండవాగ్రజా! యెంతచేసితివి.

గీ॥ శిష్యుఁడ వటంచునన్నృతముఁ ♦ జెప్పవంచుఁ
బూతకులమందు నిజముగాఁ ♦ బొడమితనుచు
నమ్మినందులకుఁ బ్రతిఫ ♦ లమ్ముగురుని
ప్రాణము హరించినావె య♦ బద్ధమాడి? ౬౮

సీ॥ పెనిమిటియుండఁ బ ♦ రునిఁబొంది బిడ్డల
నెల్లఁగాంచినదినీ ♦ తల్లిగాదె?
ఏకచక్రపురాన ♦ నెంగిలికూడని
యేవగించకతిన్న ♦ దీవకాదె?
సహజునిల్లాలిని ♦ సహజులందఱుగూడి
భార్యగాఁగొనుటనీ ♦ వారుకాదె?
కులకాంతసభనునుం ♦ కువఁజేసిజూదంబు
నేర్పులేకాడుట ♦ నీవకాదె?
పండ్లుగడచిన తాతపై ♦ కేగిదొమ్మి
నింద్యముగను జంపించుట ♦ నీవకాదె?
అట్టినీకున్నె ధర్మభ ♦ యంబుచెపుమ?
చదువునేర్పిన యొజ్జను ♦ జంపువేళ

గురునిజంపినమాత్ర గురుపుత్రుఁడు లేఁడనుకొంటివా? ఇతఁడట్టి కుటిలవ్యాపారముచే మడియు వాఁడుకాఁడు. చిరంజీవిసుమా! అశ్వసేనా! తరువాత నేమిజరిగెనో తెలియఁజెప్పవైతివి.

అ. సే—అంతట ధృష్టద్యుమ్నుఁడు తత్సమయజనితోత్సాహమునఁ గృపాణంబుఁగొని యరదంబుమీఁదికి లంఘించి గురుని శిరోజంబు లొకచేతఁబట్టి కుత్తుక కత్తరించి కబంధంబు భూమికిదొర్లించెను,

అశ్వ—ఓరీ పంచాలాపశదా! క్షత్రియపశువా! పోల్లంఘితరణధర్మా! గురునియెడ నెట్టి యకృత్యమును జల్పితివి, ఇఁక నశ్వత్థామ బారింబడక యెట్లేగుదువో చూచెదను. (శోకముతో) హా పుత్రవత్సలా! వృథా పరిత్యక్తశరీరా!

ఉ॥ చావులు లేవె? యీకరణిఁ ♦ జచ్చినవారలు మున్ను గల్గిరే?
బావమఁబందివచ్చి తమ ♦ పజ్జనెయొజ్జను జుట్టుపట్టి దు
ర్భావతఁగొంతుఁ గోయగను ♦ బాండవులూరకయుండిరే? ధరి
త్రీవరనాశనోగ్రసము ♦ దీర్ణపరాక్రము నన్నెఱుంగరే? ౨౦

ఓరీ క్షత్రియచండాలా! ధృష్టద్యుమ్నాధమా!

చం॥ అనుజను యంత్రిమేసినమ ♦ హాత్మునికిచ్చెదనంచుఁ జాటి య
ర్జునుఁడొగి మత్స్యయంత్రమును ♦ ద్రుంచఁగ వానికినీక ద్రోవదిఁ
బనివడిపార్థులేవురకుఁ ♦ బట్టపు దేవినిజేసినట్టి భూ
వినుతమహాను భావుఁడవు ♦ భీతిలుదే గురుగొంతుఁగోయఁగన్?

గీ॥ పాఱుఁడందుగురువు జుట్టు ♦ పట్టియొకఁడు
గొంతుఁగోయఁ బాండవులూర ♦ కొనిరె? * నరిస
రే "వినాశకాలే విప ♦ రీతబుద్ధి"
యనుట వీరలయెడను స ♦ త్యంబయయ్యె ౨౨

---

* ఈ శబ్దము నధునాతన మహాకవు లుపయోగించుటం జేసి సాధువుగా నిచట యుపయోగింపఁబడెను.

అశ్వసేనా! పరశురాముని దారుణకర్మంబు కొంతవఱకుఁ బ్రావ డుట చేతనేకదా యీక్షత్రియపోతంబు లెదురులేక వర్తింపఁ దొడంగె. నేఁటితో నిర్యాదవ, నిష్పాంచాల, నిష్పాండవమును జేసి రారాజును సర్వసర్వంసహాచక్రమున కభిషిక్తునిం జేసెద.

అ. సే.—ఇంతకుఁ జాలినవా రగుటచేతనే తండ్రిసూడు, సోడుముట్టఁ దీర్ప నుంకించుచుంటిరి.

అశ్వ—ఇదిగో, చూడుము (ఒకబాణముందీసి)

గీ॥ జనకుమార్తుఱమిష తోడఁ ♦ జంపిరేని
ధర్మజుఁడు బొంకెనేని దు ♦ ష్కర్ముఁడగుచు
నెల్లపగతుఱ సమయించి ♦ యీక్షణంబ
రమ్మిచటకుఁ నారాయణా ♦ స్త్రంబ నీవు 23

(బాణము విడుచును).

(తె ర లో .)

కం॥ మీామీా వాహనములడిగి
భూమిఁ నిలువుండు లేక ♦ పోయినచోమి
మ్మామహనీ యాస్త్రంబే
నామములేకుండఁ జేయు ♦ నమ్ముఁడుదీనిఁ 24.

అశ్వ—అవురా ! కృష్ణా ? మదీయామోఘాస్త్రంబును విఫలంబుఁ జేసితివా? అశ్వత్థామకడ నీయొక్క యస్త్రంబె యుండె ననుకొంటివా? ఈనాచేతిఖడ్గ మొకటిమెచాలు (విచారముతో నిటునటుపరికించి) అయ్యో !

చం॥ పడమటికొండ మీాఁదకును ♦ భానుఁడుచేరెను బక్షులన్నియుఁ
బడలికఁగూండ్లుదూరెనుఁ వ ♦ భంబునమీాఱెను నెఱ్ఱచాయలుఁ
గుడువఁగనున్న నక్కపెడ ♦ కూఁతలు కేరెను సేనలన్నియి
బ్బడిగనుబెండువారెను "స ♦ ఖా" దిగజారెనునాదుధైర్యముఁ 25.

నేఁటికీయుద్ధము చాలించి తేపుకర్ణాదులంగూడి పరాక్రమింతము. తేనికడకుం గొనిపొమ్ము.


అ. సే.—చిత్తము. ఇటురండు. (నిష్క్రమించెదరు).

భరతవాక్యము.

ఉ॥ ధర్మజుఁబోలెనేఁటివసు ♦ ధాపతులెల్లరు రాజ్యకాంక్షదు
ష్కర్మముచేయకుందురు ♦ గాత భయంకరఘోరజన్యముల్
మర్మముతోడఁజేయుటలు ♦ మానెదుగాత మహేంద్రజాలులన్
వర్మముగాఁగఁజేసికొని ♦ పతిఁ-లకుందురు గాతమెవ్వడున్. ౭౬

కురుక్షేత్ర సంగ్రామము; ప్రథమభాగము.

సంపూర్ణము.



తప్పొప్పులపట్టిక

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
3	20	(ఉపోద్ఘాతము) దూత వ్యాపారము	ద్యూతవ్యాపారము
10	5	నుత్పాహ	నుత్సాహ
8	16	గీతవాక్య	గీతావాక్య
16		కురు క్షెత్ర	కురుక్షేత
16	20	కిడౌనాకో	కీడౌనాకో
,,	22	జెప్పబోము	జెప్పఁబోము
20	4	చవ్రర్తి	చక్రవర్తి
23	20	కొప్నదో	కొప్పద్రో
24	23	మోసుకొని	మోసికొని
44	9	రాణ్బ	ర్బాణ
48	13	పొచ్చము	పొచ్చెము
49	1	మశకాంతకరము	మశకాంతరము
52	9	మెఱుగవా	మెఱుంగవా
80	13	త్రోణాచార్యులు	ద్రోణాచార్యులు
88	6	హార్థిక్య	హార్ధిక్య
94	20	బడదేమో	బడదదేమో